




తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

శనివారం 27.01.2024 | సంపుటి : 10 సంచిక : 197 | పేజీలు : 12 వెల: రూ. 4/- | Follow :

హైదరాబాద్ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్









# ఘనంగా గణతంత్ర వేడుకలు

- కర్తవ్యపథ్‌లో జెండా ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము
- ఆకట్టుకున్న శకటాలు..సైనిక విన్యాసాలు
- సత్తా చాటిన యుద్ధ ట్యాంకులు..ఆయుధ సంపత్తి
- ముఖ్య అతిథిగా హాజరైన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్
- అమర జవాన్లకు నివాళి అర్పించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశ వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మువ్వన్నెల జాతీయజెండా ఆవిష్కరించారు.కర్తవ్యపథ్‌కు చేరుకున్న తర్వాత రాష్ట్రపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి.. గౌరవ వందనాన్ని స్వీకరించారు. వేడుకలకి ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ హాజరయ్యారు. ముర్ముతో కలిసి మాక్రాన్ సంప్రదాయ గుర్రపు బగ్గీలో వేదిక వద్దకు వచ్చారు. దాదాపు 38 ఏళ్ల తరువాత గణతంత్ర వేడుకల్లో బగ్గీని వినియోగించారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ దంపతులు, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, నిర్మల సీతారామన్ తదితరులు హాజరయ్యారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా ఉదయాన్నే జాతీయ వార్ మెమోరియల్‌ను ప్రధాని సందర్శించి, నివాళులర్పించారు.

మిగతా 2లో..





దశాబ్దకాలంగా ధ్వంసమైన

# రాజ్యాంగ విలువల్ని పునరుద్ధరిస్తున్నాం

**రుణమాఫీకోసం బ్యాంకులను సంప్రదిస్తున్నాం • రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన • నిరంకుశ ప్రభుత్వాలకు తావులేదు**

- గత పదేళ్లలో రాజ్యాంగ విలువలకు తిలోదకాలు
- ప్రస్తుత ప్రజాపాలనలో ప్రజలకు చేరువగా ప్రభుత్వం
- పథకాల అమలు..హామీలు నెరవేర్చే క్రమంలో నిర్ణయాలు
- టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనతో నిరుద్యోగులకు మంచి రోజులు
- గణతంత్ర వేడుకల్లో గవర్నర్ తమిళిసై కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్(జనంసాక్షి):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను ఎత్తి చూపారు. 'పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో రాజ్యాంగ విలువలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. ప్రజా ప్రభుత్వంలో వాటిని నిర్మించుకుంటున్నాం. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించినప్పుడే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుందన్నారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందుతాయి. ఏకపక్ష నిర్ణయాలు, నియంత పోకడలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు లభించాలనే లక్ష్యంతో పని చేస్తోందని' తమిళి సై సౌందర రాజన్ సందేశం ఇచ్చారు. గత పదేళ్లలో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది. గవర్నర్ తమిళి సై సౌందర రాజన్, అప్పటి సీఎం కేసీఆర్ మధ్య పడలేదు. ఈ విషయాన్ని తన ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించారు. పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన వేడుకల్లో ఆమె జెండా ఆవిష్కరించి గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పాలకులు వ్యవహరించిన సమయంలో ప్రజల తీర్పుల ద్వారా అధికారాన్ని నియంత్రించే శక్తి రాజ్యాంగం ఇచ్చింది. రాజ్యాంగ స్ఫూర్తితో, రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. తెలంగాణ రాష్ట్రంలో పాలన

మిగతా 2లో..





# రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్

**సీఎం రేవంత్ రెడ్డి తదితరుల హాజరు**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి రాజ్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం జరిగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై ఆతిథ్యం ఇవ్వగా.. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఏటా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రంలోని ప్రముఖులను గవర్నర్ రాజ్‌భవన్‌కు ఆహ్వానించి తేనీటి విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందన్న విషయం తెలిసిందే. అయితే ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గానీ.. ఆ పార్టీ తరఫున ముఖ్య నేతలెవ్వరూ హాజరుకాలేదు. అధికారంలో ఉన్నప్పుడు కూడా కెసిఆర్ హాజరు కాలేదు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, గోరటి వెంకన్నలు మాత్రమే కార్యక్రమానికి హాజరయ్యారు. అధికారంలో ఉన్నా.. లేకున్నా గైర్హాజరు మాత్రం పరిపాటిగా వస్తోందనే విమర్శలు బీఆర్ఎస్‌పై గట్టిగానే వస్తున్నాయి. బీజేపీ

మిగతా 10లో..

# ఉద్యమనాయకుడిని గౌరవిస్తే ఓర్చుకోలేపోతున్నారు

**మీరు అవమానించారు.. మేము సన్మానించాం**

తెలంగాణ ఉద్యమంలో కోదండరాంది భీష్మ పాత్ర

ఆయన గురించి మాట్లాడే అర్హత కేటీఆర్, హరీశ్‌రావులకులేదు

టీపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఫైర్

**హైదరాబాద్ బ్యూరో(జనంసాక్షి):** ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ కోదండరాంను దేవుడిలాగా చూసి, ఆ తర్వాత తొమ్మిదేళ్లలో కనీసం ఒక్కసారి కూడా అపాయింటమెంట్ ఇవ్వకుండా అవమానించారని బీఆర్ఎస్ నేతలపై టీపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన భీష్మ

మిగతా 2లో..




# కోదండరాంకు ఎమ్మెల్సీపై బీఆర్ఎస్ అభ్యంతరం

**గవర్నర్ పక్షపాత ధోరణి ప్రజలు గమనిస్తున్నారు:కేటీఆర్**

**బీజేపీ, కాంగ్రెస్‌లు ఒక్కటే: హరీశ్ రావు**

**హైదరాబాద్(జనంసాక్షి):** గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ వ్యవహరిస్తున్న పక్షపాత తీరును తెలంగాణ ప్రజలంతా గమనిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గవర్నర్ కోటా కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలను ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే వారి అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తమిళి సై తిరస్కరించారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రకటించిన ఆ ఇద్దరు ఎమ్మెల్సీల్లో కోదండరాంను ఎలా ఆమోదించారని ప్రశ్నించారు. దాసోజు శ్రవణ్.. తెలంగాణ

మిగతా 2లో..



# రాష్ట్ర ప్రజల ఆశలు బీఆర్ఎస్‌పైనే ఉన్నాయి



- పార్లమెంటులో ప్రజాగళం వినిపించాలి
- రాష్ట్రం కోసం పనిచేసేది భారాస మాత్రమే
- పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం
- త్వరలోనే ప్రజల్లోకి వస్తానని వెల్లడి

**గజ్వేల్(జనంసాక్షి):** త్వరలోనే ప్రజల్లోకి వస్తానని భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు బీఆర్ఎస్ ఎంపీలపైనే ఉందన్నారు. అధికారంలో లేకపోయినా రాష్ట్రం కోసం పని చేసేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ గళం బలంగా వినిపించాలని సూచించారు.

మిగతా 2లో..



# లోక్‌సభ ఎన్నికల తరవాత బీఆర్ఎస్ కనుమరుగు

**ఆ పార్టీ అక్రమాలపై విచారణ ప్రారంభించాం**

**అధికారంలో ఉండగా అడ్డగోలు దుర్వినియోగం**

**14 లోక్‌సభ స్థానాలు గెలుస్తాం: మంత్రి ఉత్తమ్**

**సూర్యాపేట(జనంసాక్షి):** లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణలో బీఆర్ఎస్ మరింత బలహీన పడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జోస్యం చెప్పారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర రాజకీయాలలో బీఆర్ఎస్ మరుగున పడుతుందని ఉత్తమ్ అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి 14 సీట్లు రావడం ఖాయమని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి రెండు, మూడు సీట్లే వస్తాయని అన్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందన్నారు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్యే పోటీ ఉంటుందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతు బంధు నిధుల విడుదలపై బీఆర్ఎస్ నేతలు అబద్దాలు ఆడుతున్నారని

మిగతా 2లో..

# మెట్రో రెండో దశకు సీఎం ఆమోదం

**70కి.మీల ప్రతిపాదనలు సిద్ధం: మెట్రో ఎండి ఎన్వీఎస్ రెడ్డి**

**హైదరాబాద్(జనంసాక్షి):** మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపినట్లు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి శంషాబాద్ విమానాశ్రయాన్ని అనుసంధానం చేస్తూ 70 కిలోమీటర్ల మేర రెండో దశలో విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం

మిగతా 10లో..



# భాజపా చంకనెక్కేందుకు నితీశ్ వ్యూహం



**రెండు మూడు రోజుల్లో నిర్ణయం**

**పాట్నా(జనంసాక్షి):** బిహార్‌లో అధికార కూటమి జేడీయూ, ఆర్జేడీల బంధం బీటలు వారేలా కనిపిస్తోంది. భాజపా మద్దతుతో రెండు రోజుల్లో కొత్త ప్రభుత్వం రానుందని తెలుస్తోంది. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, భాజపా నుంచి ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు ఉంటారని సమాచారం. ఈ మేరకు పలు మీడియా సంస్థలు కథనాలు వెల్లడించాయి.కొన్ని కథనాల ప్రకారం.. ఆదివారం నీతీశ్ బిహార్ ముఖ్యమంత్రిగా మరోసారి ప్రమాణస్వీకారం చేయనున్నట్లు సమాచారం. జనవరి 28న తన అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. షెడ్యూల్ ప్రకారం.. మహారాణా జయంతి సందర్భంగా ఆయన ఒక బహిరంగ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది. ఇప్పుడు ఇది జరుగుతుందో, లేదన్న దానిపై స్పష్టత లేదు. నీతీశ్ తన సంకీర్ణ భాగస్వాములైన ఆర్జేడీ, కాంగ్రెస్ విషయంలో అసంతృప్తిగా ఉన్నారట. ఈ మూడు పార్టీలు గతేడాది ఏర్పాటైన విపక్ష 'ఇండియా' కూటమిలో భాగస్వాములు. బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకుర్‌కు

మిగతా 10లో..

# టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా మాజీ డీజీపీ

**బాధ్యతలు స్వీకరించిన మహేందర్ రెడ్డి**



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సెక్రెటరీ అనితారామచంద్రన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సభ్యులుగా పాల్వాయి రజనీకుమారి, అనితారాజేంద్రతో మహేందర్‌రెడ్డి ప్రమాణం చేయించారు.

మిగతా 2లో..

## రాష్ట్ర ప్రజల ఆశలు బీఆర్‌ఎస్‌పైనే ఉన్నాయి

కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో శుక్రవారం బీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ నెల 31 నుంచి పార్లమెంట్ సమావేశాలు జరుగనున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి ఒకటిన కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఈ సందర్భంగా కేసీఆర్ బీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. భేటీకి రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల కోసం పోరాడాలన్నారు. విభజనచట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన వాటిపై ప్రశ్నించాల న్నారు. కృష్ణాబోర్డుకు ప్రాజెక్టులు అప్పగిస్తే తెలంగాణకు నష్టం జరుగుతుందన్నారు. ఆపరేషన్ మ్యానువల్, ప్రోట్రోకాల్ లేకుండా ప్రాజెక్టులు ఎలా తీసుకుంటారన్నారు. బీఆర్‌ఎస్ క్షేత్రస్థాయిలో బలంగా ఉందని, ఎవరితోనూ సంబంధం లేకుండా గట్టిగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. త్వరలోనే తాను సైతం ప్రజల్లోకి వస్తానని చెప్పారు. సమావేశం అనంతరం రాజ్యసభలో బీఆర్‌ఎస్ నేత కే కేశవరావు మాట్లాడుతూ.. విభజనచట్టంలోని హామిలపై పార్లమెంట్‌లో మాట్లాడుతా మన్నారు. కృష్ణాబోర్డు ప్రాజెక్టుల అప్పగింత అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతామన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. తెలంగాణ గళం, బలం, దళం బీఆర్‌ఎస్సేనని ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రం కోసం ఏం చేయాలో కేసీఆర్ దిశానిర్దేశం చేశారన్నారు.

## ఉద్యమనాయకుడిని గౌరవిస్తే ఓర్చుకోలేపోతున్నారు

పాత్ర పోషించారని, అలాంటి ఉద్యమకారుడిపై కేటీఆర్, హరీశ్‌రావు అర్హతకు మించి మాట్లాడుతున్నారని అన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడారు. రాష్ట్ర విభజన కోసం కాంగ్రెస్ పెద్దన్న పాత్ర పోషించిందని, అందులో భాగంగానే సమిష్టి నిర్ణయం మేరకు జేఏసీ ఏర్పడిందని గుర్తుచేశారు. కోదండరాం డైరెక్షన్‌లో అందరూ పనిచేశారని, కాంగ్రెస్ ఎంపీలు కూడా పోరాడారని చెప్పారు. ఆ తర్వాత కేసీఆర్ ఒక్కరే లబ్దిపొంది కోదండరాంను దూరం పెట్టారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆయనను సముచితంగా గౌరవిస్తున్నామని వివరించారు. నాడు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవమానిస్తే తాము సన్మానిస్తున్నామని అన్నారు. తొమ్మిదేళ్లలో ఆయన గురించి నోరు మెదపని కేటీఆర్, హరీశ్‌రావు ఇప్పుడు ఎమ్మెల్సీ చేయడాన్ని జీర్ణించుకోలేక రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. జేఏసీ కన్వీనర్‌గా ఉన్న సమయంలో ఆయన ఇంటికి ఎన్నిసార్లు వెళ్లారో గుర్తుచేసుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ విలువలతో కూడిన రాజకీయం చేస్తోందని జగ్గారెడ్డి ఉద్ఘాటించారు. ఎమ్మెల్సీగా కోదండరాం చేయడాన్ని ఇకనైనా కేటీఆర్ అభినందించాలని సూచించారు.

## మహమూద్ అలీకి అస్వస్థత

### తెలంగాణభవన్‌లో రిపబ్లిక్‌డే వేడుకల్లో స్పృహతప్పి పడిపోయిన మాజీ హోంమంత్రి



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ మాజీ హోంమంత్రి, బీఆర్‌ఎస్ నేత మహమూద్ అలీ స్పృహతప్పి కిందపడిపోయారు. హైదరాబాద్ లోని తెలం గాణ భవన్ లో ఉద యం గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమానికి మహమూద్ అలీతో పాటు పలువురు నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ అస్వస్థతకు గురయ్యారు. స్పృహ తప్పి కిందపడిపోయారు. పక్కనున్న సహచర నేతలు ఆయనను పట్టుకున్నారు. వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి బాగున్నట్టు తెలుస్తోంది.

## భారతీయ విద్యార్థులకు పెద్దపీట

### ఎక్కువ మంది చదువుకునేలా అవకాశాలు
### ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ వెల్లడి

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారత గణతంత్ర వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. మరింత ఎక్కువ మంది భారత విద్యార్థులు ఫ్రాన్స్‌లో చదువుకునే దిశగా చర్యలు తీసుకుంటామని కీలక ప్రకటన చేశారు. 2030 నాటికి దాదాపు 30 వేల మంది విద్యార్థులను ఆహ్వానించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. భారత విద్యార్థులకు ఫ్రాన్స్ ఏ విధంగా మద్దతు అందించనుందో మెక్రాన్ వివరించారు. ఫ్రెంచ్ మాట్లాడలేని విద్యార్థుల కోసం విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేకంగా 'అంతర్జాతీయ తరగతుల'ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వివిధ సంస్థల భాగస్వామ్యంతో ఒక నెట్‌వర్క్‌ను సృష్టిస్తామని వివరించారు. ఫ్రాన్స్‌లో చదివిన పూర్వ విద్యార్థులకు వీసా సదుపాయం కల్పిస్తామని తెలిపారు. భారత్‌లో రెండు రోజుల పర్యటన కోసం మెక్రాన్ ప్రత్యేక విమానంలో గురువారం జైపూర్ నగరానికి చేరుకున్నారు. శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి అశ్వరథంలో కూర్చొని సభాస్థలికి వచ్చారు. అనంతరం పెరేడ్ తలకించారు. అంతకు ముందు గురువారం జైపూర్ శివారులోని ఆమెర్ కోటను మెక్రాన్ సందర్శించారు. ప్రధాని మోదీ ఆయనకు హస్తకళల దుకాణంలో అయోధ్య రామమందిర నమూనాను కొనుగోలు చేసి బహూకరించారు. నేతలిద్దరూ సాహూ చాయ్‌వాలా వద్ద మసాలా టీ సేవిస్తూ కబుర్లు చెప్పుకొన్నారు. తర్వాత ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు.

# దశాబ్దకాలంగాణ ధ్వంసమైన రాజ్యాంగ విలువల్ని పునరుద్ధరిస్తున్నాం

రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జరినప్పుడు, ఆ పాలనకు చరమగీతం పాడే అవకాశం ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు. గత 10 ఏళ్లలో పాలకులు రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, నియంతృత్వ ధోరణితో వ్యవహరించారు. అది సహించని తెలంగాణ సమాజం ఇటీవల జరిగిన ఎన్నికల్లో తమ తీర్పు ద్వారా బుద్ధి చెప్పింది. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది. అహంకారం, నియంతృత్వం చెల్లదని ఈ తీర్పుతో స్పష్టమైంది. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిలను నెరవేర్చే దిశగా కార్యాచరణ ప్రారంభమైంది. గత పాలకుల నిర్లక్ష్యంతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా మారింది. వ్యవస్థలు గాడి తప్పియి. అన్నింటినీ సరిదిద్దుకుంటూ ముందుకు వెళు తున్నాం. ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ప్రజా సంక్షేమమే. ప్రజల ఉద్యమ ఆకాంక్షలే ప్రభుత్వ ప్రాధాన్యం. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడం ప్రభుత్వ బాధ్యతని గవర్నర్ అన్నారు. గత పదేళ్ల పాలకుల వైఫల్యంతో యువతకు ఉపాధి, ఉద్యోగాల విషయంలో నిర్లక్ష్యం జరిగింది. యువత విషయంలో గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. టీఎస్పీఎస్సీ ప్రక్షాళన పక్రియ జరుగుతోంది. పక్రియ పూర్తి కాగానే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ పక్రియ ప్రారంభం అవుతుంది. ఈ విషయంలో యువత ఎలాంటి అనుమానాలు, అపోహలకు గురికావద్దు. రైతుల విషయంలో తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది. వరంగల్ డిక్లరేషన్ అమలుకు కార్యచరణతోపాటు, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయడానికి కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే చిన్న సన్నకారు రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగింది. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి బ్యాంకులతో సంప్రదింపులు జరుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఏనాడు సామాన్యు లకు అందుబాటులో లేదు. కష్టమొస్తే ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి మొన్నటి వరకు ఉండేది. పేదల కన్నీళ్లు తుడిచే నాధుడు లేని పాలన గతంలో చూశాం. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలనలో ఉంది. ప్రజా సమస్యలు ఆలకించేందుకు మంత్రులు అందుబాటులో ఉన్నారు. సచివాలయంలోకి సామాన్యుడు వచ్చి ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ వచ్చింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైన పాలన మొదలైంది. ప్రజల హక్కులను, స్వేచ్ఛను గౌరవించే పాలన తెలంగాణ రాష్ట్రంలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నాను. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా పాలన అడుగులు వేస్తోంది అని' తన



గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ప్రసంగించారు. బిన్న జాతులు, మతాలు, కులాల సమాహారంగా ఉన్న దేశంలో అందరినీ ఐక్యం చేసి, భారతజాతిగా నిలబెట్టిన ఘనత మన రాజ్యాంగానికి దక్కుతుంది. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఒక లిఖిత రాజ్యాంగం రాసుకుని 74 ఏళ్లు దిగ్విజయంగా ఆ రాజ్యాంగ మార్గదర్శకత్వంలో దేశం ముందుకు సాగడం నిజంగా ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం అన్నారు. ఏ ప్రభుత్వమైనా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించినప్పుడే ప్రజాస్వామ్య, సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందుతాయి. ఏకపక్ష నిర్ణయాలు, నియంత పోకడలు ఎప్పుడూ ప్రజాస్వామ్యానికి శోభనివ్వవు. కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఈ స్పృహతో పని మొదలు పెట్టింది. సమాజంలోని అన్నీ వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్న లక్ష్యంతో పని చేస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన క్షణం నుంచి ప్రజలకు ఇచ్చిన హామిలను నెరవేర్చే కార్యాచరణ మొదలైంది. ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు ఇప్పటికే అమలులోకి వచ్చిన విషయం మీకు తెలుసు. దీనిలో భాగంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఇప్పటి వరకు 11 కోట్ల పైబడి మహిళా సోదరీ మణులు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఉపయోగించుకోవడం ఎంతో సంతోషకరం. మిగిలిన గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేసి ప్రజల ముఖాల్లో ఆనందం చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గత పాలకుల నిర్వాకంతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా మారినా, వ్యవస్థలు గాడి తప్పినా అన్నింటినీ సంస్కరించుకుంటూ, సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నాం. తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడేలా, సంక్షేమంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించేలా రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పట్టుదలతో ముందుకు సాగుతోందన్నారు. ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ప్రజా సంక్షేమమే. ప్రజల ఉద్యమ ఆకాంక్షలే ఈ ప్రభుత్వ ప్రాధాన్యాలు. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడం ప్రభుత్వ బాధ్యత. అందుకే డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజల నుండి పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించాం. ఈ కార్యక్రమంలో 1,25,84,383 దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. వీటిలో ఐదు గ్యారెంటీలకు సంబంధించి 1,05,91,636 దరఖాస్తులు కాగా, ఇతర అభ్యర్థనలకు సంబంధించి 19,92,747 దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులను ప్రస్తుతం శాఖల వారిగా క్రోడీకరించి, కంప్యూటరీకరించి వాటి పరిష్కారానికి కార్యచరణ ప్రణాళిక రూపొందుతోందన్నారు. పెట్టుబడుల సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని బృందం దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరు కావడం, గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.40,232 కోట్ల మేర పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకోవడం తెలంగాణ పురోగమనానికి సంకేతం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని, వారి బృందాన్ని అభినందిస్తున్నాను. ఈ ప్రయత్నం రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి... తద్వారా ఉపాధి అవకాశాల కల్పనకు ఉపకరిస్తుందని విశ్వసిస్తున్నాను. మహాత్మ జ్యోతి రావు పూలే ప్రజా భవన్ లో ప్రతి మంగళ, శుక్రవారాలు ప్రజావాణి పేరుతో ప్రజా సమస్యలు వినేందుకు మంత్రులు అందుబాటులో ఉంటున్నారు. సచివాలయంలో సామాన్యుడు సైతం వచ్చి ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ వచ్చింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పేద, బడుగు, బలహీన వర్గాలు, గిజనులు, మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా పాలన అడుగులు వేస్తోంది. ఇదే స్ఫూర్తితో ఇక ముందు కూడా పాలన సాగాలని, అభివృద్ధిలో తెలంగాణ అత్యున్నత శిఖరాలకు చేరాలని... సంక్షేమంతో ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలని మనసారా కోరుకుంటున్నాను. అంటూ అంబేద్కర్ చెప్పిన కొటేషన్‌తో తన ప్రసంగాన్ని గవర్నర్ ముగించారు. పరేడ్ గ్రౌండ్స్‌లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.

## కోదండరాంకు ఎమ్మెల్సీపై బీఆర్‌ఎస్ అభ్యంతరం

ఉద్యమం కోసం కొట్లాడారని.. కుర్ర సత్యనారాయణ ఎరుకల సామాజిక వర్గానికి చెందిన వారని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రకటించిన ఆ ఇద్దరు నేతలకు రాజకీయ పరమైన సంబంధాలు ఉన్నాయని గవర్నర్ చెప్పారని.. ఇప్పుడేమో ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్న కోదండరాంను గవర్నర్ ఎలా ఆమోదించారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన దాసోజ్ శ్రవణ్, సామాజిక ఉద్యమంలో పాల్గొన్న సత్యనారాయణలకు రాజకీయ నేపథ్యం అడ్డంకి అయితే ఎన్నికల్లో పోటీ చేసిన కోదండరాంకు ఎలాంటి అడ్డంకి ఉండదా అని కేటీఆర్ ప్రశ్నించారు.

**బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే**

అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీలపై మాజీ మంత్రి హరీష్‌రావు మరోసారి ఫైర్ అయ్యారు. ఎక్స్ వేదికగా ఇరు పార్టీలపై విరుచుకుపడ్డారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం వ్యవహారంపై స్పందిస్తూ.. కాంగ్రెస్, బీజేపీల రహస్యమైత్రి మరోసారి బయటపడిందన్నారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో రెండు పార్టీల మధ్య ఉన్న అవగాహన బట్టబయలు అయిందన్నారు. బీజేపీ ఎజెండాకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీకి మేలు చేసే విధంగా గవర్నర్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాజకీయ పార్టీల్లో కొనసాగుతున్నారనే కారణంతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం సిఫారసు చేసిన అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా నియమించడానికి ఈ గవర్నర్ నిరాకరించా రన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా ఓ రాజకీయ పార్టీ అధ్యక్షుడినే సిఫారసు చేస్తే గవర్నర్ ఆమోదించారన్నారు. ఇది ద్వంద్వ నీతి కాదా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా గవర్నర్ వ్యవహరించడం కాదా అని అన్నారు మరి ఇప్పుడు ఎందుకు ఆమోదించారని అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు

## టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా మాజీ డీజీపీ

రెండురోజుల కిందట టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కొత్తగా చైర్మన్ నియమితులైన మహేందర్‌రెడ్డి ఆ పదవిలో 11 నెలల పాటు కొనసాగనున్నారు. టీఎస్‌పీఎస్‌పీ నిబంధనల ప్రకారం చైర్మన్‌గా.. కమిషన్ సభ్యులుగా నియమితులైన వారు 62 ఏండ్లు వచ్చేవరకు మాత్రమే పదవిలో కొనసాగేందుకు అవకాశం ఉంది. అలాగే ఆరేళ్ల పాటు మాత్రమే ఆ పదవిలో కొనసాగాల్సి ఉంటుంది. 1962లో డిసెంబర్3న జన్మించిన మహేందర్‌రెడ్డికి ప్రస్తుతం ఆయనకు 61 సంవత్సరాలు. ఇంకో 11 నెలలు ఆయనకు 62 సంవత్సరాలకు చేరుతుంది. ఈ నేపథ్యంలోనే ఆయన 11 నెలల పాటు పదవిలో కొనసాగనున్నారు.

## నరకప్రాయంగా గాజా


### డబ్ల్యూహెచ్‌వో చీఫ్ భావోద్వేగం

జెనీవా(జనంసాక్షి): ఇజ్రాయెల్- పాలస్తీనా వివాదానికి శాశ్వత పరిష్కారాన్ని వెతకాల్సిన అవసరం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ అన్నారు. గాజాలో ప్రస్తుత పరిస్థితులు నరకప్రాయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని డబ్ల్యూహెచ్ఓ పాలక మండలి సమావేశంలో గురువారం ఆయన అన్నారు. ఇథియోపియాకు చెందిన టెడ్రోస్ చిన్నతనంలో స్వయంగా యుద్ధ పరిణామాలను చవిచూశారు. 1998–2000 మధ్య ఎరిత్రియాతో సరిహద్దు యుద్ధ సమయంలో ఆయన పిల్లలూ బంకర్లలో తలదాచుకున్న సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం గాజాలో నెలకొన్న పరిస్థితులను వివరిస్తూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. "ఘర్షణలు, ద్వేషం, ఆవేదన, విధ్వంసం తప్ప.. యుద్ధం ఎలాంటి పరిష్కారం ఇవ్వదని నా సొంత అనుభవంతో చెబుతున్నా. అందుకే శాంతియుతంగా, రాజకీయంగా ఈ వివాదాన్ని పరిష్కరించుకుందాం. పరిస్థితి ఇలాగే కొనసాగితే గాజాలో ఆకలి, వ్యాధులతో మరింత మంది చనిపోతారు" అని టెడ్రోస్ అన్నారు. టెడ్రోస్ వ్యాఖ్యలు నాయకత్వ వైఫల్యానికి నిదర్శనమని ఐరాసలోని ఇజ్రాయెల్ రాయబారి మీరవ్ ఐలాన్ షహర్ దుయ్యబట్టారు. 2023 అక్టోబర్ 7న హమాస్ దాడి చేసినప్పటి నుంచి డబ్ల్యూహెచ్ఓ వైఖరి భిన్నంగా ఉందని విమర్శించారు.

## ఢిల్లీలో ఘనంగా గణతంత్ర వేడుకలు



తరువాత సైనికుల కవాతు, శకటాల ప్రదర్శన, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సుమారు 13,000 మంది అతిథులు ఈ వేడుకల్లో భాగస్వామ్యమయ్యారు. మొదటిసారి సుమారు 100 మంది మహిళా కళాకారులు భారతీయ సంగీత వాద్య పరికరాలైన శంఖం, నాదస్వరం, నగారాలను వినిపించారు. సంప్రదాయ బ్యాండ్‌కు బదులుగా శంఖం, నాదస్వరం, నగారాతో ప్రదర్శన ఇచ్చారు. మొత్తం మహిళలతో కూడిన ట్రై సర్వీస్ బృందం కర్తవ్య మార్గ్‌లో కవాతు చేయడం ఇదే మొదటిసారి. నారీ శక్తి పేరుతో మహిళా పైలెట్లు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సిఎపిఎఫ్) మహిళా సిబ్బంది ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం శకటాలను ప్రదర్శించారు. కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ముర్ము, మాక్రాన్‌కు ప్రధాని మోదీ స్వాగతం పలికారు. కర్తవ్యపథ్‌లో భారతీయ కళాబృందాలు పరేడ్‌ను ప్రారంభించగా.. 25 శకటాల ప్రదర్శన నిర్వహించాయి. అత్యాధునిక మిలటరీ టెక్నాలజీని భారత్ ప్రదర్శించింది. పరేడ్‌లో ఫ్రాన్స్ సైనిక బలగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 20 భీష్మ యుద్ధట్యాంకులు, అధునాతన నాగ్ మిసైల్ సిస్టమ్, పినాక మల్టీ బ్యారెల్ సిస్టమ్ కలర్‌ఫుల్‌గా నిలిచింది. అడ్వాన్స్‌డ్ రేడియో ఫ్రీక్వెన్సీ సిస్టమ్ ప్రదర్శించగా..భారత సైనికశక్తిని మాక్రాన్‌కు ప్రధాని మోదీ వివరించారు. దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్ లో గణతంత్ర వేడుకల పరేడ్‌లో ఆంధ్రప్రదేశ్ శకటం అందరినీ దృష్టిని ఆకర్షించింది.. విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలకు అద్దం పట్టేలా ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఈ శకటాన్ని సిద్ధం చేసింది..శకటంపై ప్రధానంగా తరగతి గదుల్లో డిజిటల్ క్లాస్‌బోర్డులు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లను విద్యార్థులు వినియోగించే తీరును బొమ్మలుగా రూపొందించారు..ఇక్కడ చదివిన పిల్లలు డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లుగా మారినట్లు చూపించారు..ఈ ఇతివృత్తంపై 55 సెకెన్ల థీమ్‌సాంగ్‌ను రూపొందించగా..శకటం అతిథుల ముందు సాగేటప్పుడు ఈ పాట ప్లే అయ్యింది. ఇకపోతే భారత పార్లమెంట్ ఆవరణలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయ్. స్పీకర్ ఓం బిర్లా... జాతీయ జెండాను ఆవిష్కరించి... పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం, అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందించారు. రతిపబ్లిక్ డే సందర్భంగా పంజాబ్‌లోని వాఘా సరిహద్దుల్లో దేశం మిసం మెలేసింది. తమ శక్తిని చూడండంటూ భారత సైనికులు రోషం, పౌరుషం చూపించారు.




## కాళేశ్వరంపై దర్యాప్తుకు సీబీఐ సిద్ధం

### హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన దర్యాప్తు సంస్థ • విచారణ ఫిబ్రవరి 2కు వాయిదా వేసిన కోర్టు

**హైదరాబాద్(జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తుపై సీబీఐ అధికారులు హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. కౌంటర్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలోని అక్రమాలపై దర్యాప్తుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం గానీ ఆదేశిస్తే దర్యాప్తు చేస్తామని అధికారులు పేర్కొన్నారు. దర్యాప్తునకు అవసరమైన వనరులు, సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలన్నారు. అదనపు ఎస్పీ, ముగ్గురు డీఎస్పీలు, ఆరుగురు ఇన్స్‌పెక్టర్లు, 4గురు ఎస్ఐలతో పాటు సిబ్బంది కావాలన్నారు. సీబీఐ అధికారుల కౌంటర్‌ను పరిశీలించిన న్యాయస్థానం ఫిబ్రవరి 2న మరోసారి విచారణ చేస్తామని పేర్కొంటూ తదుపరి విచారణ ఆరోజుకు వాయిదా వేసింది. హైకోర్టు ఆదేశిస్తే కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీబీఐ తెలిపింది. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు తమకు ఎలాంటి సమాచారం లేదని, ఉత్తర ప్రత్యుత్తరాలు జరగలేదని హైకోర్టుకు తెలియజేసింది. కాళేశ్వరంలో అవినీతిపై దర్యాప్తు చేయాలని ఫిర్యాదు చేసినా సీబీఐ నుంచి స్పందన లేదని పేర్కొంటూ న్యాయవాది రామ్మోహన్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై సీబీఐ హైదరాబాద్ విభాగం హెడ్, ఐపీఎస్ అధికారి డీ కళ్యాణ్ చక్రవర్తి తన కౌంటర్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధులు రుణాలుగా ఇచ్చిన బ్యాంకుల కన్సార్షియం నుంచి సైతం ఎలాంటి ఫిర్యాదు అందలేదని హైకోర్టుకు తెలిపారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై నేరుగా జోక్యం చేసుకుని దర్యాప్తు చేసే అంశంపై సీబీఐకి పరిమితులు ఉన్నాయని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ఫిర్యాదులపై స్పందించలేదని పేర్కొన్నారు. పిటిషనర్ అందజేసిన ఫిర్యాదుపై పరిశీలన జరుపుతున్నామని, ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ పాత్ర ఏంటని తేలాల్సి ఉందన్నారు. కేవలం రాష్ట్ర ఉద్యోగులే ఉంటే నేరుగా జోక్యం చేసుకోవడానికి తమకు అవకాశం ఉండదని తెలిపారు.

## లోక్‌సభ ఎన్నికల తరవాత బీర్‌ఎస్ కనుమరుగు

ఉత్తమ్ ÷ర్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బీఆర్‌ఎస్ పార్టీ, పార్లమెంట్ తర్వాత భూస్థాపితం అవుతోందని అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా పల్కవీడు మండలం జాన్‌పహాడ్ సైదులు దర్గా వార్షిక ఉత్సవాల్లో పాల్గొన్న అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 13-14 లోక్‌సభ స్థానాలలో విజయం సాధిస్తుందని, ఒకటి, రెండు స్థానాలకు బీఆర్‌ఎస్ పరిమితమవుతుందని చెప్పారు. తెలంగాణలో లోక్‌సభకు ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీల మధ్యే ఉందని ఆయన ఉద్ఘాటించారు. గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలను ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాబోయే లోక్‌సభ ఎన్నికలకు మార్గదర్శకాలను సూచించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. 13-14 సీట్లు గెలవడం ద్వారా కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో తెలంగాణ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి పదవిని చేపడతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత బీఆర్‌ఎస్ పాలన ప్రజలను మోసం చేసి, ప్రజా సంపదను దోచుకుందని, తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. 50 రోజుల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అన్ని శాఖలపై సమీక్షలు నిర్వహించామని, ప్రతి సమీక్షా సమావేశంలో వెల్లడైన అంశాలు దిగ్భ్రాంతికి గురిచేశాయని ఆయన అన్నారు. ముఖ్యంగా నీటి పారుదల, పౌర సరఫరాలు, విద్యుత్, మిషన్ భగీరథ తదితర అన్ని శాఖలు భారీగా అప్పుల్లో కూరుకుపోయాయని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే అన్ని అక్రమాలపై విచారణ ప్రారంభించిందని, అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.94,000 కోట్లకు పైగా ఖర్చు చేశారని, లక్ష ఎకరాలు కూడా లేని ఆయకట్టును సృష్టించారని, ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. అదే విధంగా పాలమూరు రంగారెడ్డికి రూ.25 వేల కోట్లు, సీతారామ ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు ఖర్చు చేసినా సాగునీరు అందలేదన్నారు. భద్రాద్రి యాదాద్రి పవర్ ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ చేపట్టిందన్నారు. పేదలకు బియ్యం, సరుకులు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఆర్థికంగా చితికిపోయి భారీ అప్పులు చేసి వేల కోట్ల నష్టాల్లో కూరుకుపోయిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మిషన్ భగీరథ భారీ కుంభకోణమని రూ.40 వేల కోట్లకు పైగా ఖర్చు చేసినా గత బీఆర్‌ఎస్ హయాంలో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు, నీళ్లు ఇవ్వలేక పోయారన్నారు. పైపులైన్లు వేయడం, నీటి వనరుల కల్పన, ఇతర పనుల సాకుతో హడ్కో, నాబార్డు తదితర సంస్థల నుంచి భారీగా రుణాలు తీసుకున్నారని తెలిపారు. కానీ వాస్తవానికి క్షేత్రస్థాయిలో ఏమీ చేయలేదని లోక్‌సభ ఎంపీగా తాను మిషన్ భగీరథపై పార్లమెంట్‌లో ప్రశ్న లేవనెత్తినప్పుడు అప్పులు, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు తెలుసుకుని దిగ్భ్రాం÷-రతికి గురయ్యానని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా వేసవి కాలం రాకముందే ప్రజలు నీటి ఎద్దడితో అల్లాడుతున్నారని, మిషన్ భగీరథ వైఫల్యానికి ఇదే నిదర్శనమని అన్నారు. తాను ఎలాంటి రాజకీయ ఆరోపణలు చేయడం లేదని, మంత్రిగా, కాంగ్రెస్ నేతగా వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావడం తన బాధ్యత అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఎటువంటి పరిణామాలకు భయపడకుండా ప్రజా ధనాన్ని వృధా చేసిందని ఆరోపించారు. వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటు ఇస్తామంటూ బీఆర్‌ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జాన్ పహాడ్ సైదులు దర్గాతో తన సుదీర్ఘ అనుబంధాన్ని గురించి మాట్లాడారు. యాత్రికుల కోసం వసతి, తాగునీరు, రోడ్లు మరియు సౌకర్యాలతో సహా సౌకర్యాల కల్పనకు ఒక కోటి రూపాయలను కేటాయిస్తున్నామని తెలిపారు. మరో రెండు నెలల్లో పనులు పూర్తి చేసి ప్రతిపాదనలు, అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని మతాల ప్రజలు ప్రతి సంవత్సరం సందర్శించే జాన్ పహాడ్ దర్గా ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

**బిఆర్‌ఎస్ అక్రమాలపై విచారణ**

గత ప్రభుత్వ అక్రమాలపై విచారణ ప్రారంభించామని, అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. జాన్‌పహాడ్ దర్గా ఉర్సులో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పాల్గొని.. దర్గా అభివృద్ధికి రూ.కోటి ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల తర్వాత భారాస మరింత బలహీనమవుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14 లోక్‌సభ స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. భారాస ఒకట్రెండు స్థానాలకే పరిమితమవుతుందని వ్యాఖ్యానించారు.

# ఇంకా నాల్రోజులే..




## ముగియనున్న సర్పంచుల పదవీకాలం

- ఎన్నికల నిర్వహణపై సందిగ్ధత
- పార్లమెంట్ ఎన్నికల తర్వాతే ఎన్నికలు?
- అప్పటి వరకు ప్రత్యేక అధికారుల పాలనలోనే..!

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 26 (జనంసాక్షి) :** ప్రగతికి పట్టుకొమ్మలు గ్రామాలు...అవి అభివృద్ధి చెందితేనే.. దేశం అన్నిరంగాల్లో ముందుకెళుతుంది. అలాంటి గ్రామ పంచాయతీల విషయంలో పాలకులు ముందస్తు ప్రణాళికలు చేపట్టడం లేదు. ప్రధానంగా గ్రామ పంచాయతీ పరిపాలనలో కీలకమైన పాలక మండళ్ల పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో పంచాయతీల ఎన్నికల నిర్వహణపై ఇంకా సందిగ్ధత పరిస్థితులే కన్పిస్తున్నాయి.

సర్పంచుల పదవీకాలం పూర్తయ్యాక ఎన్నికల నిర్వహణ సాధ్యం కాకుంటే ప్రత్యేకాధికారుల పాలన అమలు తథ్యమన్న అభిప్రాయం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. స్వరాష్ట్ర ఆవిర్భావ తర్వాత దశాబ్దకాల అనంతరం మూడోదఫా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. బీసీ రిజర్వేషన్లు పెంచే యోచనలో రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు ఉండడంతో పంచాయతీ ఎన్నికల జాప్యం అనివార్యంగా మారనుంది.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 13 మండలాల్లో 255 గ్రామ పంచాయతీలు ఉండగా, వీటిలో 2422 వార్డులు న్నాయి. వీటికి 2019లో జనవరిలో ఎన్నికలు నిర్వహించారు. అదే ఏడాది ఫిబ్రవరి 2న గ్రామపంచాయతీల్లో కొత్త పాలక మండళ్లు కొలువు తీరాయి. ఈ పాలకమండళ్లు సరిగ్గా ఈ ఏడాది ఫిబ్రవరి 1తో పదవీకాలం ముగియనుంది. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకారం పదవీకాలం ముగియగానే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. ఒకవేళ ఏదైనా కారణాలతో ఎన్నికలు నిర్వహించలేకపోతే ప్రత్యేకాధికారులను పర్సన్ ఇన్చార్జి లుగా నియమించాలి. పదవీకాలం ముగుస్తున్నప్పటికీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రక్రియ పూరి చేయాల్సి ఉండగ రాష్ట్రప్రభుత్వం ఈ దిశగా ఇప్పటి వరకు ఎలాంటి ఏర్పాట్లు చేయడం లేదు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బీసీల రిజర్వేషన్ అంశంతో ముడిపడడంతో పాటు పార్లమెంటు ఎన్నికలు సైతం ఉండడంతో గ్రామపంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించే అవకాశం కనిపించడం లేదు. పదవీ కాలం ముగుస్తోండడంతో మళ్లీ ఎన్నికలు నిర్వహించి, కొత్త పాలకమండలి కొలువుదీరే వరకు ప్రత్యేకాధికారుల పాలన ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. మేజర్ గ్రామపంచాయతీలకు మండలస్థాయి అధికారులు, అంతకంటే చిన్న జీపీలకు వివిధ ప్రభుత్వశాఖల్లో సీనియర్,జూనియర్,రికార్డు అసిస్టెంట్లు, వ్యవసాయ విస్తరణాధికారులు,మార్కెట్ ఉద్యోగులను ప్రత్యేకాధికారులుగా నియమి చనున్నారని తెలుస్తోంది.

### ఇన్చార్జిలతోనే కాలం వెల్లదీత....

జిల్లాలో ఈ ఐదేళ్లలో ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీ స్థానాల్లో ఇన్చార్జిలతోనే పరిపాలన కొనసాగింది. కీలకమైన సర్పంచ్ పదవులు ఖాళీగా ఉన్నప్పటికీ, వాటి స్థానాలకు ఎన్నికలు నిర్వహించి భర్తీ చేయాల్సిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. నూతన పంచాయతీ రాజ్ చట్టం నిబంధనల ప్రకారం రాజీనామా చేసిన, చనిపోయిన ప్రజాప్రతినిధుల స్థానంలో ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలి. ఐతే ఉప ఎన్నికలు నిర్వహించేందుకు 2019లో సన్నాహాలు చేసినప్పటికీ ప్రభుత్వం ఎందుకనో వెనకడుగు వేసింది. జిల్లాలో వివిధ కారణాలతో ఖాళీ అయిన 6 సర్పం చ్లు,34 వార్డులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఆయా గ్రామాల్లో ఈ ఐదేళ్లకాలంలో ఉపసర్పంచ్లను ఇన్చార్జి సర్పంచులుగా, వార్డు సభ్యుల్లో ఒకరిని తాత్కాలిక ఉప సర్పంచులుగా నియమించి గ్రామపంచాయతీల్లో పాలన కొనసాగించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వల నుండి రావలసిన డబ్బులు సుమారుగా 255 గ్రామ పంచాయతీలకు ఐదు కోట్ల పైనే ఉంది.

### పెండింగ్ బిల్లులపై సర్పంచుల ఆందోళన..

పదవీకాలం ఈ నెలఖరుతో ముగుస్తున్న సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు.కేంద్రం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధుల్లోంచే గ్రామపంచాయతీల్లో నిర్వహణ సిబ్బంది అరకొరగా ఇస్తూ కాలం నెట్టుకొచ్చారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్ఎఫ్సీ) అందించే నిధుల్లోంచే సిబ్బంది వేతనాలు ఇవ్వాల్సి ఉంటుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ఎఫ్సీ నిధులను దాదాపు ఏడాదిగా ఇవ్వకపోవడంతో కేంద్ర నిధులను జీపీల నిర్వహణ కోసం వెచ్చించక తప్పని పరిస్థితి సర్పంచులకు నెలకొంది. చాలా గ్రామాల్లో సర్పంచులు తమ సొంత డబ్బులను,అప్పులు తీసుకువచ్చి సిబ్బంది వేతనాలు,నిర్మాణ పనులను చేపట్టారు. ఈ బిల్లులన్నీ వారికి రావాల్సిఉంది. ఇదిలా ఉండగా ఒక్కొక జీపీల్లోనే రూ 8 లక్షల నుంచి రూ 20 లక్షల వరకు పెండింగ్ బిల్లులు రావాల్సి ఉన్నాయి. జీపీ నిధులతో చేసిన పనులు ఎంబీ రికార్డు పూర్తయి ఆన్లైన్లో సమర్పిం చినప్పటికీ ఖాతాల్లో నిధులు లేకపోవడంతో బిల్లుల చెల్లింపులు నిలిచిపోయాయి.

# అంబేద్కర్ ఆశయసాధనకు మోదీ కృషి

**బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్**



**హైదరాబాద్, జనవరి 26 (జనంసాక్షి) :** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మదర్ ఆఫ్ డెమోక్రసీగా భారత దేశం పేరు సాధించిందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని చెప్పారు. అంబేద్కర్ జన్మస్థలం మహూ నుంచి మొదలుకొని ఆయన పెరిగిన ప్రాంతాలను స్మృతి కేంద్రాలుగా తీర్చిదిద్దారని అన్నారు. మోదీ రాజ్యాంగ బద్దంగా పాలన సాగిస్తున్నారన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో గ్యారెంటీ, ఉచితల పేర్లతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని, పేదలకు శాశ్వత ప్రయోజనం కల్పించాలనే చిత్తశుద్ధి ఆ పార్టీకి లేదని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్తో అభివృద్ధి జరుగుతోందని, కాంగ్రెస్ పార్టీ చేయలేని పనులను బీజేపీ చేసి చూపించిందని అన్నారు. 33 శాతం మహిళ రిజ్వేషన్లు, అయోధ్యలో రామమందిర నిర్మాణం చేపట్టిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని కొనియాడారు. తెలుగు తేజాలకు పద్మ భూషణ్, పద్మవిభూషణ్ అవార్డు వరించడంలో ఎవరి సిఫారసు లేకుండా అవార్డ్సుకు ఎంపిక చేయడం గొప్ప విషయమని, మోదీ మార్క్ చూపించారని కొనియాడారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తున్నట్టు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలను గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రభుత్వం మోసం చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని' లక్ష్మణ్ గారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఏబీవీపీ విద్యార్థిని పట్ల పోలీసులు అనుసరించిన తీరు దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి మెజార్టీ సీట్లను గెలిపించాలని, కార్యకర్తలంతా కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. రిపబ్లిక్ డే వేడుకల్లో బీజేపీ సీనియర్ నాయకులు చింతా సాంబమూర్తి, కాశం వెంకటేశ్వర్లు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, బండా కార్తీక రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారంలో జాతీయ జెండాకు అవమానం

- మధ్యలోనే తెగిపడిన జాతీయ పతాకం
- చర్యలు తీసుకోవాలంటూ యువకుల ఆగ్రహం



**కొల్చారం, జనవరి 26 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం, ఎనగండ్ల లో జాతీయ జెండాకు అవమానం జరిగింది. కొల్చారంలోని రైతు వేదిక వద్ద గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కొల్చారం క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి వినీతాభవాని జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తుం డగా మధ్యలోనే కింద పడిపోయింది. వెంటనే ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది అంజాద్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి వినీత భవాని జాతీయ జెండాను సరి చేస్తుండగానే ఇతర శాఖల అధికారులు జెండావందనం సమర్పణ చేయగా, కస్తూర్బా పాఠశాలకు చెందిన వ విద్యార్థినీలు జాతీయ గీతాన్ని ఆలపించారు. ఇదంతా జరుగుతుండగా కొల్చారం తహసిల్దార్, మండల మెజిస్ట్రేట్ మహమ్మద్ గఫర్ మియా, మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కొరబోయిన మంజుల కాశీనాథ్, ఎంపీడీవో గణేష్ రెడ్డి, మండల వ్యవసాయ శ్వేతకుమారి సంఘటన జరిగిన చోటనే ఉన్నారు. ఇదిలా ఉండగా మండల పరిధిలోని ఎనగండ్ల రైతు వేదిక వద్ద జాతీయ జెండా సంతాప సూచకానికి అవగతం చేసినట్లుగా ఉంది. గతంలో కూడా మండల వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద జాతీయ జెండా తాడు తెగి కింద పడడంతో అవమానం జరిగింది. పలుసార్లు ఇటువంటి చర్యలు పునరావృతం అవుతున్న వ్యవసాయ సిబ్బంది పట్టించుకోక పోవడం పట్ల స్థానిక యువకులు వ్యవసాయ సిబ్బంది పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# జాతీయ జెండా పోల్కు విద్యుత్ వైర్లు తగిలి ఇద్దరు యవకులు మృతి

- మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా
- ప్రకటించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క





**ములుగు ప్రతినిధి, జనవరి26 (జనంసాక్షి) :** శుక్రవారం రోజున 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బొడ అంకిత్ కుమార్ ల్యాడ విజయ్,బోడ కళ్యాణ్ చక్రి లు జాతీయ జెండా పోలు కరెంట్ తీగలకు తాకి ప్రమాదం లో గాయపడగా బొడ అంకిత్ కుమార్,ల్యాడ విజయ్ లు మరణించగా కళ్యాణ్ చక్రి స్వల్ప గాయాలు కావడం తో వారిని ములుగు జిల్లా హాస్పటల్ కు తరలించగా హుటాహుటిన హస్పట్లకు చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించి మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5లక్షల ఎక్స్ గ్రేషియ తో పాటు తక్షణ సహాయం 10 వేల ఆర్థిక సాయం అందించిన మంత్రి వర్యులు సీతక్క,ఈ సందర్భంగా మాట్లాడుతూ వేడుకలు జరిగేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ ఘటన దురదృష్టకరమని బాధిత కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుంది మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ గాయపడిన కల్యాణి చక్రి కి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# కోదండరాంకు ఎమ్మెల్సీ పదవితో మురిసిన బెల్లంపల్లి

- ఉద్యమ నేతకు ప్రభుత్వ గౌరవమిదీ..



**బెల్లంపల్లి, జనవరి 26, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరామ్కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి దక్కింది. తెలంగాణ ప్రభుత్వం ఇద్దరు ఎమ్మెల్సీలను నియమించింది. ప్రొఫెసర్ కోదండరామ్ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేసింది. కోదండరామ్తో పాటు అమరుల్లా ఖాన్ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ చేసింది. వీరిద్దర్ని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమిస్తూ రాజ్ భవన్ నుంచి ఉత్తర్వులు వచ్చాయి. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోద ముద్ర తెలపడంతో ప్రొఫెసర్ కోదండరామ్కు కీలక పదవి దక్కింది. తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ కోదండరామ్ కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. అనేక వర్గాలను, సంఘాలను ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన కృషి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోదండరామ్కు కీలక పదవి వస్తుందన్న వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఖరారైంది. ప్రొఫెసర్ కోదండరాంకు ప్రభుత్వం గౌరవిస్తూ పదవి కట్టబెట్టడం హర్షినీయమని బెల్లంపల్లి నియోజకవర్గం మురిసిపోతుంది. ముద్దసాని కోదండరాం 1955 సెప్టెంబర్ 5న తెలంగాణ రాష్ట్రంలోని బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన రైతు దంపతులు వెంకటమ్మ - జనార్దన్ రెడ్డిలకు జన్మించారు. ఎమ్మెల్సీ కోదండరాంకు ఐదుగురు సోదరీమణులు, ఒక సోదరుడు వెంకట రంగారెడ్డి ఉన్నారు. కోదండరాం 30 మార్చి 1983న ముద్దసాని సుశీలను వివాహం చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్రను పోషించారు. గత 35 ఏళ్లలో కోదండరాం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పునాది వేసిన అనేక సంస్థలను స్థాపించి, కలిసి పనిచేశారు, ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల కమిటీ, హ్యూమన్ రైట్స్ ఫోరమ్, సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ, వరల్డ్ సోషల్ ఫోరమ్, తెలంగాణా విద్యావంతుల వేదికలో ఆయనకు కీలక భాగస్వామ్యం ఉంది. భారతదేశంలో ఆహార భద్రత సమస్యపై పనిచేశారు. సుప్రీంకోర్టు కమిషనర్కు సలహాదారుగా కూడా నియమించబడ్డారు. ఆంధ్రప్రదేశ్లోని గోదావరి జిల్లాలో పోలవరం నిర్వాసితుల సమస్యలపై పోరాడిన ఉద్యమకారుడు. పోలవరం ప్రాజెక్టును తాత్కాలికంగా నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు స్టే ఆర్డరు జారీ చేయడానికి ప్రొఫెసర్ కోదండరామ్ బాధ్యత వహించారు. దివంగత ప్రొఫెసర్ జయశంకర్తో సహా అనేక మంది ప్రముఖ తెలంగాణవాదులతో ప్రత్యక్షంగా పనిచేశారు, అన్ని సంస్థలను ఏకం చేసి ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి పునాది వేయడంలో టీవీవీ కీలక పాత్ర పోషించినందున, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేఏసీ)కి నాయకత్వం వహించడంలో కీలక సభ్యుడుగా కోదండరాం ఆదర్శంగా నిలిచారు. 2009 డిసెంబర్లో ప్రొఫెసర్ కోదండరామ్ కన్వీనర్గా ఏర్పడిన టీజేఏసీ అన్ని రాజకీయ, రాజకీయేతర సంస్థలను ఒకే తాటిపైకి తెచ్చి తెలంగాణ ఏర్పాటుకు బాధ్యత వహించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సహాయ నిరాకరణ, మిలియన్ మార్చ్, వంటా వార్పు, సకల జనుల సమ్మె , సాగర హారం వంటి విజయవంతమైన కార్యక్రమాలతో చరిత్రలో అతిపెద్ద రాజకీయ సభలకు టీజేఏసి చైర్మన్ గా బాధ్యత వహించారు. విద్యావేత్త కోదండరాంకు మంత్రి పదవి సైతం ఇవ్వాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు.

### ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం హర్షణీయం

ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ పదవి రావడం నెన్నెల మండలానికే గర్వకారణం అని నెన్నెల మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చెన్నోజు శంకరయ్య, జేఏసీ చైర్మన్ రణవీర్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోదండరాంకు సముచిత గౌరవం ఇచ్చిందని, మంత్రి పదవి ఇస్తే ఆశాఖకు వన్నె తెస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పాలంపేటలో కోటి గ్రామ పంచాయతీ నిధులు స్వాహా

- తీర్మానాలు లేకుండానే ఇష్టమొచ్చినట్లు వ్యవహరించిన సర్పంచ్
- రాష్ట్రపతి మీటింగ్ కు 4 లక్షలు తీర్మానం లేకుండానే ఖర్చు
- డిఎల్పిఓ గ్రామపంచాయతీ నిధులపై పరిశీలన
- డిఎల్పిఓ తనిఖీలు బయటపడ్డ నిజాలు



**వెంకటాపూర్(రామప్ప), జనవరి26 (జనంసాక్షి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో సర్పంచ్ తిరుమలు లేకుండానే కోటీ డబ్బులు సహచేసినట్లు డిఎల్పిఓ పర్యవేక్షణలో బయటపడింది. దీనిపై శుక్రవారం రోజున పాలంపేట గ్రామపంచాయతీలో ఆమె ఎంబీలను. పార్కింగ్ రిసిప్ట్ బుక్కులను,ఎన్ఆర్జిఎస్ బుక్కులను పరిశీలన చేయగా తీర్మానాలు లేకుండా గ్రామ సర్పంచ్ 1 కోటి వాడుకున్నట్లు నిర్ధారణ చేశారు.దీనిపై సర్పంచ్ వారం రోజుల్లో ఈ డబ్బులు రికవరీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గ్రామ వార్డ్ నెంబర్లకు తెలియకుండా తీర్మానాలు చేయకుండా గ్రామ సభలు పెట్టకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరించి ఎవరికి తెలవకుండా గ్రామపంచాయతీ నిధులను సహ చేశారని ఆమె అన్నారు.దీనిపై డిపిఓ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున పాలంపేట గ్రామపంచాయతీ సందర్శించి గ్రామపంచాయతీలో ఉన్న ఎన్ఆర్జిఎస్. పార్కింగ్ రిసిప్ట్ బుక్ లను, రామప్పలో రాష్ట్రపతి మీటింగ్ కు వచ్చినప్పుడు వాడుకున్న డబ్బులపై నిర్ధారణ చేశారు.ఈ వాడుకున్న డబ్బులకు ఎలాంటి రిసిట్లు లేవని తీర్మానాలు లేవని సర్పంచ్ ఇష్టారాజ్యంగా వ్యవహరించి గ్రామపంచాయతీ నిధులను పక్కదారి పట్టించి.ఇష్టం వచ్చినట్లు వ్యవహరించారని ఆమె అన్నారు అందువల్ల గ్రామ సర్పంచి వారం రోజుల్లోగా డబ్బులు రికవరీ చేయాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.

# మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్లో గణతంత్ర వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్



**కరీంనగర్, జనవరి 26 (జనంసాక్షి) :** నగరంలోని 18వ డివిజన్ పరిధిలోని షేక్ ఖాన్ నగర్ రేకుర్తి లోని మదర్స అరబియా హిఫ్జుల్ ఖురాన్ లో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మదర్సా ప్రిన్సిపాల్ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల స్ఫూర్తి ఫలితంగా స్వాతంత్రం సిద్ధించిందని భారత దేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజ్యాంగం ఇచ్చినటువంటి స్వేచ్ఛ వాయువుల ఫలితమే గణతంత్ర దినోత్సవం అని అన్నారు. మదర్సా విద్యార్థులు జాతీయ జెండాలు చేతబూని చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ క్రీడల్లో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హాఫిజ్ అబ్దుల్ రజాఖ్, టీచర్లు హాఫిజ్ అహ్మద్ హిఫ్జి, హాఫిజ్ ఫరీద్, హాఫిజ్ ఫజల్, ఖారి సాజిద్, మదర్సా విద్యార్థులు పాల్గొన్నారు.

# గణపతి షుగర్ ఫ్యాక్టరీలో ప్రమాదవశాత్తు మృతి



**సంగారెడ్డి టౌన్, జనవరి 26 (జనంసాక్షి) :** కాంట్రాక్టు కార్మికుడు మృతి చెందారు. సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్ వాడీ గ్రామానికి చెందిన ఎండి. ఖదీర్(35) గణపతి షుగర్ ప్యాక్టరీలో కాంట్రాక్టు కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. విధుల్లో భాగంగా శుక్రవారం ఉదయం ప్యాక్టరీలోని వాటర్ కెనాల్లోని ప్లాంటు కొలతలు తీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి వాటర్ కెనాల్లో పడిపోయాడు. దీనిని గమనించిన తోటి కార్మికులు వాటర్ కెనాల్ నుంచి ఖదీరు బయటకు తీయగా అప్పటికే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబ సభ్యులు గణపతి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యంతో మృతి చెందాడని ఆరోపించారు. అదే విధంగా ఫసల్ వాడీ గ్రామానికి చెందిన డీసీసీబీ ఉపాధ్యక్షుడు పట్నం మాణిక్యం సంఘటన స్థలానికి చేరుకుని బాధితుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కంపెనీ నుంచి కార్మికుడి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. విషయం తెలుసుకున్న సంగారెడ్డి రూరల్ ఎస్ఐ రాజేష్ నాయక్ సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. దీనిపై విచారణ చేపడతామనితెలిపారు. మృతుడి కుటుంబానికి రూ. 21. 50 లక్షల పరిహారం, అదే విధంగా వారి కుటుంబ సభ్యులకు కంపెనీలో ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు.

# అవోపా హైదరాబాదు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**హైదరాబాద్, జనవరి 26 (జనంసాక్షి) :** అర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (అవోపా) హైదరాబాద్ ఆర్టీసీ రోడ్డులోని కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జండావిష్కరణ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైసర్ కౌటికె విట్టల్ జెండావిష్కరణ చేశారు. 25 మంది విద్యార్థులకు రూ.3 వేల చొప్పున పై చదువుల నిమిత్తం స్కాలర్షిప్స్ అందజేశారు. పేద వైశ్యునికి రూ.7 వేలు ఆరోగ్య నిమిత్తం మందులు తీసుకోవడానికి ఆర్థిక సహాయం చేశారు. తదుపరి అధ్యక్షులు నమశ్శివాయ ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం తాము 20 సేవా కార్యక్రమాలను తప్పకుండా చేస్తున్నామని ముఖ్యంగా పరిచయ వేదికలు ఒక ప్రత్యేక కార్యక్రమంలో చేస్తున్నామని తెలిపారు. ముఖ్య అతిథిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మడుపల్లి రవి గుప్తా కోశాధికారి మాకం బద్రీనాథ్ పూర్వపు అధ్యక్షులు సీఏబి చక్రపాణి , మూర్తి ఉపాధ్యక్షులు సంపత్ సభ్యులు చిదంబరం, లక్ష్మయ్య మోహన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# దళితులను ఉన్నత విద్యకు, పరిశోధనకు దూరం చేసే విధానాలు

భారతదేశంలోని కొన్ని ఉన్నత విద్యాసంస్థల నుండి విభిన్నంగా కనిపించే రెండు ముఖ్య సంఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చాయి. అవి ఏమిటంటే, భారతదేశంలో ప్రఖ్యాతి పొందిన రెండు సాంకేకేతిక విశ్వ విద్యాలయాలు ఐఐటి కాన్పూర్ ,ఐఐటి పూనాలో దళిత పరిశోధకుల పట్ల చూపుతున్న అమానుష వివక్షత,అణచివేత దోరణులు వెలుగులోకి వచ్చాయి. మొదటిది,ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) కాన్పూర్‌లో 29 ఏళ్ల పీహెచ్‌డీ విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.గత నెల రోజుల్లో ఐఐటీ కాన్పూర్ విద్యా సంస్థలో దళిత విద్యార్థులు ఆత్మహత్యలులు చేసుకోవడం ఇది మూడోసారి.మరింత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, పిహెచ్‌డి విద్యార్థి ఈ ఇన్‌స్టిట్యూట్‌లో చేరిన కేవలం20 రోజుల వ్యవధిలోనే ఈ విషాదకరమైన సంఘటన జరిగింది.మహారాష్ట్రలో, పూణెకు చెందిన ప్రముఖ పరిశోధనా సంస్థలో చేరిన వందలాది మంది షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) పీహెచ్.డి విద్యార్థులకు 2021 నుండి తమ పరిశోధన కు లభించే రీసెర్చ్ ఫెలోషిప్‌ల నిధుల కొరత పేరుతో చెల్లించటం నిలిపివేసింది. ఇందు కోసం ఈ పరిశోధక విద్యార్థులు (రీసెర్చ్ స్కాలర్లు) 100 రోజులకు పైగా నిరసనల కార్యక్రమాలను చేస్తున్నారు. ఈ పరిశోధనా సంస్థ సామాజిక న్యాయం మరియు ప్రత్యేక పరిధిలోకి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ సహాయ విభాగం. ఏదేమైనప్పటికీ,రాష్ట్ర పరిపాలన ఈ నిర్దిష్ట సంస్థకు నిధుల కొరత పేరుతో గత అక్టోబర్ 2023లో ఏకపక్ష నియమాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం మొత్తం 861 మంది అడ్మిషన్ పొందిన పీహెచ్.డీ విద్యార్థులలో కేవలం 200 మందికి మాత్రమే సంస్థాగత పరిశోధన ఫెలోషిప్ పొందేందుకు అర్హులుగా ప్రకటన చేసింది. ఇదే నియమాన్ని 2021- 2022 విద్యాసంవత్సరాలలో పీహెచ్.డీ బ్యాచ్‌లకు చెందిన పరిశోధనా విద్యార్థులకు కూడా 2023లో ప్రవేశపెట్టిన ఈ ఇన్‌టేక్ పరిమితిని వర్తింప చేయడాన్ని వ్యతిరేకిస్తూ, అటువంటి నియమాన్ని రద్దు చేసి ఈ విషయంలో పునరాలోచన చేయాలని విద్యార్థులు కోరగా...యూనివర్సిటీలు వారి కోరికలను తీర్చటం సాధ్యం కాదని నిర్ధ్వంధగా తిరస్కరించారు. ఫెలోషిప్‌లను సకాలంలో యూనివర్సిటీ అధికారులు చెల్లించనందున,ఈ ఇన్‌స్టిట్యూట్‌లలో చేరిన చాలా మంది పీహెచ్‌డీ స్కాలర్‌లు తమ పరిశోధనా డిగ్రీలను పూర్తి చేసే లోపే మధ్యలోనే తప్పుకోవాల్సి పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ఏకపక్ష షరతులను సడలించాలని మరియు సామాజిక న్యాయం మరియు ప్రత్యేక సహాయ విభాగం నిర్వహించే సంస్థలలో చదువుతున్న పిహెచ్‌డి విద్యార్థులందరికీ పరిశోధనా ఫెలోషిప్‌లను అందించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని రీసెర్చ్ స్కాలర్లు కోరారు.కానీ మహారాష్ట్ర ప్రభుత్వం అట్టడుగు సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులకు పీహెచ్.డీ ఫెలోషిప్‌లను మంజూరు చేయటానికి గతంలో అనేక ఛారిటీ సంస్థలు పనిచేశాయి.కానీ నిధుల కొరతతో అవి వెనకడుగు వేసాయి. భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మహారాష్ట్ర ప్రభుత్వం పరిశోధనా స్కాలర్‌ల కోసం చాలా తక్కువ నిధులు వెచ్చిస్తున్నదనే విషయం కూడా బయట పడింది. 2022లో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నిర్వహించిన ఆర్థిక ఆడిట్ నివేదికలో,మహారాష్ట్ర ప్రభుత్వం తన స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో 0.3 శాతం మాత్రమే ఉన్నత మరియు సాంకేతిక విద్య కోసం ఖర్చు చేసిందని వెల్లడించింది. ఈ ఆడిట్‌లోని ఇతర అంశాలను కూడా కాగ్ గుర్తించింది. మహారాష్ట్రలో ఉన్నత విద్యపై వ్యయం క్రమంగా తగ్గుమొఖం పట్టిందని,అలాగే ఉన్నత విద్యాసంస్థల్లో అధిక శాతం ప్రొఫెసర్ల పోస్టులు ఖాళీలు ఉండటం, సకాలంలో నియామకాలం జరపకపోవటం



సుదీర్ఘకాలం జాప్యాల కారణంగా పీజీ విద్యార్థులకు బోధన దెబ్బతింటుంది. అలాగే పరిశోధనా విద్యార్థులకు సూపర్ వైజర్లు లేక పరిశోధన కూడా కుంటుపడుతుంది. పరిశోధనకు కావాల్సిన ఇతర మౌలిక సదుపాయాల కొరత విద్యార్థులకు చాలా అసౌకర్యం కలుగుతుంది. ఇలాంటి అనేక ఇతర సమస్యలను కాగ్ తన నివేధికలో ఎత్తిచూపింది. నిధుల పంపిణీలో లోపాలు.కాన్పూర్‌లో పిహెచ్‌డి స్కాలర్ ఆత్మహత్య కేసులు,మరియు పూణేలో తమ ఫెలోషిప్‌ల కోసం పిహెచ్‌డి స్కాలర్‌లు నిరసన వ్యక్తం చేసిన ఉదంతాలను చూస్తే అవి పైకి వేర్వేరు సంఘటనలుగా బయటకు కనిపిస్తుంటాయి.ఎందుకంటే ఈ రెండు రకాల సంఘటనలు జరిగిన ప్రదేశాలు, అస్థిరత, నిరాశ మరియు ఆందోళన యొక్క స్థితిని వెల్లడిస్తాయి.కానీ ఇవన్నీ అంతర్గతంతంగా ఒకదానితో మరొకటి ముడివేయబడిన అంశాలు.ఒక దానిపై మరొకటి ఆధార పడిన విషయాలు. ఈ సమస్యలను లోతుగా అధ్యంనం చేస్తేనే దాగి ఉన్న మర్మాల లోతులు అర్ధమవుతాయి. పై పైన తడుముతే మూలం ఏమిటో అర్ధం కాదు. భారతీయ ఉన్నత విద్యా సంస్థలు. విభిన్నంగా చెప్పాలంటే, చాలా మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం లేదా వారి విద్యాసంస్థల నుండి తప్పుకోవడం వంటి విషాదకరమైన నిర్ణయాలను తీసుకోవడానికి కారణమయ్యే పరిస్థితులు అనివార్యం లేదా సహజమైనవి కావుబీ ఇది ఉద్దేశపూర్వక నిర్ణయాలు,విధానాల ఫలితమేనని గుర్తించాలి. డ్రాప్ ఔవుట్‌ల సమస్యలకు, విద్యార్థుల ఆత్మహత్యలకు మధ్య సంబంధం ఉందని మనం మరచిపోకూడదు.ఈ రెండు సమస్యలకు తరచుగా ఉదహరించబడే కారణాలు కోర్స్‌వర్క్ యొక్క కఠినమైన నియమాలు,దాని స్వభావం, విద్యార్థులకు సంతృప్తికరంగా లేని విద్యా పనితీరు,దళిత విద్యార్థుల కుటుంబ నేపథ్యం. తల్లిదండ్రుల బాధ్యతలు వారి పరిమిత ఆదాయం. జీవనం గడపలేని మానసిక ఒత్తిళ్లు మొదలైన అనేక సమస్యలను విద్యార్థులు భరించలేక పోవడం.విధ్యార్థులను ఆత్మహత్యలకు ప్రాతిపధిక అవుతుంది.ఆత్మ హత్యల వైపు విధిలేని పరిస్థితులలోకి నెట్టబడుతున్నారు. భారతదేశంలోని ఉన్నత విద్యా స్థితిని విశ్లేషించడంలో తరచుగా విస్మరించబడే అంశాలు కేవలం పాఠ్యాంశాల కంటే కూడా రీసెర్చ్ ఫెలోషిప్‌లు సకాలంలో అందకపోవటం అనే ఆర్థిక అంశాలతో పాటు ఉన్నత విద్యా సంస్థలలో అనుకూలమైన వాతావరణం లేకపోవటం. గ్రామీణ దళిత విద్యార్థుల పట్ల ఆయా క్యాంపస్ లలో సాటి విద్యార్థుల్లో సానుభూతి లేకపోవటం. ఎస్సీ విద్యార్థులో అంతర్గతంగా పెనవేసికొని ఉన్న న్యూన్యతా భావాలతో పాటు, వివక్ష లేని సామాజిక వాతావరణం లోపించటం వంటి కారణాలు కీలకం కావచ్చు. ఈ పరిస్థితులను అధిగమించగలిగినప్పుడు మాత్రమే ప్రతి విద్యార్థి తాము కూడా ఆత్మ గౌరవంతో ఉన్నత విద్యను అందుకోగలం... అనే ఆత్మ స్థైర్యం ఏర్పడుతుంది.



**డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్**
9849328496

# అమృత్ కాల్ నీవెక్కడ?

దేశం రిపబ్లిక్ దినోత్సవం జరుపుకున్నది. 75 ఏండ్ల అమృత కాలం అమృతం ఏది? ఎన్నికలు,అధికారం ఇదేనా ఆ కాలం? ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయి? ఎన్ని ప్రాజెక్ట్స్ పూర్తి అయ్యాయి? ఎంతమందికి న్యాయం జరిగింది?ఎన్నో సమస్యల వలయంలో భారత్ కొట్టు మిట్టాడుతున్నది గత ఏడాది దేశం 75 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవాన్నీ ఎంతో అద్భుతంగా జరుపుకున్నది.ఇదే సందర్భంలో రేపిస్ట్, మర్డరర్స్ ను గతంలో విడుదల కూడ చేసారు. దేశమంతా ఒక్కటై మద్దతుగా నిలుచున్న బిల్కిస్ బాను కేసు లో దోషులను శిక్ష పూర్తి కాకుండానే విడుదల చేస్తే,అడిగే వారు లేరు అనే పరిస్థితి వచ్చింది. కోర్ట్ జోక్యం చేసుకుంటే తప్ప ఆమెకు న్యాయం జరుగలేదు. పెగసిస్, రాఫెల్ ల మీద మాట్లాడనీయరు, రోహింగ్యాల ఇష్యూ లేవదీసి నానా రభస మొదలు పెట్టారు. మణిపూర్ ఇంకా మండుతూనే ఉన్నది.ఒక్క విషయం పైన కూడ పార్లమెంట్ లో చర్చకు విపక్షాల కు అవకాశం ఇవ్వరు,వారిని సస్పెండ్ చేస్తూ బిల్లులు పాస్ చేసుకుంటారు.ఏండ్ల తరబడి ఉద్యోగాల భర్తీ లను పెండింగ్ లోనే పెట్టారు.పరీక్ష పేపర్ల లీకేజి ల పేరిట ఉద్యోగాల భర్తీ ని జాప్యం చేస్తూ,పరీక్షలను రద్దు చేస్తూ నిరుద్యోగులతో ఆటాడుకుంటున్నారు. ఆందోళనలను ఉక్కు పాదంతో అణిచివేస్తారు.ఎవరికీ జవాబుదారి లేదు. ఈనేపధ్యం లో అభివృద్ధి చూస్తే అదీ చక్కగా లేదు.ఆర్డర్లో లేదు..ఆలస్యం అనర్ధం అంటారు. నిజమే దేశంలో.. పలు రాష్ట్రాల్లో ప్రా జెక్టుల ఆలస్యం ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నది. బిజెపి రెండు సార్లు అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు దాటింది. పెద్ద నోట్ల రద్దు నుంచి పాటించిన ఆర్థిక విధానం దేశ ఆర్థిక వ్యవస్థ ను కుదేలు చేసింది. జీడీపీ మైనస్ లోనికి వచ్చింది. కేంద్రం మొత్తం ఏడేండ్ల లోమొత్తం1788 ప్రాజెక్టులు చేపట్టింది.ఇందులో 985 ప్రాజెక్ట్స్ ఇంకా మొదలు కాలేదు.525 ప్రాజెక్ట్స్ పనులు నత్తనడకన కొనసాగుతుండగా 124 మరీ ఆలస్యంగా ప్రారంభిం చారు. 183 ప్రాజెక్ట్స్ 25 నుంచి60 నెలలు ఆలస్యంగా 119 ప్రాజెక్టులు ఐదేండ్లు ఆలస్యంగా ప్రారంభించారు. రూ.22 లక్షల86 వేల కోట్ల బడ్జెట్ కేటాయించగా ఆలస్యం వల్ల మెటీరియల్ రేట్లు పెరిగి 27లక్షల కోట్ల27వేల కోట్ల రూపాయలకు పెట్టుబడి అంచనా పెరిగింది.15వ ఫైనాన్స్ కమిషన్ రిపోర్ట్ లో ప్రాజెక్ట్ ల ఆలస్యం భారం స్పష్టంగా కళ్ళకు కట్టినట్లు కనబడుతుంది. గతంలో మాదిరి ప్రోజెక్టుల విషయంలో ప్రజలను మభ్యపెట్టి తప్పు దారి పట్టించడం.. ఎక్కడికక్కడ ఫైల్స్ నిలిపి ఉంచడం కాంగ్రెస్ హయాంలో జరిగింది అని తమ హయాంలో ప్రతి మిషన్ ప్రజా ఆమోదంతోనే ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన మాదిరి ప్రస్తుతం నేల మీద పరిస్థితి లేదు. ఆచరణకు మాటలకు మబ్బుకు భూమికి మధ్యనున్నంత తేడా ఉంది. ఆలస్యం ఎన్ని అనర్ధలకు కారణమో పరిస్థితులు చూస్తుంటే అర్ధమ్ అవుతుంది. ఎన్ని ప్యాకేజీ లు ప్రకటించినా రుణాలు ఇచ్చినా మార్కెట్.. ఉత్పత్తి.. డిమాండ్ లేకుంటే పరిస్థితులు ఎలా బాగు పడుతాయి.



ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం అయిన తర్వాత పరిస్థితులు రుణాలు ఇవ్వడం వల్ల బ్యాంకులపై భారం పెరుగుతుంది తప్ప ప్రయోజనం ఉండదు. 2000 కంపెనీలు లు దివాళా తీసాయి. ఆత్మనిర్భర్ తర్వాత అప్పులు ఇచ్చే పరిస్థితి లేదు. కార్పొరేట్ లకు భారీగా బ్యాంక్ లలో రుణాలు మాఫీ చేయడం లాంటి విధానాల కారణాల వల్ల బ్యాంకులు సైతం దివాళా తీసిన పరిస్థితి ఉంది. సీఎంఐఈ ఏప్రిల్2022-23 లెక్క ప్రకారం 28కోట్ల నిరుద్యోగులు దేశంలో ఉన్నారు. ఈ ఏడాది జనవరి నెల ప్రారంభం లో మాత్రమే కోటిన్నర నిరుద్యోగులు పెరిగారు. ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు తప్ప ఇతరులు టాక్స్ లు చెల్లించే పరిస్థితి లేదు. రాష్ట్రపతి లాంటి వారు సైతం సగం శాతం తమ జీతంలో టాక్స్ కె పోతుందని తన ఊరిలో ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా గత రాష్ట్ర పతి,ప్రస్తుతం మాజీ రాష్ట్రపతి కోవింద్ అప్పట్లో పేర్కొనడం జరిగింది.వాస్తవానికి ఆర్టికల్59 ప్రకారం రాష్ట్రపతికి టాక్స్ మిహాయింపు ఉంటుంది... దేశంలో వసూలు అవుతున్న టాక్స్ లలో70 శాతం ఉద్యోగులు.. ప్రభుత్వంలో ఉన్నవారి పై ప్రజా ప్రతినిధులపై ఖర్చు చేస్తున్నారు.140 కోట్ల జనాభా ఉన్న దేశంలో ఎక్కువ మందిఅంటే 70 శాతం టాక్స్ ల నుంచి వసూలు అవుతున్న మొత్తంలో అతి ఎక్కువ ఖర్చు చేస్తున్న దాఖలాలు ఉన్నాయి. మన దేశంలోని అసమానతలు ఎంత చరమాంకంలో ఉన్నాయో ఈ ఖర్చులు తెలియచేస్తున్నాయి. ఒక దేశ రాష్ట్రపతి కార్యాలయం సిబ్బంది ఇతర ఎస్టాబ్లిష్మెంట్ నెల ఖర్చులు.. రూ.76.686 కోట్లు ఉన్నాయి.ఇంకా ఇతర ఖర్చులు రూ.3లక్షల86వేల కోట్లు ఉన్నాయి అని గణాంకాలు చెబుతున్నాయి.40 కోట్ల మధ్యతరగతి ప్రజల పరిస్థితి విషమంగా ఉంది. బ్యాంకులలో డిఫాల్టర్లు పెరిగారు.75 శాతం ప్రభుత్వం గ్యారంటీ కట్టలేని పరిస్థితి నెలకొంది. ప్రధానమంత్రి ముద్ర యోజన ద్వారా జాబ్స్ వచ్చే అవకాశం లేదు.65శాతం కన్సమ్షన్ లేదు. రుణం ఇచ్చినా కట్టే పరిస్థితి లేదు.70 వరకు పరిశ్రమలు భారీ నష్టాల్లోకి వచ్చేసాయి. రూ.31.635 కోట్లు ప్రభుత్వం వద్ద తీసుకున్న రుణాలను తిరిగి ఇచ్చే పరిస్థితి లేదు.మొత్తంగా దేశంలో 7 లక్షల పై చిలుకు పరిశ్రమలు మూత పడ్డాయి.కాన్ఫిడెన్స్ ఎకానమీ 60 శాతం పడి పోయింది. ట్రావెల్ ఏజెంట్ లకు ఒక లక్ష చొప్పున రుణం ఇవ్వడానికి ప్రభుత్వం గతం లో సిద్ధం కాగా వాపసు కట్టుడు ఉండదంటే నే లోన్ తీసుకుంటామన్నారు మెజారిటీ గైడ్లు.. అంటే పరిస్థితి ఎంత బలహీనంగా ఉందో...రాను రాను సున్నితంగా మారుతున్నాదో అర్థం అవుతుంది.37 శాతం సామాన్యుల సంపాదన పని లేక దారుణంగా పడిపోయింది.తాజా రిపోర్టులో23కోట్ల మంది ప్రజలు దారిద్ర్య రేఖ కిందికి వచ్చేసారు.పేదల సంఖ్య 80 కోట్లు దాటింది.10మంది పిల్లల్లో ఒకరు చైల్డ్ లేబర్ అయ్యారు. రివైవల్ ప్యాకేజీ ఇవ్వాలి గాని రుణాలు దేనికని కాస్తోకూస్తు ఈ దేశంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న చిన్నా పెద్దా పారిశ్రామిక వేత్తలు పేర్కొంటు న్నారు. ప్రస్తుతం డిమాండ్ లేని సందర్భంలో ఇన్వెస్ట్ మెంట్ దేనికనే ప్రశ్న ఉత్పన్నం అవుతున్నది.అన్ని రంగాల్లోనూ ప్రస్తుతం దేశం చిత్తశుద్ధి లేని పొలిటికల్ పార్టీ నేతల మూలకంగా ఆందోళనకరంగా.. చీకటిలో వెలుగును వెతుక్కునే పరిస్థితి కి జనం వచ్చారు. చేతిలో చిల్లి గవ్వలేదు ఏమి కొనే పరిస్థితి లేదు. చిన్న చిన్న వ్యాపారులు దివాళా తీశారు. అధికారంలో ఉన్నవారి నిర్లక్ష్యం వల్ల దేశంలో పరిస్థితి గడ్డుగానే తయారైందని పేర్కొనవచ్చు.. ప్రాధాన్యత గల ప్రోజెక్టుల నిర్మాణం పూర్తి అయ్యే పరిస్థితి లేదు. కమీషన్ల ...ఎన్నికల్లో భారీగా నిధులు సేకరించే అవసరం దృశ్యా ప్రాజెక్టులు పూర్తి కాకున్నా వాటి నిర్మాణ వ్యయాన్ని మాత్రం పెంచుకుంటూ పోవడం షరా మాములు అయిపో యింది.. ఇంత దుబారా నిర్లక్ష్యపు అహంకార.. తీవ్ర నిర్బంధాల అమలు ప్రభుత్వానికి.. అసమాన తలను ఇంకా పెంచుకుంటూ పోతున్న పార్టీ లకు ప్రజలు చరమ గీతం పాడే రోజుల కోసం ఎదురు చూడాలి నిర్ణయాలు తీసుకునే సమయంలో తీసుకోకుంటే ఐదేండ్లు ఇబ్బందులు పడక తప్పదు. అనుభవాలను ఓటర్లు కూడ గుణ పాఠాలుగా తీసుకోవాలి. ప్రజా ప్రతినిధుల్లో సగం మంది క్రిమినల్స్ ఉన్నారు. ఇందులో బిజెపి నెంబర్ వన్ స్థానంలో ఉంది. కేంద్ర మంత్రుల్లోను కేసులు ఉన్నవారు సగం మంది ఉన్నారు. గతంలో ఒక బీహార్ లోని ఖానూన్ మంత్రి క్రిమినల్ కేసులో ఉన్నారని వివాదం చెలరేగింది. అవినీతి కేసులలో వివిధ రాష్ట్రాలలో మంత్రులు అరెస్ట్ అయ్యారు. కొందరు ఇంకా జైళ్లలో ఉన్నారు. నిజానికి కేసులలో లేనివారు,ఆరోపణలు లేని క్లీన్ చిట్ మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఎంతమంది ఉన్నారని వెతకాల్సిన సమయం ఇది! బుద్ధి జీవులారా బి అలర్ట్! దేశం 75 సంవత్సరాల రిపబ్లిక్ దినోత్సవాన్నీ ఈ నెల 26న శుక్రవారం జరుపుకున్నది. ఏది అమ్రిత్ కాల్ పీఎం మోడీజీ! ఎక్కడ? జర చూపండి!నిరుద్యోగ సమస్య తీరిందా? ఏటా రెండు కోట్ల ఉద్యోగాల మీ హామీ ఎందుకు నెరవేర లేదు? అసమానతలు ఎందుకు పెరిగాయి? విద్యా, వైద్యం అందరికీ ఎందుకు లభించ దం లేదు?చెప్పండి మోడీజీ?



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# సమాజానికి నిర్మాణాత్మకమైన పరిపాలన వ్యవస్థను అందించాలి!

**ప్రజాస్వామ్య వ్యవస్థ పాలనలో ప్రజలకు, సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్మాణాత్మకమైన పరిపాలన విధానాన్ని రూపకల్పన చేసి ముందుకు పోవలసిన అవసరం ప్రస్తుత ప్రభుత్వాలపై ఉందని చెప్పవచ్చు. ప్రజలకు నచ్చే కొన్ని విషయాలను గత ప్రభుత్వం పరిగణలోనికి తీసుకోకపోవడం కారణంగా అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. దానిని దృష్టిలో పెట్టుకొని ఇప్పటి ప్రభుత్వ పాలన సాగించాలి. ప్రజాస్వామ్యం నమ్మకంతో ధర్మబద్ధమైన పరిపాలన వ్యవస్థను ఏర్పరచుకొని ఒక ప్రణాళిక బద్ధంగా రాష్ట్రాన్ని సర్వతో ముఖాభివృద్ధి చేయడం లక్ష్యంగా ఉండాలి. పాలకులు ఎప్పుడు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పరిపాలన వ్యవస్థ రూపకల్పన చేస్తే ఎన్నికల తర్వాత ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితులు ఉంటాయి. కాబట్టి కాలానుగుణంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన వ్యవస్థను నిర్మించాలి. ఏ రాజ్యంలో నైతే అవినీతి అక్రమాలు బందు ప్రీతి ఉంటుందో ఆ రాజ్యంలో ప్రజలు ప్రభుత్వానికి అండదండలు అందించలేరన్నది నిజం.2024లో జరిగే భారత పార్లమెంటు సాధారణకు ఎన్నికలలో అన్ని పార్టీలు ఎన్నికలలో గెలవడానికి ఎత్తుగడలు, హామీలు ఇప్పటి నుండే సిద్ధమవుతున్నాయి. ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని పాలన ఉండాలి.**

బాధ్యతలను సరిగా నిర్వర్తించని వారికి హక్కులను ప్రశ్నించే అర్హత ఉండదు. సక్రమ పాలన నిర్వహించకుండా ప్రజలకు ద్రోహం తలపెట్టిన గత పాలకులకు ప్రస్తుత ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత లేదు . అయితే ప్రజాస్వామ్యంలో ప్రజలే నిర్ణేతలు కనుక ప్రజలు ఏ ప్రభుత్వాన్ని అయినా ప్రశ్నిస్తారు, నిలదీస్తారు, తమ ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేయని ప్రభుత్వాలను బొంద పెడతారు. ఎన్నికల్లో గత 10ఏళ్ల పాలనను అంగీకరించని ప్రజలు బి ఆర్ ఎస్ ను ఓడించి కాంగ్రెస్కు పట్టము కట్టిన విషయం తెలిసిందే. ఆర్థిక దివాలా కోరుతనంతో బాధ్యతలను విస్మరించి, పెట్టుబడిదారీ విధానాన్ని ప్రోత్సహించి, ప్రైవేటీకరణను చట్టబద్ధం చేసి, ఉద్యమ ఆకాంక్షలను గాలికి వదిలిన విషయంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్న విషయాన్ని అర్థం చేసుకుంటే మంచిది . 2 శాతం ఓట్లతోనే ప్రతిపక్షంలో కూర్చోవలసి వచ్చిందని ఈ మాత్రానికే కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలించే అర్హత ఉంటుందా? అని ఎద్దేవా చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం, ప్రజలిచ్చిన రాజకీయ అధికారాన్ని ధిక్కరించడం గా భావించవలసి ఉంటుంది. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవము, స్వయం పాలన వంటి అంశాలను ఏనాడు పట్టించుకోని టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాకర్షక పథకాల పేరుతో ప్రజల మెప్పు పొందే ప్రయత్నం ఓట్ల కోసం ఆడిన నాటకంగా గత పాలనను మనం చూడవలసి ఉంటుంది. అందుకే అసంతృప్తికి గురై ఆగ్రహంతో ప్రజలు ఓడించిన దానిని గుణపాఠంగా తీసుకునే బదులు 6 గ్యారెంటీలను ఎప్పుడు అమలు చేస్తారని పదే పదే ప్రభుత్వాన్ని ప్రశ్నించి ప్రజలను రెచ్చగొట్టి ప్రజల పక్షాన నిలబడతామని చెప్పడమంటే బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతైన ట్లు భావించాలి.

అధికారం లేకుంటే బతకలేని పార్టీ:2021 లో ప్రభుత్వం నియమించిన బిశ్వాల్ కమిటీ 1,91000 ఉద్యోగాలు ఖాళీలు ఉన్నట్లు తెలిపితే అన్ని భర్తీ చేసినట్లు 80 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేయవలసి ఉన్నదని కల్లబొల్లి కబుర్లు మాట్లాడి గత మూడు సంవత్సరాలుగా పోటీ పరీక్షల పేరుతో పబ్లిక్ సర్వీస్ కమిషన్ను అపహాస్యం చేసి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకపోగా సుమారు 35 లక్షల మంది నిరుద్యోగుల యొక్క ఆకాంక్షలను అడియాసలు చేసిన టిఆర్ఎస్ పార్టీకి ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత లేనేలేదు. కేవలం రెండు శాతం ఓట్లతోనే ఓడిపోయినామని సమీక్ష సమావేశాల పేరుతో టిఆర్ఎస్ పదే పదే ప్రకటించడం అంటే అధికారం లేకుంటే బతకలేమని గుర్తు చేయడమే కదా! టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అని గొప్పగా చెప్పుకున్నప్పటికీ అధికారం చేపట్టిన తొలి రోజునే టిఆర్ఎస్ ఉద్యమ పార్టీ కాదని రాజకీయ పార్టీల వంటిదే అని మాట మార్చిన విషయాన్ని మేధావులు గుర్తు చేస్తుంటే ఇక టిఆర్ఎస్ చైతన్యం ఎంతో అర్థం చేసుకోవచ్చు. ఇక నీళ్ల పేరుతో ప్రాజెక్టులను నిర్మించినప్పటికీ కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి వేల కోట్ల రూపాయలను అక్రమార్కులకు కట్టబెట్టి నాణ్యత లేకుండా నిర్మించి తెలంగాణ రాష్ట్ర పరువును దిగజార్చిన టిఆర్ఎస్ పార్టీకి ప్రజలకు ముఖం చూపించే అర్హత లేదని తేలిపోయింది. దానికి బదులు ప్రతిరోజు సమీక్షా సమావేశాలు అని చెబుతూ కార్యకర్తలు ప్రజల యొక్క అభిప్రాయాలను గౌరవిస్తున్నట్లు ప్రకటిస్తూనే ప్రభుత్వం మీద లేనిపోని ఆరోపణలు చేయడం, ఎప్పుడు హామీలు పరిష్కరిస్తారని బెదిరించడం వంటి చౌకబారు విధానాలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని తెలుసుకుంటే మంచిది . ఇక నిధుల విషయానికి వచ్చినప్పుడు తెలంగాణ ఏర్పడితే మన నిధులు మనకే ఖర్చు చేసుకోవచ్చని చెప్పినటువంటి టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ నిర్మాణాలకు సంబంధించి ప్రాంతేతరులకు అప్పగించడమే కాకుండా ప్రజాధనాన్ని అక్రమార్కులకు కట్టబెట్టి, భూకబ్జాలు ప్రభుత్వ భూముల అమ్మకాల పేరుతో రాష్ట్రాన్ని దివాలా తీయించిన విషయం ఎవరికీ తెలియదు. బంగారు తెలంగాణ, పెన్షన్లు ,షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి , ప్రభుత్వ పథకాలు, ఉచితాల పేరుతో ప్రజలను మభ్యపెట్టిన విషయాన్ని ప్రజలు తెలుసుకున్నారు అనే సోయి టిఆర్ఎస్ పార్టీకి వస్తే మంచిది . రైతుబంధులో వేల కోట్ల రూపాయలు భూస్వాములకే ముట్టజెప్పి , దళిత బంధు పేరుతో కొంతమందికే ఇచ్చి సంపన్నులకు జేబులు నింపి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు సంబంధించినటువంటి సబ్ ప్లానును దూరం చేసి, పేదరికాన్ని మరింత పెంచి పోషించి, అంతరాలను అసమాన తలను చట్టబద్ధం చేసిన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు చేసిన ద్రోహం అంతా ఇంతా కాదు. అంతేకాకుండా 7 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం అంటే టిఆర్ఎస్ పార్టీ " గిచ్చి కయ్యం విధానం" అర్థమవుతున్నది. ఇక సమీక్ష సమావేశాలలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కూడా పార్టీ యొక్క విధానాన్ని ధిక్కరించినట్లు, స్వేచ్ఛ సమానత్వం కోల్పోయినట్లు, క్రింది స్థాయి కార్యకర్తలు కనీసం హరీష్ రావు కేటీఆర్ గారులను కూడా కలిసే అవకాశం లేక వెని తిరిగి వచ్చి మాట వరసకు మాట్లాడినట్లు అబద్ధం ఆడిన తీరు ఆ పార్టీలో ఏ పాటి ప్రజాస్వామ్యం ఉందో తెలుస్తుంది. ముఖ్యమంత్రి ఏనాడు కూడా ప్రజలను కలవకపోగా, ప్రజలకు ముఖ్యమంత్రిని మంత్రులను శాసనసభ్యుల ను కూడా కలిసే అవకాశం లేనటువంటి ఒక దయనీయ స్థితి ఈ రాష్ట్రంలో గత పాలనలో కొనసాగింది. బుద్ధి జీవులు, మేధావులు, ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమంలో పనిచేసి ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కుటుంబాలకు కూడా ఎ లాంటి ప్రాధాన్యత ఇవ్వని ఏక వ్యక్తి పాలన అంటే ప్రజలంతా అసహ్యించుకున్నారని ఇప్పటికైనా గుర్తించి తమ పార్టీని ప్రక్షాళన చేసుకునే క్రమంలో ఉండాలి తప్ప ప్రభుత్వాన్ని ప్రజలను తప్పు పట్టడానికి ప్రయత్నిస్తే తిప్పి కొడతారని తెలుసుకోవాలి . మంత్రులు శాసనసభ్యులతో పాటు విప్లవ రచయిత ప్రజాయుద్ధనౌక గద్దర్ లాంటి వాళ్లు కూడా ముఖ్యమంత్రిని కలవడానికి వెళ్ళినప్పుడు అవకాశం ఇవ్వనటువంటి దుర్మార్గ పరిస్థితులు మనం కల్లారా చూసినాము . టిఆర్ఎస్ ఓటమికి ఇది ప్రధాన కారణం కాదా? తప్పులను తెలుసుకుని, ప్రజల ముందు తలవంచి, లో పాలను సమీక్షించుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పి, ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు చేయడం మాత్రమే బిఆర్ఎస్ పార్టీ ముందున్న టువంటి అవకాశం. అంతకుమించి అతిగా వ్యవహరించినా, అధిపత్యాన్ని ప్రదర్శించినా, ప్రభుత్వాన్ని హెచ్చరించినా తగిన మూల్యం చెల్లించుకోవల సివుంటుంది. తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన జయ జయహే తెలంగాణ అనే గీతాన్ని , అలాంటి గీ తాలను రచించిన రచయితలు, ఉద్యమకారులు, సభ్యులను కోల్పోయినటువంటి అమరవీరుల కుటుంబాలు, కేసులతో తల్లడిల్లుతున్న ఉద్యమ కారుల స్థితి ఇప్పటికీ దయనీయంగానే ఉంటే ఆ ఒక్క కుటుంబం మాత్రమే కోటానుకోట్లు సంపాదించినదని ప్రజలు గుసగుస పెడుతున్నారు. ఇక ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకునిగా ఉన్నప్పుడు లక్ష కోట్ల అవినీతికి ముఖ్యమంత్రి పాల్పడినాడని కేసీఆర్ పైన చేసిన ఆరోపణపై దర్యాప్తు జరిపించాలని , గత శాసనసభ్యులందరి అవినీతి , భూకబ్జాలు, అక్రమార్జనపై నిగ్గు తేల్చి దోషులను శిక్షించి ప్రభుత్వ ఖాతాకు నిధులను జమ చేయాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆ వైపుగా కొత్త ప్రభుత్వం విచారణకు ఆదేశించడం తక్షణ కర్తవ్యం గా భావించినప్పుడే లోటును భర్తీ చేసుకోగలము, నిధులను రాబట్టుకోగలము, అవినీతిపరులకు తగిన శిక్షలు విధించగలము, ప్రభుత్వాన్ని బెదిరించే దుర్మార్గుల నోరు మూయించగలము. ఈ అంశం ప్రజల కంటే పాలకులకే మరి అవసరం.

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అక్రమాలకు పాల్పడి ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కిన పార్టీని ఓడించాలని అనేక ప్రజా సంఘాలు మేధావులు బుద్ధి జీవులు పిలుపు ఇచ్చిన విషయం మనందరికీ తెలిసిందే. ప్రత్యామ్నాయ శక్తిగా ఉన్న కాంగ్రెస్ను ప్రజలు గుర్తించి పరిపాలన కట్టబెట్టిన సందర్భములో గత పాలనకు భిన్నంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఆకాంక్షల కనుగుణంగా పరిపాలించవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉన్నది. ఇదే సందర్భంలో అధికారం లేకుంటే జీర్ణించుకోలేని టిఆర్ఎస్ పార్టీ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ సత్తా చూపాలని తద్వారా తమదే నిజమైన గెలుపని మరొక్కసారి ప్రజలను మోసగించడానికి ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్న విషయం కూడా కాంగ్రెస్ పార్టీ, ఇటు ప్రజలు గుర్తించాలి. అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నటువంటి పార్టీని ఆమడ దూరం తరిమినపుడే ప్రస్తుత ప్రభుత్వం నిర్మాణాత్మకంగా మెరుగైన పాలన అందించగలదు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు ,అఖిలపక్షాలు కూడా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ అన్నట్లుగా 100 మీటర్ల లోతున కాకుండా 200 మీటర్ల లోతున పాతి ప్రజాస్వామిక శక్తులను గెలిపించుకోవడం ద్వారా ఆ పార్టీ దుందుడుకు విధానానికి అడ్డుకట్ట వేయాలి . సక్రమ పాలనకు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తీసుకునే నిర్ణయాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతును ప్రకటించడం ద్వారా లభించే గతం కంటే మెరుగైన పాలన, కాంగ్రెస్ని గెలిపించిన నిర్ణయానికి సరైన అర్థం ఉంటుంది. అందుకే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు పదేళ్ల పాలనలో చేసిన విద్రోహాన్ని మరొక్కమారు దృష్టిలో ఉంచుకొని ఆ పార్టీకి తగిన శిక్ష విధించడం, ఉద్యమ ప్రజాస్వామిక శక్తులను ప్రోత్సహించడం తమ బాధ్యతగా స్వీకరించాలని విజ్ఞప్తి చేద్దాం.

**- రక్కిరెడ్డి సంతోష్ రెడ్డి, జర్నలిస్ట్**

# మాటల దారులు

రెండు మాటలు
రెండు తూటాలు
రెండు పావురాలు
రెండు మాటలు
రెండు రొట్టెలు
రెండు కర్మగారాలు
రెండు మాటలు
కదిలించేవి
నదిలా ప్రవహించేవి
రెండు మాటలు
క్రాంతి దారి బాటలు
బానిస బతుకు కు
స్వస్తి మార్గాలు

రెండు మాటలు
హింస అంతానికి
శాస్త్రీయ బాటలు
శాంతి దారి తోటలు
రెండు మాటలు
సస్య దారి బాటలు
ఆకలికి అలమటించని
అనాథలు లేని లోగిళ్లు
సామాన్యుడి జెండా
రెప రెపలాడె భూస్థలి

**రేడియమ్**
**9291527757**

# బొంతల కూర

పురాతన తవ్వకాల్లో
బయటపడ్డ నాగరికతలా
ఉంటుంది మా ఊరు
పేరెందుకు లెండి
తెలంగాణలో ఏ పల్లె ను
చూసిన ఒకేలా ఉంటుంది
అభివృద్ధికి దూరంగా
అర్ధాకలికి దగ్గరగా
ఇప్పటికీ ఊరికి ఆమడ దూరంలో
విసిరివేయబడ్డ పాలపుంత
మా ఊరు.
మా ఊరికి ప్రతి ఆదివారం
మాకు ప్రాణమైన
మా జీవన సంస్కృతి అయిన
పెద్దకూరను పట్టుకు వస్తాడు
సలీమ్ మియా
వచ్చి రావడంతోనే
ఇంటింటికి తిరుగుతూ
కూరమ్మ పెద్దకూర అని
గట్టిగా చెవుల్లో దుమ్ము
పారిపోయేలా అరుస్తాడు.
ఊరోళ్లందరూ సలీమ్ మియా
చుట్టూ చేరి నల్లి బొక్కలు
మంచి కొవ్వు పట్టిన ముక్కలు
ఎవరికి నచ్చింది వాళ్లు తీసుకొని
తిరుపతిలో దేవుడు దర్శనమైతే
ఎంత ఆనందిస్తారో
మా వాళ్లు అంతకంటే ఎక్కువగా
సంతోషపడతారు.
కానీ నాకు మాత్రం
బొంతల కూర అంటేనే ఇష్టం
దీని అమ్మ ఈ కూర ముందు
ప్రపంచంలో ఉన్న అన్ని గుడుల్లో
అమ్మే ప్రసాదం కంటే
దీని రుచి స్వర్గానికి తీసుకెళ్తుంది.

అవ్వ అయ్యలను తొందరపెట్టి
కూర తొందరగా చేయమంటాను
కూర ఉడికేదాకా ఆగడు పట్టిన
వాడిలాగా మట్టి కుండలో
కుత కుత లాడుతున్న ఆ కూరను
చూస్తూ నాగులో నాగుల అంటూ
జనపదాలను పాడుకుంటాను.
కూర ఉడుకుతున్న వాసన
ఆ బ్రహ్మ దేవుడికి కృతజ్ఞతలు
కమ్మటి బొంతల కూర తింటుంటే
రాముడు కృష్ణుడు కూడా ఎందుకు
వదల లేదో నాకు ఇప్పుడు బాగా
అర్థమైంది.
బొంతలకూర
దళితుల శ్రమ శక్తికి నిదర్శనం
వారి తరతరాల ఉత్పత్తికి నిర్వచనం
వివిధ వృత్తి పరిముట్లు చేసే వారి
జ్ఞానానికి మూలం.
మా అవ్వ అంటది కదా
ఇంకొంచెం వేసుకో బిడ్డ
అమెరికాలో అందరూ ఈ
పెద్దకూరను
తిని మనం వాడే ప్రతి ఒక్కటి
కనిపెట్టారు
కాబట్టి బిడ్డ నీవు కూడా ఈ కూర తిని
ఏదో ఒకటి కనిపెట్టి గొప్పవాడు
కావాలి
అంటూ మరిన్ని ముక్కలు నా
నా కంచంలో వేసి తినమంటుంది.

**ఈ .వెంకటేష్**
**9642560919.**

# జిల్లాలో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం

• సంక్షేమ ఫలాల అందించడమే లక్ష్యం • జిల్లా సమగ్ర అభివృద్ధి ధ్యేయం • జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...

**వరంగల్ ప్రతినిధి జనవరి 26 (జనంసాక్షి):**
నూతనంగా ఏర్పడిన ప్రభుత్వము అన్ని వర్గాలకు సామాజిక న్యాయం ప్రజా సంక్షేమమే ధ్యయంగా పనిచేస్తూ జిల్లాలో పరిపాలన కొనసాగుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు.
శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం లో పాల్గొని స్వతంత్ర సమరయోధులకు ప్రజాప్రతినిధులకు అధికార ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు జాతి, కుల, మత, వర్గ ప్రాంతాలకు అతీతంగా గ్రామ, గ్రామాన మువ్వన్నెల జాతీయ జెండాను సగర్వంగా ఎగురవేసే ఈ శుభ దినం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో అభివృద్ధి, ఆనందపు వెలుగులు నింపేందుకు, దేశాన్ని ఏకతాటిపై ఉంచేందుకు, రాజ్యాంగాన్ని రూపొందించుకొని అమలు పర్చుకున్న శుభదినం నేడు. స్వాతంత్ర్య పోరాట అమర వీరులకు, భారత రాజ్యాంగ రూపకర్తలకు ఈ సందర్భంగా జోహార్లు అర్పించారు.
నూతనంగా ఎన్నికైన వరంగల్ తూర్పు శాసన సభ్యురాలు, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కి, వరంగల్ జిల్లాకు సంబంధించిన శాసన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో, పారదర్శకత ఉట్టి పడేలా సమాజంలోని అన్నివర్గాలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యం, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యచరణలో ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు ఇప్పటికే అమలు చేశాం. తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడేలా, మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పట్టుదలతో కృషి చేస్తున్నదిఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం ద్వారా వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి అమలు చేస్తున్న కార్యక్రమాలను మీ ముందుంచడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకం 'మహాలక్ష్మి'ని, జిల్లాలో గత డిసెంబర్ 9వ తేదీన ప్రారంభించారు. జిల్లాలోని టిఎస్ ఆర్టిసి 57 సిటీ బస్సులు, 471 పల్లె వెలుగు,213 ఎక్స్ ప్రెస్ బస్సులలో మహాలక్ష్మి పథకం అమలవుతూ జిల్లాలో ఉన్న మహిళలందరూ ఉచితంగా, ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొంటున్నారు. పథకం ద్వారా 45 శాతం





ప్రయాణికుల సంఖ్య పెరిగిందని తెలిపారు.
జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకుంటూ సహకరిస్తున్న, జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డిగారికి, గౌరవ మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ గారికి, గౌరవ శాసనమండలి ఉప సభాపతి గారికి, గౌరవ మహానగర పాలక సంస్థ మేయర్ గారికి, గౌరవ జిల్లా పరిషత్ చైర్పర్సన్ గారికి, గౌరవ పార్లమెంట్ సభ్యులకు, గౌరవ శాసనమండలి సభ్యులకు, గౌరవ శాసనసభ సభ్యులకు, ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. గౌరవ జిల్లా న్యాయమూర్తులకు, జిల్లా పాలన యంత్రాంగానికి, పోలీస్ యంత్రాంగానికి, స్వతంత్ర సమరయోధులకు, తెలంగాణ








పోరాట యోధులకు, కవులకు, కళాకారులకు, స్వచ్ఛంద సంస్థలకు, , జిల్లా ప్రజలకు, హృదయపూర్వక భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ అధికారులకు అవార్డులు పంపిణీ చేశారు.

# సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ బాధ్యత

• హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ • ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వరంగల్ బ్యూరో, జనవరి 26 (జనంసాక్షి):**
ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులకు, అమరవీరులకు, భారత రాజ్యాంగ రూపకర్తలకు జోహార్లు అర్పిస్తున్నాను..ప్రజల ఉద్యమ ఆకాంక్షలు ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యతలు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందించడం ప్రభుత్వం తన బాధ్యతగా భావిస్తుంది. హనుమకొండ జిల్లాను అన్ని రంగాల్లో సర్వోతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా మీ ముందుంచుతున్నాను.

1. మహిళలకు మహాలక్ష్మి పథకం
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంది. మహిళా సంక్షేమంలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు రాష్ట్రంలోని ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్.టీ.సీ. బస్సుల్లో జీరో టికెట్ ఆధారంగా ఉచితంగా ప్రయాణించేందుకు 2023 డిసెంబర్ 9న గౌరవనీయులైన మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి గారు హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభించిన అనంతరం మన జిల్లాలోను ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నాము. హనుమకొండలోని గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్ ఆవరణలో ఆర్టీసీ, జిల్లా అధికారులు, ప్రజల సమక్షంలో మహాలక్ష్మి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. డిసెంబర్ 9 నుండి ఇప్పటివరకు హనుమకొండ జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా 43 లక్షల 39వేల 704 మంది మహిళలు జీరో టికెట్ ద్వారా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు.

2. ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమం
నూతన ప్రభుత్వం పారదర్శక పాలన అందించడానికి, మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలనేదే ప్రభుత్వ లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం 2023 డిసెంబర్ 28వ తేదీ నుండి 2024 జనవరి 6వ తేదీ వరకు, 8 రోజుల పాటు నిర్వహించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ఇప్పటికే పకడ్బందీగా అమలు చేస్తుంది. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా మిగతా పథకాలైన రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, చేయూత పథకాల కోసం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి అర్హులైన ప్రజల నుండి 2 లక్షల 50 వేల 367 దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగింది.

3.ప్రజావాణి
హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో ప్రతి సోమవారం ప్రజలు తమ సమస్యలను, వినతులను తెలియజేసేందుకు ప్రజావాణి కార్యమ్రాన్ని నిర్వహిస్తున్నాము. ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాము. అదేవిధంగా హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ప్రతి మంగళ, శుక్రవారాల్లో ప్రజావాణి కార్యక్రమం జరుగుతుంది.

4. వైద్య, ఆరోగ్య శాఖ
హనుమకొండ గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్‌లో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 2023 డిసెంబర్ 9న లాంఛనంగా ప్రారంభించుకున్నాము. ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించే దిశగా రూపకల్పన చేసిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన వారందరికీ 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుంది. జిల్లాలో 5 గవర్నమెంట్ హాస్పిటళ్లలో, 37 ప్రైవేట్ హాస్పిటళ్లలో ఈ పథకం విజయవంతంగా కొనసాగుతుంది. రాజీవ్ ఆరోగ్యశ్రీలో భాగంగా ఇప్పటి వరకడ 11,416 వాడధిగ్రస్తులకడ 24,11,91,697/- ప్రభుత్వ ఖర్చుతో నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో శస్త్ర చికిత్సలు జరిగాయి.



5. విద్యా శాఖ
ప్రభుత్వ పాఠశాలలను సమగ్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. జిల్లాలో 876 పాఠశాలల్లో



1,23,511 మంది విద్యార్థులు చదువుతున్నారు. గత విద్య సంవత్సరంలో పదో తరగతి పరీక్షలలో మన జిల్లా నుండి రెగ్యులర్ అభ్యర్థుల ఉత్తీర్ణత 91.05 శాతంగా ఉంది. జిల్లాలో 331 ప్రాథమిక పాఠశాలలు, 149 ప్రాథమికోన్నత పాఠశాలలు, 396ఉన్నత పాఠశాలలు ఉన్నాయి.

6. వ్యవసాయ శాఖ
రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్‌తో పాటు రైతు భరోసా పథకం అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాము. చిన్న, సన్నకారు రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేసింది. 2 లక్షల రుణమాఫీ సంబంధించి బ్యాంకులతో సంప్రదింపులు జరుగుతున్నాయి. ఒక పద్ధతి ప్రకారం ఆ ప్రక్రియ పూర్తి చేయడానికి కృత నిశ్చయంతో ఉంది. రైతు భరోసా ద్వారా ప్రతి పంట కాలానికి ఎకరాకు 5 వేల చొప్పున పంట పెట్టుబడిగా ఈ యాసంగిలో ఇప్పటివరకు 97,257 మంది రైతులకు 45 కోట్ల 40 లక్షలు పంట పెట్టుబడిని రైతులకు ఇవ్వబడిరది.

7. పౌర సరఫరాల శాఖ
ఈ ఆర్థిక సంవత్సరంలో వానాకాలం (ఖరీఫ్)కు సంబంధించి 152 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 77,380 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 16,834 మంది రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగింది. ఇందుకుగాను 159 కోట్ల రూపాయలను రైతులకు ఆన్‌లైన్ ద్వారా చెల్లించడం జరిగింది.

8. మార్కెటింగ్ శాఖ
జిల్లాలో 3 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో సీసీఐ ద్వారా 4 జిన్నింగ్ మిల్లులను ప్రారంభించడం జరిగింది. వీటి ద్వారా 9,403 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేయడం జరిగింది.

9. ఉద్యానవన శాఖ
ఈ ఆర్థిక సంవత్సరం 2023-24లో సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ (ఎంఐబీహెచ్) ద్వారా 26.13 లక్షల రూపాయల వ్యయంతో 389 ఎకరాల్లో ఈ పథకం మంజూరైంది. జిల్లాలో ఇప్పటివరకు 272 ఎకరాల్లో ప్రగతి సాధించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 5,800 ఎకరాలల్లో పామాయిల్ తోటలు పెంచుటకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగింది.
జిల్లాలో 406 మంది రైతులకు 1,298 ఎకరాలల్లో ఉద్యానవన సాగుకు పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగింది.

10. పశు సంవర్ధక శాఖ
పశు సంవర్ధక శాఖ ద్వారా 2023-24 సంవత్సరం నుండి గడిచిన డిసెంబర్ నెల వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. డిసెంబర్ 2023 వరకు 5,28,855 పశువులకు చికిత్స అందించడం జరిగింది. 10,65,012 పశువులకు వ్యాధి నిరోధక టీకాలను వేయించడం జరిగింది. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా మన జిల్లాలో 16 ప్రాజెక్టులను ఆమోదించడం జరిగింది.

11. మత్స్య శాఖ
2023-24 సంవత్సరానికిగాను 100% సబ్సిడీపై 809 చెరువుల్లో 233లక్షల చేపపిల్లలు పంపిణీ చేయడం జరిగింది. పీఎం మత్స్య సంపద యోజన ద్వారా జిల్లాలో 4 యూనిట్లు 30 లక్షల రూపాయల వ్యయంతో 40 శాతం సబ్సిడీపై చేప పిల్లల పెంపక కేంద్రాలు మంజూరు చేయడం జరిగింది.

12. జిల్లా గ్రామీణాభివృద్ధి
ఈ ఆర్థిక సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 16కోట్ల 16 లక్షల పని దినాల లక్ష్యానికిగాను 16.93 లక్షల పని దినాలు కల్పించడం జరిగింది. ఇందుకుగాను 56 కోట్ల 17 లక్షల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. 2023-24 సంవత్సరానికిగాను స్త్రీనిధి పథకం ద్వారా 1,271 మహిళా స్వయం సహాయక సంఘాలలోని 3,096 సభ్యులకు ఇప్పటివరకు 26 కోట్ల 48 లక్షల రుణ సహాయం అందించడం జరిగింది. 12 గ్రామీణ మండలాల్లో 10,152 స్వయం సహాయక సంఘాలలో 1,13,344 మహిళలు సభ్యులుగా ఉన్నారు. 2023-24 సంవత్సరానికిగాను 8,625 మహిళా స్వయం సహాయక సంఘాలకు 400 కోట్ల లక్ష్యం కాగా 3,377 మహిళా స్వయం సహాయక సంఘాలకు 248కోట్లను బ్యాంకు లింకేజీ రూపంలో ఇప్పటివరకు అందజేయడం జరిగింది.

13. మెప్మా
పట్టణ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు 2023-24 సంవత్సరంలో 1567 సంఘాలకు 148 కోట్ల 35 లక్షల రూపాయలను వివిధ బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించడం జరిగింది.

14. కుడా
కుడా ఆధ్వర్యంలో ఆరు అసెంబ్లీ నియోజక వర్గాలతో పాటు జీడబ్ల్యూఎంసీ పరిధిలోకి వచ్చే విలీన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు 2014-15 నుంచి 2023-24 వరకు సుమారు 280 కోట్ల రూపాయలను వెచ్చించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 30 కోట్లతో భద్రకాళి మాడ వీధుల నిర్మాణం, 74 కోట్ల 50 లక్షల రూపాయలతో వరంగల్ బస్టాండ్ పునర్‌నిర్మాణం, 50 కోట్ల రూపాయలతో నాయుడు పెట్రోల్ బంక్ నుంచి ఎనుమాముల మార్కెట్ వరకు ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణం, ఉనికిచెర్లలో 135 ఎకరాల్లో మోడల్ లేఅవుట్ అభివృద్ధి నిర్మాణాలకు అన్ని చర్యలు తీసుకుంటున్నాము. హనుమకొండ బాలసముద్రంలో ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు పేరిట నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రికి, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం, సూచనలు అందిస్తున్న గౌరవ మంత్రివర్యులకు, పార్లమెంట్ సభ్యులకు , గౌరవ శాసన మండలి సభ్యులకు , గౌరవ శాసనసభ్యులకు , గౌరవ స్థానిక ప్రజాప్రతినిధులకు , జిల్లా ఉన్నతాధికారులకు, పోలీస్ అధికారులకు , సిబ్బందికి, జిల్లా న్యాయాధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, జర్నలిస్టులకు, స్వచ్ఛంద సంస్థలకు.. ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను అన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

• హామీల అమలుకు ప్రత్యేక కార్యాచరణ
• ఆదాయాన్ని పెంచుతాం, సభ్యులకు పంచుతాం
• గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు





**వరంగల్ బ్యూరో, జనవరి 26 (జనంసాక్షి):**
గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ సభ్యుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. గణతంత్ర్య దినోత్సవ వేడుకలు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు జాతీయ జెండా ఎగుంవేసిన అనంతరం మాట్లాడారు. గత కమిటీ లెక్కలు సరిగా ఇవ్వకపోవడం, గత కమిటీ ఒక్క రూపాయి కూడా మిగల్చలేదని, అలాంటి పరిస్థితిలో తాము పరిపాలన చేపట్టామన్నారు, గతకమిటీ పాలనలో కొన్ని అవకతవకలు జరిగాయని, వాటిని సరిదిద్దటం కోసం యూనియన్ నేతలతో కలసి పూర్వ కమిటీతో చర్చించేందుకు దాదాపు 8 నెలల సమయం వృధా అయిందని చెప్పారు. తర్వాత అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ తదితర కారణాలతో సభ్యులకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంలో కొంత ఆలస్యం జరిగిందన్నారు. ప్రెస్ క్లబ్ ఆదాయాన్ని పెంచడం, సభ్యులకు పంచడం కోసం పూర్తి పారదర్శక పాలన కొనసాగిస్తున్నామన్నారు. ఎన్నికల హామీలను ఫిబ్రవరి నుంచి అమలుకు కార్యచరణ రూపొందిస్తామని వేముల నాగరాజు అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రెస్ క్లబ్ కమిటీ ప్రత్యేకంగా రూపొందించిన గుర్తింపు కార్డులను కూడా అందజేస్తామన్నారు. సీనియర్ జర్నలిస్టులు, సభ్యుల సలహాలు, సూచనలను, సద్విమర్శలను ఎల్లప్పుడూ స్వీకరిస్తామన్నారు. గౌరవ సభ్యులకు జవాబుదారిగా ఉంటామని ఆయన చెప్పారు సీనియర్ జర్నలిస్టులు దాసరి కృష్ణారెడ్డి, మదన్ మోహన్, గడ్డం కేశవమూర్తి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ప్రెస్ క్లబ్ కమిటీ దృష్టి సారించాలన్నారు. అందుకోసం సీనియర్లుగా తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. ప్రెస్ క్లబ్ కమిటికీ సలహాలు, సూచనలు ఇవ్వడంలో ముం దుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య , కోశాధికారి బోళ్ల అమర్, ఉపాధ్యక్షులు బొడిగె శ్రీను, అల్లం రాజేశ్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు వలిశెట్టి సుధాకర్, బూర్ల నరేందర్, పొడిచెట్టి విష్ణు వర్దన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీశ్, దొమ్మటి శ్రీకాంత్ , అంజనేయులు, నయీంపాష, దిలీప్ కుమార్, సంజీవ్,మంచాల రాజు, రాష్ట్ర కార్య దర్శి గాడిపల్లి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, ఐజేయూ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, సీనియర్ జర్నలిస్టులు కంకణాల సంతోష్, సుబ్రహ్మణ్యేశ్వర్ రావు, నంబూద్రిపాద్, విజయ్ కుమార్, వేణు ప్రసాద్, కిరణ్, దయాకర్, సురేష్, శ్రీనివాస్, రాజు, అనిల్, శోభన్, కుమార స్వా మి, సాజీద్, నయీం, ఆర్కే, తదితరులు పాల్గొన్నారు.
**క్యాలెండర్ ఆవిష్కరణ:** గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ కమిటీ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ శుక్రవారం ప్రెస్‌క్లబ్ ఆవరణలో జరిగింది. అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. వేముల నాగరాజుకు పలువురు జర్నలిస్టులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ బ్యూరో, జనవరి26, జనంసాక్షి:**
జిల్లా కేంద్రంలోని గాజుల్ పేట్ నివాసం తో పాటు, బీజేపి కార్యాలయం, నిర్మల్ మున్సిపల్ ఆఫీస్, గాంధిపార్క్, టాంక్ బండ్, ఎన్టీఆర్ మిని స్టేడియం లో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ దేశ ప్రజలందరికి 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశ ప్రజల హక్కుల కోసం, స్వేచ్ఛ కోసం రూపొందించిన రాజ్యాంగ నిర్మాతలను, స్వాతంత్ర సమర యోధులను స్మరించుకుని వారి స్ఫూర్తి తో దేశ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాతల ఫలితంగా నేడు మనకు హక్కులు, కల్పించబడ్డాయని అన్నారు.



## పురపాలక సంఘాల ఆధునీకరణకు ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 26, (జనంసాక్షి) :** జిల్లాలోని పురపాలక సంఘాల ఆధునీకరణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం రోజున గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ పరిధిలో గల ప్రధాన కూడళ్ళలో ఏర్పాటు చేసిన జంక్షన్ లను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, డి. సి. పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పురపాలక సంఘం అభివృద్ధి, ఆధునికరణ, సుందరీకరణలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ టాకీస్ చౌరస్తాలో ప్రకృతి నేపథ్యం, బెల్లంపల్లి చౌరస్తాలో దేశభక్తి నేపథ్యంతో జాతీయ జెండా, త్రివిధ దళాల సైనికుల ప్రతిమలు, వెంకటేశ్వర టాకీస్ చౌరస్తాలో కుటీర పరిశ్రమలను ప్రతిబింబించేలా 1 కోటి 55 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పురపాలక సంఘాల అభివృద్ధికి ప్రభుత్వ ఆదేశాల మేరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, పోలీసు అధికారులు, మున్సిపల్, మెప్మా సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవం జాతీయ జెండా ఆవిష్కరణ

### లహరి స్లీపర్ బస్సు ప్రారంభం,అన్నారం బ్యారేజీ సందర్శన ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్, వెంకటస్వామి

**చెన్నూర్, జనవరి, 26 (జనంసాక్షి):**
నియోజకవర్గ పర్యటనలో భాగంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జైపూర్ మండలంలోని ముదిగుంటలో జాతీయ జెండాను ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మూడు సంవత్సరాలకి 1950 జనవరి 26న రాజ్యాంగం అమలుపరచడంతో గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ లో సబండవర్ణాలు కార్మికులు, కర్షకులు, మేధావులు, యువకులు, రైతులు ప్రతి ఒక్కరు కలిసి సాధించుకున్న తెలంగాణలో 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కలలు కన్న తెలంగాణను సాధించుకోబోతున్నాము, బి ఆర్ఎస్ పరిపాలనలో ప్రజలు సచివాలయానికి వెళ్లి సమస్యలు చెప్పుకోలేకుండా ప్రగతి భవన్ ముల్లకంచెలతో ఏర్పాటు చేసి ప్రజలు వెళ్లకుండా చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సచివాలయం వెళ్లి ప్రజలు సమస్యలు పరిష్కరించుకుంటున్నారు, ప్రగతి భవన్ చుట్టూ ఉన్న ముల్లకంచెలు తొలగించి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి అందుబాటులో కి తీసుకురావడం జరిగిందని అన్నారు.టి ఎస్ ఆర్ టి సి లహరి స్లీపర్ క్లాస్ బస్సు సర్వీసు ప్రారంభంతెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత టి ఎస్ ఆర్ టి సి బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాకు లహరి, సూపర్ లగ్జరీ, ఎక్స్ ప్రెస్ బస్సులను అధునాతన సౌకర్యాలతో కొత్త బస్సులను ఏర్పాటు చేయడంతో చెన్నూరు బస్టాండ్ నుండి హైదరాబాద్ వెళ్లడానికి ప్రయాణికుల సౌకర్యార్థం లహరి స్లీపర్ క్లాస్ బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించడం జరుగుతుందని ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు.అన్నారం బ్యారేజీ సందర్శనబీ గత నాలుగేళ్లుగా అన్నారం బ్యారేజీ వరద, కాలేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన రైతుల వ్యవసాయ భూములు నీటిలో మునిగి పంట నష్టం జరుగుతుందని తీర ప్రాంత గ్రామాలను ఇరిగేషన్ అధికారుల తో సందర్శించి రైతులను అడిగి నష్టాన్ని అంచనా వేసి రైతుల భూములను కాపాడడానికి కరకట్ట నిర్మాణాన్ని ఏర్పాటు చేసే దిశగా తీర ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్టీసీ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నారాయణపేట జిల్లా

# సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవుదాం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవుదామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం ఏర్పాటుచేసిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా పోలీసుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మి స్కీం ద్వారా మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ 10 లక్షలకు పెంచి రెండు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం చేరువ కావడంతో మొదలుకొని మిగిలిన నాలుగు గ్యారెంటీ ల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని తీసుకువచ్చి 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6 వరకు ప్రజల నుంచి నిర్ణీత నమూనాలో దరఖాస్తులను జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో స్వీకరించడం జరిగిందన్నారు. ఇందులో ప్రజలు గ్రామాలు, మున్సిపాలిటీలలో ఉత్సాహంగా అత్యధిక సంఖ్యలో 1,70, 713 ఇంటి యజమానుల నుంచి



దరఖాస్తులను స్వీకరించి వాటిని ప్రజాపాలన తెలంగాణ గవర్నమెంట్ వెబ్ సైట్లో నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా సంక్షేమంలో సరికొత్త అధ్యాయం సృష్టించేలా మన తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉపాధి ఉద్యోగాల కల్పన, నైపుణ్యాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఆసరా పెన్షన్లలో వృద్ధాప్య, వితంతువు, చేనేత, కల్లుగీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి స్త్రీలకు, ఎయిడ్స్ ,ఫైలేరియా బాధితులకు నెలకు రూ. 2016చొప్పున, అలాగే వికలాంగులకు రూ.4016 చొప్పున మొత్తం 78,540 ఆసరా పెన్షన్ దారులకు రూ. 19.28 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. నారాయణపేట జిల్లాలో మొత్తం 1,40,321 ఆహార భద్రత కార్డు లబ్ధిదారులకు 3,217,992 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. తెలంగాణకు హరితహారంలో భాగంగా 2023 - 24 సంవత్సంలో 9వ విడత హరితహారంలో జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా 15 లక్షల మొక్కలను నాటడం జరిగిందన్నారు. రైతుబంధు పథకం కింద యాసంగి 2023- 24 సంవత్సరానికి గాను రైతులకు వారి ఖాతాలలో రైతుబంధు నిధులు జమ చేయడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 135 జూనియర్ పంచాయతీ కార్యదర్శులను గ్రేడ్ 4 కార్యదర్శులుగా నియమించడం జరిగిందన్నారు. పట్టణ ప్రగతిలో భాగంగా నారాయణపేట పట్టణంలో రూపాయలు 52.72 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే మక్తల్ మున్సిపాలిటీలో 9.71 కోట్లతో, కోస్గి మున్సిపాలిటీలో రూ.14. 60 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు.2019 నారాయణపేట జిల్లా ఏర్పడిన నాటికి జిల్లాలో అటవీ ప్రాంతం 3.621 శాతంగా ఉందని, 2020 నుంచి 2022 వరకు దాదాపు 120.574 లక్షల మొక్కలు నాటడం ద్వారా జిల్లాలో వృక్షశాతం దాదాపుగా 3.0 శాతం పెరిగిందన్నారు. పేద ఆడ పిల్లల పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకుండా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా రూ.1,00116 అందిస్తున్నామని, కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 2023 -24 సంవత్సరంలో జిల్లాలో 31 మంది లబ్ధిదారులకు 31.94 కోట్లను, అదేవిధంగా షాదీ ముబారక్ ద్వారా 2023 - 24 సంవత్సరంలో 374 మంది లబ్ధిదారులకు 3.74 కోట్లు అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రూ 11.78 కోట్లు వెచ్చించి 2023 డిసెంబర్ వరకు మొత్తం 1684 వ్యవసాయ సర్వీసులను విడుదల చేయడం జరిగిందని, జిల్లాలో డొమెస్టిక్ సర్వీస్ లకు 3214 దరఖాస్తులు రాగా 3,097 సేవలు విడుదల చేసినట్లు తెలిపారు. వాణిజ్య సర్వీసులకు మొత్తం 959 దరఖాస్తుల రాగా 885 సేవలను విడుదల చేశామన్నారు. 2023- 24 సంవత్సరంలో ఆయిల్ ఫామ్ తోటల పెంపకం కోసం1,555.83 ఎకరాలలో మొక్కల కోసం రూ. 180.16 లక్షలు, నిర్వహణ ఖర్చులకు రూ.65. 34 లక్షలు 412 మంది రైతులకు లబ్ధి చేకూర్చబడిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, అదనపు జిల్లా కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ వనజ, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి, ఆర్డీవో రామచంద్రనాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

### డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో రాజ్యాంగ విలువను రక్షించుకుందామని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు ఉందని , కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, తెలంగాణలోని గత ప్రభుత్వం రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తూ అప్రజాస్వామిక పాలన చేశారని ఆయన ఆరోపించారు . రాజ్యాంగం అందరికి సమాన హక్కులు కల్పించిందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, సీనియర్ నాయకులు రంగారావు, ఖాజామహేక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, అధికార ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, జహీర్ అక్తర్, డీసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు అరవింద్ రెడ్డి, ఎన్పీ వెంకటేశ్, రాఘవేందర్ రాజు, రాజేందర్ రెడ్డి వసంత, బెక్కరి అనిత, సిరాజ్ ఖాద్రీ, సాయిబాబా, కంచిమి లక్ష్మణ్, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్అలీ, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతకు చేర్యాల పోలీసుల వినూత్న విన్నపం"

**చేర్యాల జనవరి 26 (జనం సాక్షి) :**
రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా నిబంధనలు పాటించని వాహన దారులకు చేర్యాల పోలీసులు వినూత్న రీతిలో విన్నవించారు. శుక్రవారం చేర్యాల ఎస్సై దామోదర్ ఆధ్వర్యంలో రహదారిపై వాహన తనిఖీలు చేస్తూ హెల్మెట్ ధరించకుండా ద్విచక్రవాహనంపై వెళ్తున్నవారికి పువ్వు ఇచ్చారు. మీ కోసం మీ ఇంటి కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీతను సన్మానించిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. వేడుకలలో భాగంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత దామరగిద్ద మండలానికి చెందిన దాసరి కొండప్ప ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జడ్పీ చైర్ పర్సన్ వనజ, అదనపు జిల్లా కలెక్టర్ మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్, ఎస్పీ యోగేష్ గౌతమ్, నారాయణపేట శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డులలో నారాయణపేట జిల్లా వాసికి అవార్డు దక్కడం మనందరికీ ఎంతో గర్వకారణమని ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాగా సన్మానం పొందిన దాసరి కొండప్ప తన బుర్రవీణ వాయిద్యంతో గానం చేసి, బలగం సినిమాలోని అయ్యో శివుడా ఏమాయే అనే పాటను పాడి అందరినీ ఆకట్టుకున్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డులను అందించిన జిల్లా కలెక్టర్

**రాయికోడ్ జనం సాక్షి:**
సంగారెడ్డి జిల్లాలోని పలు గ్రామాలను ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా గ్రామాల సర్పంచులకు, కార్యదర్శులకు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా పంచాయతీరాజ్ అధికారి సురేష్ మోహన్, డిఎల్‌పిఓ రఘు రావు చేతుల మీదుగా అవార్డులను, ఐఎస్ఓ ప్రశంస పత్రాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాయికోడ్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామం ఉత్తమ పంచాయతీగా ఎంపికవగా గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షుడు సంగమేశ్వర పటేల్, ఉప సర్పంచ్ దుర్గయ్య. గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు అవార్డును, ప్రశంసపత్రాన్ని అందుకున్నారు.



## బాల్యం నుండే విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలి

### మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కాలేజీ మైదానంలో శుక్రవారం నిర్వహించిన ప్రీమియర్ కప్ క్రికెట్ మ్యాచ్ లను శుక్రవారం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం సరదాగా వారితో కలిసి క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వారి భవిష్యత్తు గురించి ఆలోచించకుండా, సామజిక మాద్యమాలపై దృష్టి సాధిస్తున్నారని, చదువుకునే వయసులో సెల్ ఫోన్ లకి దూరం ఉండాలని కోరారు. బాల్యం నుండే విద్యతోపాటు క్రీడలపై ఆసక్తి చూపాలని, క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బాలు ముదిరాజు, ఇమ్రాన్, నయీమ్, క్రాంతికుమార్, మన్సూర్ అలీ, వీరేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




## అధికారులు ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 26 (జనం సాక్షి):**
జిల్లా అధికారులు, ఉద్యోగులు అంకితభావంతో పనిచేసి జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పిలుపు నిచ్చారు. శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత కలెక్టరేట్ సముదాయంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరేలా నిబద్ధతతో కృషి చేయాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్,చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా అధికారులు, ఉద్యోగులు ,పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి లబ్దిదారునికి అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి బ్యూరో జనవరి 26 జనం సాక్షి**
ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యంగా ప్రభుత్వం, సిబ్బంది శ్రమిస్తోందని.. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో అర్హులైన వారందరికీ పథకాల లబ్ది చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలను వనపర్తి జిల్లా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగించారు. దేశం కోసం అసువులు బాసిన స్వాతంత్ర్య సమరయోధులకు జోహార్లు అర్పిస్తూ జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, అదనపు కలెక్టర్ ఎల్బీ సంచిత్ గంగ్వార్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కొడుకుతో కలిసి క్రికెట్ మ్యాచ్ ఆడిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ జనవరి 26 (జనం సాక్షి)**
క్రికెట్ బ్యాట్ పట్టి గ్రౌండ్‌లో అద్భుత ఇన్నింగ్స్ ఆడిన ఆటగాడు కొన్నేళ్ల తర్వాత రాజకీయ చదరంగంలో ఎదురొడ్డి నిలిచి ప్రజల మనసులు గెలుచుకుని, చివరకు ఎమ్మెల్యేగా గెలిచి పదవికే వన్నె తీసుకువస్తున్నాడు. ఆయనే మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దాదాపు ఏళ్ల తర్వాత తాను క్రికెట్ ఆడిన సహచరులతో కలిసి గ్రౌండ్‌లో బ్యాట్ పట్టుకొని మరోసారి మెరిశారు. అయితే ఈసారి తన కుమారుడు వాకిటి అచ్యుత్ రామ్ తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించడం విశేషం. ఎమ్మెల్యేగా గెలిచి... దాదాపుగా ముప్పై ఏళ్ల క్రితం ఆడిన కంట్రీ క్లబ్ ప్లేయర్లతో కుమారుడు అచ్యుత్ రామ్‌తో కలిసి క్రికెట్ ఆడటం అనిర్వచనీయమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కంట్రీ క్లబ్ ఆధ్వర్యంలో పాత తరం ఆటగాళ్ళు అందరూ కలిసి రెండు జట్లుగా విడిపోయి ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడారు. ఈ సందర్భంగా తండ్రి, కుమారులు క్రికెట్ బ్యాటింగ్‌లో అలరించారు. ఇలాంటి మ్యాచులు తరచూ జరగాలని ఆకాంక్షించారు. కంట్రీ క్లబ్ జనరల్ సెక్రటరీ లక్ష్మీనారాయణ, ప్లేయర్స్ డాక్టర్ బాలనర్సయ్య, బాల్చేడ్ మల్లికార్జున్, శివాజీ, రంజాన్, నిజాం, వలీ, యాది, శ్రీకాంత్, శివానంద్, మామిళ్ల వేంకటేశ్, అశోక్, ఆదర్శ వెంకటేష్, ఇతర ప్లేయర్స్ తదితరులు పాల్గొన్నారు.



## నిలువరాలను సందర్శించిన పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**క్రిష్ణ జనవరి 26 (జనం సాక్షి)**
మండలం ముడుమాల్ గ్రామంలో నిలువురాల చరిత్ర గురించి మన తెలంగాణ రాష్ట్రంలో భారతదేశంలోని ప్రపంచ దేశాలు తెలంగాణ రాష్ట్ర వైపు తొంగి చూసే విధంగా ప్రపంచన అద్భుత పరిచే నిలువురాల చరిత్రను చూడాలని వినాలని తనివి తీర కోరుకుంటున్నారు. నిలువురాల గురించి తెలుసుకోవడానికి నారాయణపేట జిల్లా కలెక్టర్ వచ్చి సందర్శించారు. తెలంగాణ జనం అలాంటి చరిత్రలో తెలుసుకోవడానికి ఈనాడు అనేక మంది శాస్త్రవేత్తలు మేధావులు అనేకమంది నాయకులు ఎంతో తమ శక్తుల మేరకు కృషి చేస్తున్న తరాణంలో ప్రపంచాన్ని అబ్రపరిచే నిలువురాల చరిత్రను పుట్టాలను వెలికి తీసింది. ఈ ముడుమాల్ నిలువురాలు. అని అన్నారు. దీని వల్ల ముడుమాల్ గ్రామానికి కూడా మంచి పేరు తెచ్చుకుంది అని చెప్పారు.

## సిమ్యులేటర్ మిషన్ ప్రారంభించిన ఆర్టీవో విరాస్వామి

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)
జిల్లా కేంద్రంలో శ్రీ సాయి లక్ష్మి మోటార్ డ్రైవింగ్ స్కూల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సిమ్యులేటర్ మిషన్ శుక్రవారం ఆర్టీవో వీరస్వామి ప్రారంభించారు.శ్రీ సాయి లక్ష్మి మోటార్ డ్రైవింగ్ స్కూల్ ప్రొప్రైటర్ ఉదయ్ కిరణ్ శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం ఆర్టీవో వీరాస్వామి మాట్లాడుతు లైసెన్స్ తీసుకునే కొత్త వారు మొదట ఈ సిమ్యులేటర్ మిషన్‌పై నేర్చుకుని ,లెర్నింగ్ అప్లై చేసుకున్నాక డ్రైవింగ్ స్కూల్ లో చేరి నేర్చుకుంటే పర్ఫెక్ట్ డ్రైవర్ అయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయన్నారు. ఉమ్మడి జిల్లా లోనే మొదటిగా శ్రీ సాయి లక్ష్మి మోటార్ డ్రైవింగ్ స్కూల్ లో నే ఏర్పాటు చేయడం గొప్ప విషయమే,అత్యాధునిక సౌకర్యాలతో డ్రైవింగ్ నేర్పించడం వల్ల ఆర్టీవో కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్స్ కోసం అప్లై చేసుకోవాల్సిన అవసరం లేకుండా డ్రైవింగ్ స్కూల్ వారు ఇచ్చిన సర్టిఫికేట్ పై డైరెక్ట్ లైసెన్స్ ఇచ్చే విధంగా కేంద్రం నిర్ణయాలు



తీసుకుంటుందని అన్నారు.ఈ డ్రైవింగ్ స్కూల్‌ను మేము రికమెండ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. రోడ్లపై జరిగే ప్రమాదాన్ని అరికట్టడానికి ఇలాంటి అత్యాధునిక పరికరాలపై నేర్చుకుని డ్రైవింగ్ చేస్తే త్వరగ నేర్చుకోవడమే కాకుండా మంచి డ్రైవింగ్ కూడా నేర్చుకుంటారు. ప్రమాదాలు కూడా తగ్గే అవకాశముంది.ఇలాంటి వారిని ఇంకామా సహకారం మేము అందిస్తాం అన్నారు.

## ఉత్తమ సేవలకు గాను జిల్లా కలెక్టర్ ఎస్పీ చేతులమీదుగా అవార్డు అందుకున్న ఎస్ఐ గురుస్వామి

**అచ్చంపేట ఆర్సీ జనవరి 26 జనం సాక్షి :**
గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ చేతులమీదుగా ఎస్ఐగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఉప్పునుంతల ఎస్ఐ గురు స్వామికి ప్రశంసా పత్రం అవార్డు అందజేశారు. ఎస్సై గురు స్వామికి ఉత్తమ సేవల అవార్డు రావడం పట్ల ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.



## భారత రాజ్యాంగం ప్రపంచంలోని అన్ని దేశాలకు ఆదర్శం

### అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**అలంపూర్ జనవరి 26(జనం సాక్షి)**
మన రాజ్యాంగం ప్రపంచంలోని అన్ని దేశాలకు ఆదర్శం అని ఎమ్మెల్యే విజేయుడు అన్నారు. శుక్రవారం అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మన దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో గొప్ప మహనీయులు త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి ,స్వతంత్ర సమరయోదంలో బ్రిటీష్ వారి నుండి భారతదేశాన్ని విముక్తి చేసి చివరగా 1947 ఆగస్టు15 వ తేదీన మన భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారు అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత కూడా మనకు సరైన పాలన విధానం, చట్టాలు, న్యాయలు, రాజ్యాంగాలులేవు. మనం ఎలా బ్రతకలో వేటిని అనుసరించాలో ఎవరితో ఎలా మెలగాలో మనకు ఎలాంటి హక్కులు ఉన్నాయో, తెలియజేసే చట్టాలు కానీ, రాజ్యాంగలు కానీ అప్పటికి ఆమోదం జరగలేదు. మనకు స్వాతంత్ర్యం 1947 15 ఆగస్టులో వచ్చినప్పటికీ మనం ఇంకా బ్రిటీష్ వారి పాలనా విధానాన్నే అనుసరిస్తున్నాం అన్నారు. అయితే ఈ రాచరిక బందీపాలనను అరికట్టాలని భావించిన ఎందరో మహానుభావులు రాజ్యాంగ నిర్మాణానికి దిశగా అడుగులు వేశారు. ఈ గొప్ప మేధావులు కలిసి ప్రపంచం నలుమూలల సందర్శించి దేశ విదేశాలు తిరిగి, విదేశాల రాజ్యాంగాలు ,చట్టాలు పరిశీలించి అందులోంచి కొన్ని మంచి అంశాలు పరిగణలోకి మన భారత రాజ్యాంగాన్ని లిఖిత పూర్వకంగా రచించారు. మన భారత రాజ్యాంగం ప్రపంచం లోకెల్లా అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. ఈ రాజ్యాంగాన్ని రచించడంలో డా. బి ఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు అన్నారు. భారత దేశాన్ని సర్వసత్తాక లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య, స్వతంత్ర,సాంఘిక, సంక్షేమ, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, సమానత్వాన్ని, చేకూర్చ దానికి జాతీయా సమైక్యతను, సమగ్రతను



సంరక్షిస్తూ సౌభ్రాతుత్వాన్ని పెంపొందించుటకు వీలుగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారు అని అన్నారు. రాష్ట్ర ప్రజలందరి అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ జిల్లా మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్, ప్రజాప్రతి నిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు..

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలి..

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**జనంసాక్షి ప్రతినిధి, జనవరి 26:** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తంగేడి మైదానం లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్వాతంత్ర సమరయోధులు ఘనంగా సన్మానించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు బహూకరించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు ప్రముఖులకు, విద్యార్థిని, విద్యార్థులకు, మీడియా ప్రతినిధులకు ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నేడు దేశమంతటా ఆనందోత్సవాలతో గణతంత్రదినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులకు అమరవీరులకు, భారత రాజ్యాంగ రూపకర్తలకు జోహార్లు అర్పిస్తున్నాను. దాదాపు రెండు వందల సంవత్సరాల బ్రిటిష్ పాలన అనంతరం 1950లో భారత దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించి, భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య,గణతంత్ర రాజ్యంగా అవతరించింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనల్ని మనం పరిపాలించుకోవడానికి దేశానికి రాజ్యాంగం అవసరమని భావించిన నాటి దార్శనికులు, రూపొందించిన రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి రావడంతో జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా ఎంతో ఘనంగా జరుపుకుంటున్నాం.

ప్రజా సేవకులుగా,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న మన ప్రయాణం ఫలప్రదం కావాలని కోరుకుంటున్నాను. మన సేవాకాలం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. దేశ భక్తుల ఆశయాలు, త్యాగాల స్ఫూర్తితో మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్న ఈ శుభతరుణంలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతి తెలియచేస్తున్నందుకు ఎంతో సంతోషిస్తున్నాను.

**రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం 10లక్షలకు పెంపు :**

పేదలకు మెరుగైన వైద్య సేవల, సదుపాయాలు విషయంలో ఏ వ్యక్తి ప్రాణాలు కోల్పోకూడదని,ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ అనే గొప్ప పథకాన్ని ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా సేవలను మరింత విస్తృత పరిచి 10 లక్షల వరకు ఉచిత వైద్యం పొందేలా తెచ్చిన పథకాన్ని డిసెంబర్ 9వ తేదీన ప్రారంభించుకోవడం జరిగినది. ఇప్పటి వరకు జిల్లా లో ఆరోగ్యశ్రీ 5లక్షల నుండి 10లక్షలకు పెంపు పథకంలో 430 మందికి, 565 రకాల వైద్య సేవలకు గాను 86లక్షల 70 వేల 921 రూపాయాల లబ్ధి చేకూర్చడం జరిగింది.

**మహాలక్ష్మి పథకం:**

ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే రెండు మానవీయ పథకాలను ప్రారంభించుకోవడం చాలా సంతోషం. ప్రజా సంక్షేమంలో ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం ఈ పథకాలు, తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్మలను చేయాలన్న ప్రభుత్వ ఆలోచన. అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించుకున్నాం. ఈ పథకం మహిళలకు ప్రయాణ సౌలభ్యాన్ని కలిగిస్తుంది. ఆర్థిక పురోగతి సాధన లక్ష్యంగా వివిధ పనులకు వెళ్లే వారికి,విద్యార్థులకు,మధ్య తరగతి మహిళలకు,ట్రాన్స్‌జెండర్లకు ఉపయోగపడుతుంది. పైసా ఖర్చులేకుండా మహిళలు ఆర్టీసి బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుండి ఎక్కడికైనా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇప్పుడు ఉచిత బస్సు పథకం ద్వారా విద్యార్థినులకయ్యే ఖర్చు ఆదా అవుతుంది. విద్యార్థినిలకు ఇకపై బస్పాసుతో అవసరం లేకుండా పోయింది. విద్యార్థినులుపాఠశాలల్లో, కళాశాలల్లో, విశ్వ విద్యాలయాల్లో నాణ్యమైన విద్యను అభ్యసించడానికి దూరమైనా వెళ్లి చదువుకోవడానికి అవకాశం ఏర్పడింది. ఈ పథకం మహిళలకు ప్రయాణ ఖర్చులపై డబ్బు ఆదా చేయడంలో సహాయ పడుతుంది. ఉచిత ప్రయాణాన్ని వినియోగించు కోవాలంటే ప్రయాణ సమయంలో మహిళలు ధృవీకరణ కోసం ఆధార్ లేదా ఏదైనా గుర్తింపు కార్డును కండక్టర్ కు చూపించాల్సి ఉంటుంది. డిసెంబర్ 9వ తేదీన మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఇప్పటి వరకు ములుగు జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా 7లక్షల 69 వేల 7మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకోవడం జరిగినది. ఇందుకు గాను ప్రభుత్వం 4కోట్ల 6లక్షల 57వేల 837 రూపాయలను ఖర్చు చేయడం జరిగినది.

**ప్రజావాణి:**

ఈ కార్యక్రమంలో ఎక్కువ సమస్యలు భూ సంబంధమైనవే రావడం ప్రభుత్వం గుర్తించింది. అందుకే ధరణి పోర్టల్ స్థానంలో సమగ్ర భూ సమస్యల పరిష్కారం కోసం భూ మాత పేరుతో పోర్టల్ తెస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామి ఇచ్చింది.

**ప్రజాపాలన కార్యక్రమం :**

ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం ఆరు గ్యారెంటీలు పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టాం. డిసెంబర్ 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు 8 రోజుల పాటు జిల్లాలోని 174 గ్రామ పంచాయతీల్లో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం రెండు గ్రామసభలు నిర్వహించేందుకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు షెడ్యూలు తయారు చేశాం. నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం పంచాయతీల్లోను గ్రామ సభలు నిర్వహించు సమాచారాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియచేసేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాం. ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీలైన మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు మరియు చేయూత పథకాల దరఖాస్తులను ప్రభుత్వం ఉచితంగా అందచేసింది. దరఖాస్తులు పూరించుటలో ప్రజలకు అవగాహన కల్పనకు అంగన్వాడీ, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా అవగాహన కార్యక్రమాలతో పాటు హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశాం. గ్రామసభల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బంది చర్యలు చేపట్టాం. జిల్లాలో మొత్తం 99,364 దరఖాస్తులు రాగా ప్రతి దరఖాస్తుకు ముట్టినట్లు రశీదు ఇచ్చాం. దరఖాస్తులు ప్రభుత్వం నిర్దేశించిన పోర్టల్లో నూరుశాతం అప్లోడ్ చేశాం. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా భద్రపరిచాం. ప్రజాపాలన కార్యక్రమాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎంతో విజయవంతంగా నిర్వహించుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా, పారదర్శకంగా ప్రజా సమస్యలు పరిష్కారానికి చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించడం పట్ల ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ సిబ్బందికి, సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందించిన మీడియా ప్రతినిధులకు ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రతిగ్రామం యూనిట్ల ప్రణాళికలు రూపకల్పనతో ప్రభుత్వం ముందుకెళ్తున్నది. రైతు బాగుంటే ఊరు బావుంటుంది, రైతు చేతిలో నాలుగు రూపాయలు ఉంటేనే ఊరు ఆర్థిక పరిస్థితి బావుంటుంది. రైతును బలోపేతం చేయడం ద్వారా పల్లెలు కళ కళలాడేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యం. మాదకద్రవ్యాల నిర్మూలన విషయంలో అత్యంత కఠిన వైఖరి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. డ్రగ్స్ భూతాన్ని రాష్ట్ర పొలిమేరలు దాటే వరకు తరిమి కొట్టాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరోకు పూర్తిస్థాయి డైరెక్టర్ను నియమించినది.

**సమగ్ర బాలల అభివృద్ధి పథకం :-**

నూతన ప్రభుత్వం ఏర్పాటు కాగానే జిల్లాలోని 92 మిని అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేసి, ప్రభుత్వం మిని అంగన్వాడీ టీచర్లు మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి కల్పించినది. జిల్లాలో బాలికల కొరకు బాలసదనం భవననిర్మాణానికి ప్రభుత్వం ఒక కోటి 35లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగినది. బాలింతలు, శిశువుల సౌకర్యం కోసం జిల్లా ఆసుపత్రిలో 50వేల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన బ్రెస్ట్ ఎక్స్ప్రెషన్ యూనిట్, జిల్లా గౌరవ మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి అనుసూయ సీతక్క గారిచే ప్రారంభించుకోవడం జరిగినది.

**పౌర సరఫరాల శాఖ :**

ఈ ఆర్థిక సంవత్సరంలో వానాకాలం (ఖరీఫ్)కు సంబంధించి జిల్లాలో ఏర్పాటు చేసిన 164 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధర పై ఎలాంటి తరుగు లేకుండా 86 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు 80 కోట్ల 8 లక్షల రూపాయలను చెల్లించడం జరిగినది.

**దేవాదాయ శాఖ:**

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన శ్రీ సమ్మక్క – సారలమ్మ జాతర తెలంగాణ రాష్ట్రంలో అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం 75 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది. సుమారు కోటి 50 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం వున్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో 30కోట్ల రూపాయలను కేటాయించి అన్ని ఏర్పాట్లు చేస్తుంది. వన దేవతలజాతర వనం మధ్యలో జరుపుకొనే జాతరలో ప్లాస్టిక్ మహమ్మారి వల్ల వనానికి, వన్య ప్రాణులకు హాని కల్గొద్దనే తలంపుతో, మేడారం మహా జాతరను ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా జరపాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను నిషేధించినందున ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ క్లాత్, జూట్, పేపర్ సంచులను వాడాలని, ప్లాస్టిక్ రహిత జాతరగా మేడారం మహా జాతరను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నా.

మారుమూల గ్రామాల్లో, నిరుపేదలు అధికంగా నివసిస్తున్న మన జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, రాష్ట్ర పంచాయతి రాజ్ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి, ఉమ్మడి జిల్లా ఇంచార్జి రాష్ట్ర రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల,గృహనిర్మాణ శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి కి, పార్లమెంటు,శాసనమండలి సభ్యులకు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, అధికార యంత్రాంగానికి, పాత్రికేయులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పి శబరిష్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ,ఓఎస్డి అశోక్ కుమార్,అదనపు కలెక్టర్ రెవిన్యూ డి.వేణు గోపాల్,అదనపు ఏఎస్పీ సదానందం, ఆర్డిఓ కే.సత్య పాల్ రెడ్డి,జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం..

- గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి..
- గిరిజన తెగల విద్య,వైద్య రంగాల్లో పెద్దపీట..
- ఆదివాసి జీవన ప్రమాణాలు పెంపు..
- 75 కోట్లతో మేడారం మహా జాతర అభివృద్ధి పనులు..
- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..
- ఐటీడీఏ పిఓ అంకిత్..





**ఏటూరు నాగారం జనవరి26 (జనంసాక్షి):** భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి సకల జనుల శ్రేయస్సు కోసం కృషి చేయడం జరిగిందిని రాజ్యాంగ ఫలాలు గిరిజనులకు అందే విధంగా గిరిజన అభివృద్ధి కోసం ఐటిడిఏ కృషి చేస్తుందని ప్రాజెక్టు అధికారి అంకిత్ ఐఏఎస్ అన్నారు. ఏటూరు నాగారం ఐటిడిఏ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రాజెక్టు అధికారికి స్కాట్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి, పోలీస్ ల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జనరల్ వసంతరావు, ఏవో దామోదర రఘు స్వామి, మేనేజర్ శ్రీనివాస్,ఎస్ఓ రాజకుమార్,డిడి పోచం, ఈఈ హేమలత,జిసిసి డిఎం ప్రతాప్ రెడ్డి, పేసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్,సిఐ మండల రాజు,ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్,వివిధ శాఖల అధికారులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్‌లో అంగరంగ వైభవంగా గణతంత్ర వేడుకలు..

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య..



**వరంగల్ ప్రతి నిధి, జనవరి 26 (జనంసాక్షి):** 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వారం శుక్రవారం ఖిలా వరంగల్లోని కుష్ మహల్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ సందర్భంగా హాలో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీసీపీ రవీందర్ లతో కలిసి ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై పలు శాఖల ద్వారా ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబరీష్ కిషోర ఝా, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సిహెచ్ఎస్ కరీంబాద్ పాఠశాల, జెడ్ ఎం ఎస్ వరంగల్ పాఠశాల, కేజీబీవీ గీసుగొండ, కేజీబీవీ చెన్నైరావుపేట్, టీఎస్ ఎంఎస్ వంచనగిరి గీసుకొండ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి నృత్యాలు పాటలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కూడా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ

- ఘనంగా చిట్యాల ఐలమ్మ విగ్రహావిష్కరణ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**స్టేషన్ ఘన్పూర్ , జనవరి 26 , (జనంసాక్షి) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల(చాకలి)ఐలమ్మఅని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని తాటికొండ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ నూతన విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించా రు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి అక్కె నపెల్లి అంజయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథి గాహాజరైన కడియం శ్రీహరి మాట్లాడుతూ పేదబడుగు బలహీన వర్గాల కోసం వీర వనిత చాకలి ఐలమ్మ చేసి న సేవలు మరువలేనివి అన్నారు. భావితరాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్నిచూస్తే స్ఫూర్తి చెందాలని ఇక్కడ విగ్ర హం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. దొరల పాలనకు వ్యతిరేకంగా,దొరలను ఎదిరించిపోరాడిన తెలంగాణయోధురాలు చాకలిఐలమ్మ అని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత హైదరాబా ద్ సంస్థానం విముక్తి చెందిందని అన్నారు. ఆనాడు అంటరానితనం, కుల వివక్ష ఉండేవని వాటికి వ్యతిరే కంగా పోరాడి దొరలను ఎదిరించి గడగడలాడించిన ఘనత చాకలి ఐలమ్మకు దక్కిందన్నారు. ఆమెస్ఫూర్తి తో ముందుకువెళ్లాలనిఅన్నారు. విప్లవాలగడ్డజనగామ జిల్లా అని,ఈజిల్లాలో ఎందరో పోరాటయోధులు,ఉద్య మకారులు ఉన్నారని అన్నారు. అదేవిధంగా గ్రామంలో రజక సంఘానికి కమ్యూనిటీ హాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మహిళా భవనానికి కూడా త్వరలో మంజూరు చేయడానికి కృషి చేస్తానన్నారు. రైతుల పంట పొలాలకు సాగునీరు అందించాలనే లక్ష్యం తో మల్లన్న గండి కుడి కాల్వ మంజూరు చేయడం జరిగిందని పనులుకూడా జరుగుతున్నాయని,వచ్చే జూన్ వరకు పనులు పూర్తి చేసి వల్లభురాయి చెరువు నింప డంతో పాటు తాటికొండ, కొత్తపెల్లి, మీదికొండ, చాగల్, రాఘవపూర్ గ్రామాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో చాకలి ఐలమ్మ విగ్రహ దాత,వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చల్ల ఉమా సుధీర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ దూ దీపాలనరేందర్ రెడ్డి,ఉపసర్పంచ్ మారపాక రాములు, ఎంపీటీసీలు బెల్లపు వెంకటస్వామి, గన్ను నరసింహు లు, సర్పంచులు బానోత్,రూప్ల నాయక్, ఆనందం, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆశయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవల్లి కృష్ణారెడ్డి, నాయకు లు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న,రాపోలు మధుసూదన్ రెడ్డి, రాంబాబు, యాదగిరి, అజయ్, ఐ లోని సుధాకర్,సానాది రాజు,స్వామినాయక్, భూక్య సంజీవ, సిద్దుల సుదర్శన్, చాడ రాజకుమార్, రేకుల రాజు, ఐలోని రాజు, పోకల నారాయణ, దేశిని సతీష్, గట్టయ్య, పొన్న రాజేష్, రజక సంఘం నాయకులు అక్కెనపల్లి యాదగిరి,అక్కెనపల్లి సత్యం, అక్కనపెల్లి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

### నేరేడుచర్ల మున్సిపాలిటీలో జాతీయ జెండా ఆవిష్కరణ


నేరేడుచర్ల (జనంసాక్షి) :
పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆదిశగా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడు చర్ల మున్సిపల్ కార్యాలయంలో జనవరి 26 సందర్భంగా ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి మహానియువుల చిత్ర పటాలకు పూల దండలు వేసి జాతీయ జెండా ఆవిష్కరించారు. తదుపరి ఉత్తమ ప్రతిభ కనపరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ జగదీశ్వర్ రెడ్డి,డి.యస్.పి. ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సైదులు, ఎంపిడిఓ శంకరయ్య,ప్రజా ప్రతి నిధులు, వార్డు కౌన్సిలర్లు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జానపహాడ్ దర్గా ఉర్సు మహెూత్సవంలో పాల్గొన్న మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి

- గతంలో చేసింది నేనే ఇకపై అభివృద్ధి చేసేది నేనే.. ఉత్తమ్
- సాగర్ కాలువ నుండి త్రాగు నీటిని విడుదల చేస్తాం
- తెలంగాణ ప్రజలు ఇచ్చింది చారిత్రాత్మక తీర్పు
- 10 ఏళ్ల తరువాత స్వేచ్ఛగా జీవిస్తున్న ప్రజలు



పాలకవీడు (జనంసాక్షి):
మండలం కొలువుదీరిన 400 ఏళ్ల నాటి చరిత్ర కలిగిన జానపహాడ్ దర్గా ఉర్సు మహెూత్సవంలో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలు శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. గంధం ఊరేగింపులో పాల్గొని సైదులు బాబాను దర్శనము చేసుకున్నారు. వర్షాలు మంచిగా పడి, రైతులకు పంటలు పండాలి లాభాదాయకంగా ఉండాలని భగవాబుతుడ్ని కోరారు. ఈ సందర్భంగా పాలకవీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్వి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో అయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పని తీరును దుయ్యబట్టారు,10 ఏళ్లలో ప్రజలు బంధీలుగా వున్నారని. వారే చరిత్రత్మక తీర్పుని ఇచ్చారని అన్నారు. రాష్ట్రా ఖజానాను బి ఆర్ ఎస్ పాలకులు కాలి చేసారాని, అన్ని శాఖలను వేలకోట్ల అప్పులో నెట్టేసారని విమర్శించారు.రైతులకు 24గంటల విద్యుత్ అనేది పచ్చి అబద్దామని రికార్డులు చెబుతున్నాయాన్నారు.90వేల కోట్ల అప్పులో విద్యుత్ శాఖ ఉందన్నారు.ప్రజల పై 40 వేల కోట్ల అప్పు భారం నెట్టి పైసలు తినే కార్యక్రమంగా మిషన్ భగీరథను వాడుకున్నారని మండిపడ్డారు.పాలకవీడు మండల రైతులకు గతంలో తాను నిర్మించున లిఫ్ట్ లను పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చెప్పడతామని హామీ ఇచ్చారు.సాగర్ కాలువ నుంచి త్రాగు నేటిని విడుదల చేస్తామన్నారు. ప్రజలు పూర్తి స్వేచ్ఛులో వారు ఇచ్చింది చారిత్ర త్మక తీర్పు అన్నారు. కాళేశ్వరం వంటి భారీ ప్రైజక్టుల పెరూతో బి ఆర్ ఎస్ నాయకుల జేబులు నిండాయని విమర్శించారు. రెండేళ్లలో జానపహాడ్ దర్గాను కోటి రూపాయలతో అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి గోపాల్ నాయక్, జడ్పీటీసీ బుజ్జి మోతిలాల్, ఎంపిటీసీ ఉపేందర్,దర్గా ముజావర్ ఝానీ, మండల కాంగ్రెస్ నాయకులు జితేందర్ రెడ్డి, బెల్లంకొండా నరసింహ రావు, ఆర్థివో వెంకారెడ్డి,ఎమ్మార్వో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు..



## ఎన్.ఎస్.ఎస్ జిల్లా పి.ఓ కి కలెక్టర్ ప్రశంస

ఖమ్మంటౌన్, జనవరి 26 (జనంసాక్షి):
ఖమ్మం జిల్లా ఎన్.ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ,ఎస్ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్.యూనిట్ పి.ఓ గా విశిష్ట సేవలందించిన ఎన్.శ్రీనివాసరావు ని గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం నాడు కలెక్టర్ వి.పి.గౌతం ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.జాకిరుల్లా, అధ్యాపకులు తదితరులు అభినందించారు.

# భారత రాజ్యాంగం నిర్మాణంలో న్యాయవాదుల పాత్ర కీలకం

### ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి..



ఇల్లందు జనవరి 26 (జనంసాక్షి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో ఈ శుక్రవారం నాడు ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ యొక్క కార్యక్రమానికి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై సమావేశాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ ఈరోజు మనమందరం 75వ గణతంత్ర దినోత్సవాన్ని గర్వంగా ఉందని. భారత రాజ్యాంగాన్ని అమలు చేయడంలో ముఖ్య పాత్ర పోషించిన గొప్ప వ్యక్తుల్లో న్యాయవాదుల పాత్ర చాలా కీలకం అని మన భారత రాజ్యాంగం ఇతర దేశాల నుంచి ఎడాప్ట్ చేసుకొని అతిపెద్ద రాజ్యాంగంగా ఆవిష్కరించబడిందని. ఈ రాజ్యాంగం దేశాన్ని సరైన దిశలో తీసుకెళ్లడానికి మరియు తమ హక్కులను స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి ఉపయోగపడుతుందని. ఈ సందర్భంగా మనమందరం మన కర్తవ్యాలను నిర్వర్తించి పౌరులందరికీ రాజ్యాంగంపై అవగాహన కల్పించి అందరూ సమానంగా జీవించే హక్కులను అవకాశం కల్పించినప్పుడే రాజ్యాంగానికి విలువ ఉంటుందని ఈ సందర్భంగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి సత్య సత్య ప్రకాష్, ఎగ్జిక్యూటివ్ బాడీ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ దొర, జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తీక్ ,ట్రెజరర్ కాంపెల్లి ఉమామహేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు ఎన్ .మల్లికార్జున్ రావు తుమ్మలపల్లి ప్రభాకర్, దంతాల ఆనంద్ ,సుడిగాలి వెంకట నరసయ్య , ఏజీపీ కలవల సుధాకర్, జూనియర్ న్యాయవాదులు , కోర్టు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు : జిల్లా ఎస్ పి చందన దీప్తి



నల్గొండటౌన్, జనవరి 26 (జనంసాక్షి): 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కుని జిల్లా ప్రజలకు మరియు పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఎందరో త్యాగధనుల ఫలితం, నేడు మన మంతా స్వేచ్ఛా వాయువులను పీలుస్తూ ఈ రోజు 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటు న్నామని,కావునా వారిని ఎప్పుడూ మనం వారి త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు.వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన చట్టం ప్రకారం పారదర్శకతతో ధనిక,పేద తేడా లేకుండా విధులను నిర్వర్తించాలని,అందరినీ సమానంగా చూసి సమన్వయం అందించి ప్రజల్లో పోలీస్ శాఖకు మంచి పేరు సాధించాలని సూచించారు. తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీసు వ్యవస్థ గా మంచి గుర్తింపు ఉంది దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు సాంకేతికతను అలవర్చుకోవాలని తెలిపారు.ప్రతి ఉద్యోగి బాధ్యతతో సక్రమంగా విధులు నిర్వర్తించి ప్రజల ఆదరాభి మానాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ హనుమంతు రావు, యస్.బి డిఎస్పీలు విఠల్ రెడ్డి, సోమ్ నారాయణ్ సింగ్, సైదా,శ్రీదర్ రెడ్డి , లక్ష్మి నారాయణ, శ్రీనివాసులు, సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ డాక్టర్ అవార్డు పొందిన ఎన్ రాముల్ నాయక్

### ఎంఎస్ జనరల్ సర్జన్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్

### జిల్లా కలెక్టర్,ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం , జ్ఞాపిక స్వీకరణ



దేవరకొండ, జనవరి 26 జనంసాక్షి :
దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరరిడెంట్ ఎన్ రాములు నాయక్ ఎంఎస్,జనరల్ సర్జన్ లాప్రోస్కోపిక్ సర్జన్ జిల్లా ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, ఎస్పీ చందన దీప్తి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు.విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, పవిత్రమైన వైద్య వృత్తినే దైవంగా భావిస్తూ,ఉత్తమ సేవలు అందించినందుకు గాను డాక్టర్ రాముల్ నాయక్ కు ప్రశంసపత్రంతోపాటు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రాముల్ నాయక్ మాట్లాడుతూ ఈ అవార్డు పొందటం సంతోషంగా ఉందని, ఈ అవార్డు స్ఫూర్తితో పేదలకు మరింత నాణ్యమైన వైద్య సేవలను అందిస్తానన్నారు. వైద్యవృత్తికి తన వంతు సహాయం చేయాలనే దృఢ సంకల్పంతో వెనుకబడిన గిరిజన ప్రాంతమైన దేవరకొండకు తను వైద్య సేవలతో పాటు సలహాలు, సూచనలు అందజేస్తున్నట్లు జనం సాక్షితో తెలిపారు.

# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



ఖమ్మంజిల్లా బ్యూరో, జనవరి26(జనంసాక్షి) :
భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ప్రగతిపై ఆయన సందేశం ఇచ్చారు. పాఠశాలల విద్యార్థులచే చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ శాఖలలో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధులు, వనజీవి రామయ్యలను కలెక్టర్ ఈ సందర్భంగా సన్మానించారు. అభివృద్ధి పథకాల అమలుపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ శాఖలచే శకటాల ప్రదర్శనను ఆహుతులు ఆసక్తిగా తిలకించారు. ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ, వ్యవసాయ శాఖ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, విద్యా శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, అటవీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, నీటిపారుదల, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ గురుకులాలు, పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ లు తమ శాఖల కార్యకలాపాలను ప్రదర్శిస్తూ స్టాళ్లు ఏర్పాటుచేయగా, కలెక్టర్, అతిధులు సందర్శించారు.గణతంత్ర వేడుకల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ఎస్. జగ్జీవన్ కుమార్, న్యాయమూర్తులు, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, శిక్షణా ఐపీఎస్ మౌనిక, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**నూతన కలెక్టరేట్ ఆవరణలో..**

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నూతన కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత భారత దేశ పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి భారత ప్రభుత్వానికి రాజ్యాంగం లేనందున 1935 భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగిందని అన్నారు. కొత్తగా దేశ రాజ్యాంగాన్ని రూపొందించుటకు 1947 ఆగస్టు 28న డా. బాబా సాహెబ్ అంబెద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేసి అతి పెద్ద రాజ్యాంగాన్ని లిఖించుకున్నామన్నారు. బ్రిటిష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దు చేస్తూ, జనవరి 26, 1950 నుండి నూతన రాజ్యాంగం అమలులోకి తెచ్చుకున్నామన్నారు.నాటినుండి భారత దేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిందని, ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛను, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని పూర్తి స్థాయిలో హక్కుగా పొందారని గుర్తు చేశారు. అర్హులు ప్రభుత్వ పథకాల లబ్ది పొందేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ప్రెస్ క్లబ్ లో జెండాను ఆవిష్కరించిన హరీష్ గుప్త
- పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



అశ్వారావుపేట, జనవరి 26( జనంసాక్షి) :
అశ్వరావుపేట మండల వ్యాప్తంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా అశ్వరావుపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హరీష్ గుప్తా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని జెండా వందన కార్యక్రమంలో పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. వివిధ పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు, యువకులు పాల్గొన్నారు.అనంతరం మిఠాయిలు పంచారు. మామిడి సత్య సత్య ప్రకాష్, ఎగ్జిక్యూటివ్ బాడీ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ దొర, జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తీక్ ,ట్రెజరర్ కాంపెల్లి ఉమామహేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు ఎన్ .మల్లికార్జున్ రావు తుమ్మలపల్లి ప్రభాకర్, దంతాల ఆనంద్ ,సుడిగాలి వెంకట నరసయ్య , ఏజీపీ కలవల సుధాకర్, జూనియర్ న్యాయవాదులు , కోర్టు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

### ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

## ఘనంగా గణతంత్ర వేడుకలు

### ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ ప్రదీప్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ చందన



రామన్నపేట, జనవరి 26 (జనంసాక్షి) :
ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రదీప్,ఎస్ చందన అనంతరం జరిగిన సభలో పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కుల్ని పీటికలో ఇచ్చిన ఆదేశిక సూత్రాలు ప్రతి ఒక్కరూ పాటించాలి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని వారు అన్నారు.ముందుగా పోలీసు గౌరవ వందనం స్వీకరించి జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు యాపాల కృష్ణారెడ్డి, కంపాటి యాదగిరి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి శోభన్ బాబు, హనుమంతు గౌడ్ జే ప్రభాకర్, దుశర్ల నరేంద్రావు, కెమ రామదాసు, ఎండి మజీద్, డేవిడ్, పి జగతయ్య, మామిడి వెంకటరెడ్డి, శ్రీశైలం, లింగయ్య, బాలరాజు, వెంకటేశం, దినేష్, స్వామి, డి సత్తయ్య, కోర్టు సూపరిండెంట్లు గంగా భవాని, శివరాజు, మన్నన్ ఖాన్, మధులిక, సాయి, కోర్టు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుభాని ఉర్సు ఉత్సవాల్లో పోటెత్తిన భక్తులు

### పవిత్ర గంధాన్ని ఊరేగింపుగా దర్గ వద్దకు చేర్చిన నిర్వాకులు



పెన్ పహాడ్ జనవరి 26 (జనంసాక్షి) :
మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో మహబూబా దర్గాఉర్సు ఉత్సవాలకు రెండో రోజు పవిత్ర గంధాన్ని అందుకోవడం కోసం విచ్చేసిన భక్తుల రాకతో పోటెత్తింది గురువారం రాత్రి పాలకీడు మండలం జాన్ పహాడ్ దర్గా నుండి మహబూబా సుభాని దర్గా నిర్వాహకులు గోపగాని చిన్న వెంకటేశం, గోపగాని సందీప్ ఇంటికి చేరుకోగా శుక్రవారం ఈ గంధాన్ని గ్రామంలో భాజ భజంత్రీలతో,మేళాతాళాల మధ్య పురవీధుల గుండా ఊరేగింపుగా బయలుదేరి దర్గా వద్దకు చేరుకోగా ఈ గంధాన్ని అందుకోవడానికి భక్తులు పోటీపడి ఒకరిని ఒకరు తోచుకుంటూ పవిత్ర గంధాన్ని అందుకున్నారు గ్రామంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి సమీప మండలాల నుండి విచ్చేసిన భక్తుల రాకతో దర్గా వద్ద సందడి నెలకొన్నది దర్గా వద్ద ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు వారి మొక్కల్లో భాగంగా మొక్కులను చెల్లించుకున్నారు అనంతరం విందులు ఆరగించారు తినుబండారాల షాపుల వద్ద భక్తులు తినుబండారాలను కొనుగోలు చేశారు దర్గా సమీపంలో కొలువైయున్న నాగదేవత వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక కాంగ్రెస్ నాయకులు దొంగలు సైదులు గంధాన్ని ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మూజావారి షేక్ సైదా, నిర్వాహకులు గోపగాని హుస్సేన్, గొపగాని గురవయ్య, గోపగాని సైదులు,గోపగాని లక్ష్మీనారాయణ, గోపగాని సందీప్, కాంగ్రెస్ నాయకులు పిన్నని సందీప్, పెదపోలు సునీల్ తదితరులు పాల్గొన్నారు...



# బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



బూర్గంపహాడ్ జనవరి 26 (జనంసాక్షి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరై టోర్నమెంట్ ను ప్రారంభించారు. ప్రతిఏటా సారపాక ప్రధాన సెంటర్ ఆర్చి ప్రక్కన ఉన్న బ్రిలియంట్ స్కూల్ ఏరియాలో అవుట్ డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లు నిర్వహిస్తుండగా, ఈ ఏడాది కూడా అవుట్ డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అవుట్ డోర్ ఆటల్లో బ్యాడ్మింటన్ ఆట తనకు చిన్ననాటి నుండి ఎంతో ఇష్టమని, తాను కూడా ఖాళీ సమయంలో ఈ ఆటను ఆడుతూ ఉండేవాడినని, ఇప్పుడు కూడా ఖాళీ దొరికినప్పుడు అప్పుడప్పుడు ఈ ఆటను ఆడుతూ ఉంటానని తెలియజేశారు. బ్యాడ్మింటన్ ఆట వల్ల శరీరానికి మంచి శక్తిని చేకూర్చడం జరుగుతుందని, మానసిక ఉల్లాసం కలుగుతుందని, యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఇలాంటి బ్యాడ్మింటన్ టోర్నమెంట్లలో ఆసక్తి చూపాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం బ్యాడ్మింటన్ ఆడి ఆటగాళ్లలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో సారపాక మిత్రపక్ష నాయకులు, సారపాక బ్యాడ్మింటన్ అసోసియేషన్ టీం సభ్యులు పాల్గొన్నారు.



## పగలు సీఈఓ.. రాత్రి పూట క్యాబ్ డ్రైవర్!

### ఓలా క్యాబ్స్ కొత్త సీఈఓ హేమంత్ భక్షి, వ్యవస్థాపకుడు భవీశ్ అగర్వాల్

వినియోగదారుల అభిరుచులు మారుతూ ఉంటాయి. వారి ఇష్టాయిష్టాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రచిస్తేనే ఏ వ్యాపారమైనా హిట్టయ్యేది. అందుకే వ్యాపారంలో ఉన్న వారు ఎప్పటికప్పుడు కస్టమర్ల నాడి తెలుసుకునే ప్రయత్నం చేస్తుంటారు. ఇలా కస్టమర్ల అవసరాలను అర్థం చేసుకునేందుకు ఏకంగా క్యాబ్ డ్రైవర్ అవతారం ఎత్తారు ఓలా క్యాబ్స్ కొత్త సీఈఓ హేమంత్ భక్షి. ఈ విషయాన్ని తాజాగా ఆయనే బయటపెట్టారు. ఓలా క్యాబ్స్‌కు కొత్త సీఈఓగా హేమంత్ భక్షిని మాతృ సంస్థ ఏఎన్ఐ టెక్నాలజీస్ నియమించింది. తాజాగా ఈ విషయాన్ని వెల్లడించింది. గతంలో ఆయన యూనిలీవర్ ఇండోనేసియా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా వ్యవహరించారు. ఇన్నాళ్లు ఆ పదవిలో కొనసాగిన ఓలా సహ వ్యవస్థాపకుడు భవీశ్ అగర్వాల్ ఆ బాధ్యతల నుంచి వైదొలిగారు. ఐఐఎం- అహ్మదాబాద్, ఐఐటీ - బాంబే పూర్వ విద్యార్థి అయిన హేమంత్ భక్షి నాలుగు నెలల కిందట ఓలాలో చేరారు. ఓలా త్రైమాసిక ఫలితాల వెల్లడి సందర్భంగా గురువారం భక్షి మాట్లాడుతూ.. క్యాబ్ డ్రైవర్‌గానూ అవతారం ఎత్తిన విషయాన్ని వెల్లడించారు. వినియోగదారుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వారాంతాల్లో బెంగళూరు వీధుల్లో రాత్రి పూట క్యాబ్ నడిపానని చెప్పారు. అనుభవపూర్వకంగా తెలుసుకోవడానికి మించి ఏదీ ఉండదని, అందుకే మూన్‌లైటింగ్ చేశానని చెప్పుకొచ్చారు. గతంలో ఉబర్ సీఈఓ దారా ఖోస్రోషాహి సైతం ఇలానే కొన్ని నెలల పాటు ఉబర్ డ్రైవర్‌గా, డెలివరీ ఏజెంట్‌గా వ్యవహరించారని ఓ సందర్భంలో చెప్పారు.

# ఆరోసారి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న సీతారామన్..

## మొరార్జీ దేశాయ్ తర్వాత ఈమే!

**దిల్లీ జనం సాక్షి:**
భారత మాజీ ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ తర్వాత వరుసగా ఆరు బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు నెలకొల్పనున్నారు. ఇప్పటికే ఐదు పూర్తిస్థాయి బడ్జెట్‌లు సమర్పించిన ఆమె.. ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇంతకుముందు వరుసగా ఐదు కేంద్ర బడ్జెట్లు ప్రవేశపెట్టిన అరుణ్‌జైట్లీ, పి.చిదంబరం, యశ్వంత్‌సిన్హా, మన్మోహన్‌సింగ్‌ను ఆమె అధిగమించనున్నారు. 1959-64 మధ్య మొరార్జీ ఐదు పూర్తిస్థాయి, ఒక మధ్యంతర బడ్జెట్‌ను సమర్పించారు. ఏప్రిల్-మేలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈసారి ఓటాన్ అకౌంట్‌ను ప్రవేశపెట్టనుంది. తద్వారా కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చేవరకు నిధులను వెచ్చించడానికి సర్కార్‌కు వెసులుబాటు ఉంటుంది. ఎన్నికల నేపథ్యంలో బడ్జెట్‌లో విధానపరమైన ప్రకటనలేమీ ఉండకపోవచ్చునని అంచనా వేస్తున్నారు. ఈవిషయాన్ని సీతారామన్ గతనెల ఓ సందర్భంలో స్పష్టంచేశారు. ఓటాన్ అకౌంట్‌కు ఆమోదం లభిస్తే.. ఏప్రిల్-జులై



కాలానికి కావాల్సిన నిధులను ప్రో-రేటా ప్రాతిపదికన 'భారత సంఘటిత నిధి' నుంచి ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వానికి అధికారం లభిస్తుంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరాక 2024-25కు గానూ జూన్‌లో తుది బడ్జెట్‌ను తీసుకొస్తారు. 2014లో మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అరుణ్ జైట్లీ కేంద్ర ఆర్థికమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2014-15 నుంచి 2018-19 మధ్య వరుసగా ఐదు బడ్జెట్లు ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి నెల చివరిరోజున బడ్జెట్‌ను తీసుకొచ్చే బ్రిటిష్ కాలం నాటి సంప్రదాయానికి స్వస్తి పలికి ఒకటో తారీఖుకు మార్చిన ఘనత జైట్లీదే. ఆయన అనారోగ్యానికి గురవటంతో.. పీయూష్ గోయల్ ఆర్థికమంత్రి బాధ్యతలు తీసుకొని 2019-20 మధ్యంతర బడ్జెట్‌ను పార్లమెంట్ ముందుంచారు. వేతన జీవుల స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని రూ.10 వేల నుంచి రూ.50 వేలకు పెంచారు. వార్షికాదాయం రూ.5 లక్షలు మించనివారికి ట్యాక్స్ రిబేట్‌ను రూ.2,500 నుంచి రూ.12,500 చేశారు. 2019లో రెండోసారి మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీతారామన్‌కు ఆర్థిక శాఖ బాధ్యతలు అప్పగించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తర్వాత బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండో మహిళగా గుర్తింపు పొందారు. ఎప్పటిలా సూట్‌కేసులో కాకుండా రాజముద్ర ఉన్న ఎరుపు రంగు వస్త్రంలో బడ్జెట్ ప్రతులను తీసుకొచ్చే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. కొవిడ్ సంక్షోభ సమయంలో పేద వర్గాల కోసం అనేక ఉపశమన పథకాలను ప్రవేశపెట్టారు. ఆమె హయాంలో అత్యంత వేగవంతమైన వృద్ధి నమోదు చేస్తున్న దేశంగా భారత్ కొనసాగుతోంది.

### ఎన్‌పీఎస్ మరింత ఆకర్షణీయంగా..బడ్జెట్‌లో ప్రకటన?

మొరార్జీ దేశాయ్ అత్యధికంగా పదిసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి ఆర్థికశాఖ మంత్రి ఆర్.కె.షణ్ముగం చెట్టి తొలి బడ్జెట్‌ను పార్లమెంట్ ముందుకుతీసుకొచ్చారు.

# ఆ మూడు సంక్షోభాలు జల రవాణాకు ముప్పు



**ఐరాస వాణిజ్య విభాగం**
ప్రపంచ వాణిజ్యాన్ని మూడు ప్రధాన సమస్యలు ఇబ్బంది పెడుతున్నాయని ఐరాస కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ (యూఎన్‌సీటీఏడీ) పేర్కొంది. ఆ సంస్థకు చెందిన లాజిస్టిక్స్ విభాగాధిపతి జాన్ హాఫ్‌మన్ మాట్లాడుతూ ఎర్ర సముద్రంలో దాడులు, ఉక్రెయిన్ యుద్ధం, పనామా కాల్వలో నీటి మట్టం తగ్గడం వాణిజ్యానికి సమస్యలుగా మారాయని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా సరకు రవాణా 80 శాతం నౌకల ద్వారానే జరుగుతుందన్నారు. నవంబర్‌లో యెమెన్ భూభాగం నుంచి నౌకలపై దాడులు మొదలయ్యాక షిప్పింగ్, ఇంధనం, ఆహార ధరలు ప్రభావితం అయ్యాయని చెప్పారు. ఫలితంగా ప్రపంచంలోని దిగ్గజ షిప్పింగ్ కంపెనీలు సూయజ్ కాల్వ మార్గాన్ని వాడటం తాత్కాలికంగా నిలిపివేశాయన్నారు. అంతర్జాతీయ వర్తకంలో 12-15 శాతం ఈ మార్గంలోనే జరుగుతుందని.. గత రెండు నెలల్లో అది 42 శాతం తగ్గిపోయిందన్నారు. ప్రపంచంలోని ఇతర వాణిజ్య మార్గాల్లో సమస్యలు తలెత్తిన సమయంలోనే హౌతీల దాడులు మొదలయ్యాయని హాఫ్‌మన్ వివరించారు. దాదాపు రెండేళ్ల నుంచి జరుగుతున్న రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయ చమురు, ఆహార ధాన్యాల ఎగుమతి మార్గాల్లో భారీ మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు. ఇవి షిప్పింగ్ కంపెనీల సమస్యలను రెట్టింపు చేసినట్లు వెల్లడించారు. మరోవైపు కరవు కారణంగా పనామా కాల్వలో నీటి మట్టం గత కొన్నేళ్లలో ఎన్నడూ లేనంతగా తగ్గిందని చెప్పారు. గతేడాది డిసెంబర్‌తో పోల్చుకుంటే నౌకల ట్రాఫిక్ ఈ మార్గంలో 36 శాతం తగ్గిందని.. ఇక గత రెండేళ్లతో పోల్చుకుంటే ఇది 62 శాతం వరకు పడిపోయిందని తెలిపారు. ముఖ్యంగా ఐరోపా నుంచి వచ్చే ధాన్యం, ఇతర కీలక వస్తువుల రవాణాకు ఎర్ర సముద్రంలో ఉద్రిక్తతలు ఇబ్బందికరంగా మారాయని హాఫ్‌మన్ వెల్లడించారు. 300 కంటైనర్ నౌకలు..సూయజ్ కాల్వ మార్గానికి ప్రత్యామ్నాయాన్ని ఎంచుకొన్నా యని చెప్పారు. ప్రపంచంలోని మొత్తం కంటైనర్లలో ఇవి 20 శాతానికి సమానమని పేర్కొన్నారు. ఇక డిసెంబర్ నుంచి షిప్పింగ్ ధరల స్పాట్ రేట్లు షాంఘైలో 122, ఐరోపాలో 256 శాతం పెరిగినట్లు తెలిపారు.



## ఎండీవర్‌తో భారత్‌లోకి ఫోర్డ్ రీఎంట్రీ..!

**చైన్నై జనం సాక్షి:**
అమెరికన్ ఆటోమొబైల్ సంస్థ ఫోర్డ్ మోటార్ భారత్‌లో వాహనాల తయారీని తిరిగి ప్రారంభించనున్నట్లు సమాచారం. ఈ మేరకు పలు జాతీయ వార్తా సంస్థలు కథనాలను ప్రచురించాయి. కంపెనీ రెండేళ్ల క్రితం భారత్‌లో ఉత్పత్తిని నిలిపివేసింది. అనంతరం చెన్నై సమీపంలోని మారైమలై నగర్‌లో ఉన్న ప్లాంట్‌ను విక్రయించేందుకు పలు సంస్థలతో చర్చలు జరిపింది. తాజాగా ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు సమాచారం. ప్లాంట్‌ను అమ్మేకంటే.. అందులో ఉత్పత్తిని పునః ప్రారంభించడం మేలని కంపెనీ వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో ఎస్‌యూవీ కార్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. రీఎంట్రీలో భాగంగా ఫోర్డ్ ప్రీమియం ఎస్‌యూవీ మోడల్ ఎండీవర్‌ను తిరిగి మార్కెట్లోకి విడుదల చేయాలని కంపెనీ భావిస్తోందట. గతేడాది అంతర్జాతీయ మార్కెట్ కోసం చెన్నై ప్లాంట్‌లో ఎలక్ట్రిక్ వాహనాలను ఉత్పత్తి చేయాలన్న ప్రణాళికను కంపెనీ విరమించుకుంది. తాజాగా ఫోర్డ్ సీవోవోగా భారత్‌కు చెందిన కుమార్ గల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. దీంతో కంపెనీ దేశీయంగా పునరాగమనం చేయనున్నట్లు ఊహాగానాలు మొదలయ్యాయి.


# భారత ఈ-కామర్స్‌లో 48% మార్కెట్ వాటాతో ఫ్లిప్‌కార్ట్ ముందంజ!

**దిల్లీ జనం సాక్షి:**
వాల్‌మార్ట్ నేతృత్వంలోని ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ భారత మార్కెట్‌లో 48 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉన్నట్లు అలయన్స్ బెర్న్‌స్టెయిన్ నివేదిక తెలిపింది. మీషో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఈ-కామర్స్ కంపెనీగా నిలిచినట్లు వెల్లడించింది. నివేదిక ప్రకారం.. 2023 ఆర్థిక సంవత్సరంలో వార్షిక ప్రాతిపదికన ఫ్లిప్‌కార్ట్ వినియోగదారుల సంఖ్య 21 శాతం పెరిగింది. మీషో 32 శాతం, అమెజాన్ 13 శాతం వృద్ధిని నమోదు చేశాయి. పోటీ సంస్థలతో పోలిస్తే ఖరీదైన వస్తువులను ఎక్కువగా విక్రయిస్తుండడం వల్లే అమెజాన్ వృద్ధి నెమ్మదించినట్లు పేర్కొంది. "ఫ్లిప్‌కార్ట్‌కు వస్తున్న వ్యాపారంలో దుస్తులు, మొబైల్ విభాగాలదే అధిక వాటా. ఆన్‌లైన్ స్మార్ట్ ఫోన్ విక్రయాల్లో 48 శాతం, ఫ్యాషన్ విభాగంలో 60 శాతం మార్కెట్ వాటా ఈ కంపెనీదే. సున్నా కమీషన్, టైర్-2 సహా చిన్న పట్టణాలపై దృష్టి సారించడమే మీషో వృద్ధికి




ప్రధాన కారణం. ఏడాది ప్రాతిపదికన కంపెనీ ఆర్డర్ల సంఖ్య 43 శాతం పెరిగింది. ఆదాయం 54 శాతం పుంజుకుంది. ఒకసారి కొన్నవారిలో 80 శాతం వినియోగదారులు మీషోను తిరిగి ఆశ్రయిస్తు న్నారు. ఈ వేదికపై 80 శాతం విక్రేతలు రిటైల్ వ్యాపారులే. అమ్ముడవుతున్న వస్తువుల్లో 95 శాతం బ్రాండెడ్ కానివే. కంపెనీ 'స్థూల సరకుల విలువ' ఐదు బిలియన్ డాలర్లుగా ఉండొచ్చని అంచనా. దీంట్లో 50 శాతం దుస్తులు, 8-10 శాతం బీపీసీ, 8-10 శాతం హోమ్ అండ్ కిచెన్ విభాగాల నుంచే వస్తోంది" అని బెర్న్‌స్టెయిన్ నివేదిక తెలిపింది.



## వేరు కాపురం కోసం భార్య ఒత్తిడి చేయకూడదు: హైకోర్టు

**రాంచీ జనం సాక్షి:**
భర్త కుటుంబంలో భార్య అంతర్భాగమవ్వాలని.. ఆమె వేరు కాపురం కోసం ఒత్తిడి చేయడం సరికాదని ఓ కేసులో తీర్పిస్తూ ఝూర?ంఢ్ హైకోర్టు వ్యాఖ్యానించింది. 25 పేజీల తీర్పులో న్యాయమూర్తి జస్టిస్ చాంద్.. రుగ్వేదం, యజుర్వేదం, మనుస్మృతిలోని అంశాలను ప్రస్తావించారు. పాశ్చాత్య దేశాల్లో వివాహమవ్వగానే కుమారుడు తన కుటుంబం నుంచి వేరుపడతాడని, భారత్‌లో ఇందుకు విరుద్ధంగా జరుగుతుందని పేర్కొన్నారు. వేరుగా ఉండటానికి బలమైన కారణం ఉంటే తప్ప.. వివాహం కాగానే భర్త కుటుంబంతోనే భార్య ఉండాలంటూ గతంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులోని వివరాలను న్యాయమూర్తి ఉటంకించారు. ఈ కేసులో భార్యకు, మైనర్ కుమారుడికి పోషణ చెల్లించాలంటూ కుటుంబ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులనూ సవరించారు. భార్యకు భరణం రద్దు చేసి కుమారుడికి చెల్లించాల్సిన మొత్తాన్ని రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచారు.

## 'చంద్రయాన్-3.. బాలక్ రామ్'..

# పరేడ్‌లో ఆకట్టుకున్న శకటాలు

**దిల్లీ జనం సాక్షి:**
దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర దినోత్సవాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పరేడ్‌లో పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వ విభాగాలు ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. అంత రిక్ష రంగంలో సరికొత్త చరిత్ర లిఖిస్తూ భారత్ సాధించిన చంద్రయాన్-3 విజయం నుంచి అయోధ్యలో ఇటీవల కొలువైన బాల రామయ్య వరకూ అనేక విశేషాలను వీటిల్లో ప్రదర్శించారు. అవి సందర్శకుల మనసు దోచుకున్నాయి.

### శకటాల విశేషాలివే..

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రదర్శించిన శకటంలో చంద్రయాన్-3, ఆదిత్య ఎల్-1 మిషన్లు ఆకట్టుకున్నాయి. చంద్రుడిపై మన విక్రమ్ ల్యాండర్ దిగుతున్న దృశ్యాలను ఇందులో ప్రదర్శించారు. శకటంపై ఉన్న మహిళా శాస్త్రవేత్తలు జాబిల్లి ఉపరితలంపై ల్యాండర్ దిగిన శివశక్తి పాయింట్‌ను చూపించారు. మణిపుర్ శకటం ప్రత్యేకంగా నిలిచింది. ఈ రాష్ట్రంలో 500 ఏళ్ల చరిత్ర కలిగిన 'ఇమా కెయితల్' మార్కెట్‌ను ప్రదర్శించారు. దీన్ని పూర్తిగా మహిళా విక్రేతలే నడుపుతారు. ప్రపంచంలో మహిళలు నిర్వహిస్తున్న అతిపెద్ద మార్కెట్ ఇదే కావడం విశేషం. ఉత్తరప్రదేశ్ శకటంలో రామ్ లల్లా చిత్రం ఆకట్టుకుంది. అయోధ్యలో నవనిర్మిత భవ్య రామమందిర ప్రారంభోత్సవానికి గుర్తుగా దీన్ని ప్రదర్శించారు. శకటానికి ముందు బాలక్‌రామ్ విల్లు-బాణంతో దర్శనమిచ్చారు. దీంతో పాటు ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాను చాటిచెప్పే 'కలశం', అయోధ్య దీపోత్సవ్, హైస్పీడ్ రైళ్లను ప్రదర్శించారు. కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖ శకటంలో కృత్రిమ మేధ సామర్థ్యాన్ని ప్రదర్శించారు. ఆరోగ్యం, విద్య, సామాజిక సాధికారతకు ఏఐ ఎలా ఉపయోగపడుతోందో తెలిపారు. భారత్ అధ్యక్షతన విజయవంతమైన జీ20 సదస్సును కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ తమ శకటంలో ప్రదర్శించింది. దీనిపై ఏర్పాటు చేసిన 'నమస్తే ముద్ర' ఆకట్టుకుంది. మరికొద్ది రోజుల్లో దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ.. కేంద్ర ఎన్నికల సంఘం ఈ పరేడ్‌లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెప్పింది. ఈవీఎంలో ఓటు వేస్తున్నట్లుగా రూపొందించిన ఈ శకటం ఆకట్టుకుంది. కేంద్ర ప్రజా పనుల విభాగం శకటంలో నూతన పార్లమెంట్ భవనం, నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రాన్ని ప్రదర్శించారు. ఛత్రపతి శివాజీ పట్టాభిషేకం జరిగి 350 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆ థీమ్‌తో మహారాష్ట్ర తమ శకటాన్ని ప్రదర్శించింది.







### తెలుగు రాష్ట్రాల శకటాలు

ఈ పరేడ్‌లో తెలుగు రాష్ట్రాల శకటాలు ఆకట్టుకున్నాయి. అమర వీరులను స్మరించుకునేలా తెలంగాణ శకటాన్ని తీర్చిదిద్దారు. దీనికి 'జయ జయహే తెలంగాణ'గా నామకరణం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ పల్లవితో ప్రజాకవి అందెశ్రీ రాసిన గీతం విశేష ప్రాచుర్యం పొందింది. శకటంలో కుమురం భీం, రాంజీ గోండు, చాకలి ఐలమ్మ వంటి పోరాట యోధుల విగ్రహాలతో పాటు రాష్ట్ర కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యారంగం థీమ్‌తో ఏపీ శకటాన్ని ప్రదర్శించారు.

# ఆకట్టుకున్న 1900 చీరల ప్రదర్శన

**దిల్లీ జనం సాక్షి:**
దేశవ్యాప్తంగా గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. దిల్లీలో జరిగిన పరేడ్‌లో వీక్షకుల కోసం ఏర్పాటుచేసిన సిటింగ్ ఏరియా ఆకట్టుకుంది. ఇక్కడ 1900 చీరలను ప్రదర్శించారు. 'అనంత్ సూత్ర' పేరిట దేశంలోని పలు ప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించేలా ఏర్పాటు చేశారు. వాటిపై ఉన్న క్యూఆర్ కోడ్స్‌ను స్కాన్ చేసి చీరల అల్లిక, ఎంబ్రాయిడరీ గురించి తెలుసుకునే వీలు కల్పించారు. కర్తవ్యపథ్ నుంచి 13 వేల మంది అతిథులు ఈ వేడుకలను వీక్షించారు. వారిలో అంతరిక్ష రంగ శాస్త్రవేత్తలు, సర్పంచులు, ఔత్సాహిక వ్యాపారవేత్తలు తదితరులు ఉన్నారు. వీరగాథ ప్రాజెక్టుకు చెందిన సూపర్ 100 విజేతలు కూడా ఈ ప్రత్యేక అతిథుల్లో ఉన్నారు. వీరగాథ మూడవ అడిషన్ గతేడాది జులై 13 నుంచి సెప్టెంబర్ 30 మధ్య జరిగింది. రికార్డు స్థాయిలో 2.42 లక్షల పాఠశాలలకు చెందిన 1.36 కోట్ల మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. వారంతా వ్యాసాలు, పద్యాలు, డ్రాయింగ్ ద్వారా తమ స్ఫూర్తిదాయక కథనాలను పంచుకున్నారు. 'వందే భారతమ్-నారీ శక్తి' పేరిట 1500 మంది డ్యాన్సర్లు.. తమ ప్రదర్శన ద్వారా భిన్నత్వంలో ఏకత్వం సందేశాన్ని అందించారు. వారు 30 రకాల నృత్యరీతుల్ని ప్రదర్శించారు. వాటిలో కూచిపూడి, కథక్, భరతనాట్యం, మణిపురి, బాలీవుడ్ స్టైల్స్ ఉన్నాయి.



## ముగిసిన నాసా ఇంజెన్యూటీ హెలికాప్టర్ ప్రస్థానం..

అంగారక గ్రహంపైకి తొలిసారి అడుగుపెట్టిన హెలికాప్టర్ 'ఇంజెన్యూటీ' ప్రయాణం ఇక ముగిసింది. ఈ విషయాన్ని అమెరికాకు చెందిన నాసా అధికారికంగా ప్రకటించింది. భూమిపై కాకుండా మరో గ్రహంపై ఎగిరిన తొలి లోహ విహంగంగా ఇది రికార్డు సృష్టించింది. తాజాగా ఆ హెలికాప్టర్‌ను అత్యవసర ల్యాండింగ్ చేస్తుండగా.. దాని రోటార్లు దెబ్బతిన్నాయి. దీనిపై నాసాకు చెందిన బిల్ నెల్సన్ మాట్లాడుతూ.. ఆ బుల్లి ఇంజెన్యూటీ హెలికాప్టర్ అంచనాలకు మించి పనిచేసిందన్నారు. మన సౌర వ్యవస్థలో ఎగరడానికి అవసరమైన మార్గాన్ని సుగమం చేసిందని అభివర్ణించారు. భవిష్యత్తులో ఇతర గ్రహాల్లో మానవులు చేపట్టే ప్రయోగాలకు ఇది ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం ఇంజెన్యూటీ సాధారణ స్థితిలో నిలబడి ఉన్నా.. బ్లేడ్‌లు దెబ్బతిన్నాయన్నారు. దానితోపాటు ఉన్న గ్రౌండ్ వెహికల్ పంపిన ఫొటోల్లో ఇది కనిపించిందని పేర్కొన్నారు. అది ఇక ఎగిరే స్థితిలో లేదని బిల్ వెల్లడించారు. మరోవైపు నాసా స్పందిస్తూ.. అక్కడి పరిస్థితులను విశ్లేషిస్తున్నామని తెలిపింది. ఇంజెన్యూటీని 2021లో నాసా ప్రయోగించింది. పర్సెవరన్స్ అనే రోవర్ గర్భంలో దీనిని ఉంచి అక్కడికి చేర్చింది. భూమితో పోలిస్తే అంగారకుడిపై గురుత్వాకర్షణ శక్తి తక్కువ.. అందుకే ల్యాండింగ్‌తో పాటు, పైకి ఎగరడం కూడా కఠినమైన ప్రక్రియే. దీని ద్వారా అంగారక గ్రహంపై కీలక సమాచారం సేకరించే అవకాశం లభించింది. గతేడాది ఏప్రిల్ నాటికి 50 ప్రయాణాలను పూర్తి చేసింది. భవిష్యత్తులో అంగారకుడిపై ఎగిరే హెలికాప్టర్ల తయారీకి ఇది అందిస్తున్న సమాచారం ఉపయోగపడుతుంది.




## రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్

నుంచి మాత్రం కొందరు కీలక నేతలు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తమిళిసై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ద్వారానే తెలంగాణ సాధించుకున్నామని గవర్నర్ గుర్తుచేశారు. .

## మెట్రో రెండో దశకు సీఎం ఆమోదం

చేశామన్నారు. దీనికి సంబంధించిన ట్రాఫిక్ సర్వేలు, డీపీఆర్‌ల తయారీ శరవేగంగా జరుగుతున్నట్లు చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెట్రో రైలు భవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం హైదరాబాద్ మెట్రో రైలు ప్రగతిని సంస్థ ఎండీ వివరిం చారు. ఫేజ్-2లో చేపట్టబోయే మెట్రో సేవలు రాజధానిలోని అన్ని వర్గాలకు అందుతాయని వెల్లడించారు.

## భాజపా చంకనెక్కేందుకు నితీశ్ వ్యూహం

భారతరత్న ప్రకటించిన దగ్గరినుంచి జేడీయూ, ఆర్జేడీల మధ్య ఉన్న చీలికలు ఒక్కసారిగా బయటపడ్డాయి. ఠాకుర్ జయంతి వేడుకలను రెండు పార్టీలు విడివిడిగా నిర్వహించడమే అందుకు కారణం. ఆ సందర్భంగా నీతీశ్ చేసిన వారసత్వ రాజకీయాల వ్యాఖ్యలకు కౌంటర్‌గా లాలూ కుమార్తె సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. తర్వాత వాటిని తొలగించారు. అటు లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండగా, సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంపై నీతీశ్ అసంతృప్తికి గురయ్యారట.గత కొన్నేళ్లుగా నీతీశ్ 'జంపిం గ్'లు రాజకీయంగా చర్చనీయాంశమవు తున్నాయి. పలు మార్లు తరచూ పదవుల కోసం పార్టీ విధానాలను పక్కన పెట్టి వ్యవహరిస్తుండటంపై అంతర్గతంగానూ వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

# త్యాగధనుల పోరాటాల ఫలితమే స్వాతంత్ర్యం

### 75వ గణతంత్ర వేడుకల్లో కరీంనగర్ జిల్లా పమేలా సత్పతి





**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితమే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని కరీంనగర్ జిల్లా పమేలా సత్పతి తెలిపారు. శుక్రవారం గణతంత్ర వేడుకల సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆమె జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ" 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అందరికీ జిల్లాలోని ప్రజలందరికీ నా హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితంగా 1947 అగస్టు 15న మనదేశానికి స్వాతంత్రం లభించింది. ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకికవాదం పునాదిగా మన భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమల్లోకి రావడంతో భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించడంతో గణతంత్ర దినోత్సవాన్ని గొప్ప జాతీయ పండుగగా మనం జరుపుకుంటున్నాం. స్వాతంత్ర్య సాధనకు పోరాడిన త్యాగధనులందరిని ఈ సందర్భంగా స్మరించుకుంటూ జోహార్లను అర్పిస్తున్నాను.ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను జిల్లాలో పకడ్బందిగా అమలు చేస్తూ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుంది. కరీంనగర్ జిల్లా సమగ్ర అబివృద్ధి కోసం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీ ముందుంచడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. మహిళలకు గౌరవాన్ని, ఆత్మరక్షణను, భద్రతను కల్పించే దిశగా, తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో బాలికలు, మహిళలు మరియు థర్డ్ జెండర్లకు యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైన ఉచితంగా ప్రయాణం చేసేలా ప్రభుత్వం మహాలక్ష్మి పథకానికి రూపకల్పన చేసింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకున్న డిసెంబర్-9, 2023 నుండి కరీంనగర్ జిల్లాలో 98,46,585 మంది జీరో టికెట్ ద్వారా ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా నాణ్యమైన మెరుగైన వైద్యాన్ని ప్రజలకు అందిస్తూ, వ్యాధి ఏదైన సర్కారు ఆసుపత్రిలోనే చికిత్స అనే చందంగా ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి చెందాయి. ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించే దిశగా రూపకల్పన చేసిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైనవారందరికీ రూపాయలు 10 లక్షల వైద్య సాయం అందించడం జరుగుతుంది. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించుకోవడం జరిగింది. ఈ పథకం ద్వారా జిల్లాలోని 19 ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రుల ద్వారా ఇప్పటి వరకు 1751 మంది రాజీవ్ వైద్య సహాయాన్ని పొందారు. ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా 28 డిసెంబర్, 2023 నుండి 6 జనవరి 2024 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు మరియు మున్సిపల్ వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా 6 పథకాలతో పాటు ఇతర అభ్యర్థనలను కోరుతూ వచ్చిన దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా జిల్లాలో మొత్తం 3,22,264 ధరఖాస్తులు రాగా, వచ్చిన ప్రతి ధరఖాస్తును ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా ఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియను కూడా విజయవంతంగా నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలోని చిన్నారులందరూ తమ భవిష్యత్తును



# వక్ఫ్ బోర్డు నిధులు స్వాహా

### దర్గా నిర్మాణ పేరుతో అవినీతికి పాల్పడిన కొందరు సర్పంచులు
### రూ. వేలల్లో పనులు.. లక్షల్లో బిల్లులు

**బిచ్కుంద జనవరి (జనంసాక్షి):** అవినీతి అనేది కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వ సంస్థల ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే సమస్య. భారత ఆర్థిక వ్యవస్థ కుంటుపడడానికి అవినీతే కారణమని అందరికీ తెలిసిందే. జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామ పంచాయతీ సర్పంచులు వేలల్లో అభివృద్ధి పనులు చేసి సదరు పై నాయకులతో కుమ్మక్కై లక్షల్లో బిల్లులు మంజూరు చేసుకున్నారు. మరికొందరు సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో లబోదిబోమంటున్నారు. బిచ్కుంద మండలంలోని మెక్క, చిన్న దడ్గి, శెట్లూర్, హజ్గుల్ మరికొన్ని గ్రామాల్లో నామమాత్రపు పనులు చేసి చేతులు దులుపుకున్నారు. గ్రామాభివృద్ధికి పాటు పడకుండా సొంత అభివృద్ధి కోసం అవినీతికి పాల్పడ్డారు. ప్రధానంగా వాజిద్నగర్ గ్రామంలోని గత సంవత్సరం కట్టిన దర్గా కేవలం ప్రహరీ గోడకే నాలుగైదు లక్షల రూపాయలు వక్ఫ్ బోర్డు నిధులకు గండి కొట్టారని మండల మైనారిటీ యువకులు ఆరోపించారు. దర్గా నిర్మాణం ఇంకోసారి చేద్దామని, ప్రస్తుతం ముస్లిం మైనార్టీల స్మశాన వాటికకు ప్రహారీ గోడ నిర్మిద్దామని గ్రామ ప్రజలు చెబుతున్నా సదరు ఆ దర్గా నిర్మాణం చేసిన వ్యక్తి చేయకపోవడం గమనార్హం. ఏది ఏమైనా ప్రజాధనాన్ని వృధా చేసిన అవినీతి తిమింగలాలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కరీంనగర్ నుండే బీజేపీ ఎన్నికల శంఖారావం

### రేపు 20 వేల మందితో బీజేపీ కార్యకర్తల సమ్మేళనం ● హాజరుకానున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా
### కాషాయ కార్యకర్తలంతా హాజరై విజయవంతం చేయండి ● ఫిబ్రవరి 5 నుండి గ్రామాల వారీగా పాదయాత్ర: బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ బ్యూరో, జనవరి 26 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని కరీంనగర్ నుండే పూరించబోతున్నామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా ఈనెల 28న కరీంనగర్ లోని ఎస్సారార్ కళాశాల మైదానంలో 10 నుండి 20 వేల మంది బీజేపీ కార్యకర్తలతో పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనం నిర్వహించబోతున్నామన్నారు. శుక్రవారం రోజు సాయంత్రం ఎస్సారార్ కళాశాలకు విచ్చేసిన బండి సంజయ్ ఈ నెల 28న అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనానికి సంబంధించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కేంద్ర హోంమంత్రి రాకను పురస్కరించుకుని పార్టీ నాయకులతోపాటు జిల్లా అధికారులు, పోలీసు యంత్రాంగంతోనూ చర్చించారు. మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ నెల 28 న తెలంగాణకు వస్తున్నారని మూడు క్లస్టర్ మీటింగుల్లో పాల్గొని ఎలక్షన్ మేనేజ్ మెంట్ మీటింగ్ లో పాల్గొంటారు. అందులో భాగంగా ఈనెల 28న ఉదయం పాలమూరులో క్లస్టర్ మీటింగ్ లో అమిత్ షా పాల్గొంటారని ఆ తరువాత మధ్యాహ్నం ఒంటి గంటకు కరీంనగర్ చేరుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు.10 వేల నుండి 20 వేల మంది కార్యకర్తలు ఈ సమ్మేళనంలో పాల్గొంటారని పార్లమెంట్ ఎన్నికలపై కార్యకర్తలకు మార్గదర్శనం చేస్తారు. ఇక్కడి నుండే ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. కాబట్టి ఈ సమ్మేళనానికి ప్రతి ఒక్క కార్యకర్త హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నానని, ఎన్నికల్లో గెలుపు కోసం పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళుతున్నామని కేంద్ర ప్రభుత్వం ఏ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చింది? ఏయే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోందనే అంశంపై పూర్తి వివరాలను గ్రామాల వారీగా వివరిస్తామని ,ఫిబ్రవరి 5 నుండి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో యాత్ర ప్రారం భిస్తు న్నానని గ్రామాల్లో పాదయాత్ర చేస్తానని,కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీల్లో పాదయాత్ర చేసి ప్రజలను కలుస్తానని కేంద్రం చేసిన కార్యక్రమాలను ఇంటింటికీ వివరిస్తానని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీనే ప్రజలు రద్దు చేశారని గవర్నర్ వ్యవస్థను అవమానపర్చిన మూర్ఖత్వపు పార్టీ బీఆర్ఎస్ అని ఒక మహిళా గవర్నర్ ను అసెంబ్లీలో మాట్లాడనీయకుండా అవమానించారని గవర్నర్ పర్యటనలకు ప్రోటోకాల్ పాటించలేదుని అధికారులను కూడా గవర్నర్ వద్దకు వెళ్లనీయలేదని రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించిన పార్టీ బీఆర్ఎస్ అందుకే ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని ఛీ థూ.. అని ప్రజలు తిరస్కరించారని వాళ్ల అహంకారం తగ్గలేదని ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమల్లోనే ఉన్నారని క్షేత్ర స్థాయిలో ప్రజలు ఛీదరించుకుంటున్నారని తెలిపారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

### సాలూరలో అంబేద్కర్ విజ్ఞాన మందిరం ప్రారంభించిన డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



బోధన్, జనవరి 26 ( జనంసాక్షి ) : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థి దశ నుండే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని స్వేరోస్ నెట్వర్క్ వ్యవస్థాపకులు, బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిజామాబాద్ జిల్లా సాలూర మండల కేంద్రంలో అంబేద్కర్ విజ్ఞాన మందిరం (గ్రంథాలయం) ప్రారంభించిన అనంతరం టిటీడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని దేశానికి అందించిన గొప్ప వ్యక్తి డా.బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. కుల,మతాలకు అతీతంగా ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం,సోదర భావం, హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. లండన్,కొలంబియా యూనివర్సిటీల్లో చదివే రోజుల్లో అంబేద్కర్ నివసించిన ఇండ్లు నేడు గొప్ప గ్రంథాలయాలుగా మారాయని గుర్తుచేశారు. యువత క్రమశిక్షణతో చదివితే అనేక అద్భుతాలు సృష్టిస్తూ, నూతన ఆవిష్కరణలు రూపొందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర నాయకులు సాయన్న, జిల్లా అధ్యక్షులు అవినాష్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సింగాడే.పాండు గ్రామస్థులు ఇల్తేపు శంకర్, బుద్దే రాజేశ్వర్, వెంకట్ పటేల్, గోవింద్ గౌడ్, రాజా గౌడ్ పార్టీ నాయకులు గంగాధర్,లింబురి లక్ష్మన్,సింగాడే సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత.. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడు

### విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల జనవరి 2(జనంసాక్షి ప్రతినిధి):** కొడుకును కోల్పోయిన తల్లిని ఓదార్చాల్సిన బాధ్యతగా ఒక తల్లిగా నీకు లేదా అని ఎమ్మెల్సీ కవిత వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం సరి కాదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు శుక్రవారం ఇందిర భవన్ లొ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లొ మాట్లాడుతూ రాజకీయ కక్షతో బీఆర్ఎస్ నాయకుడిని జైలుకు పంపారనడం హాస్యస్పదం అన్నారు.వాస్తవాలు మాట్లాడితే ఎందుకు ఉలిక్కిపడుతున్నారని అన్నారు పోలీసులు బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఫ్రెండ్లీ పోలీసన్నారు పోలీసుల నిర్లక్ష్యంపై విచారణ చేపట్టాలన్నారు యువకుడి బలవన్మరణానికి కారణమై నేరారోపణతో జైలుకెళ్లిన బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత వాస్తవాలు తెలుసుకోకుండ కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు భయభ్రాంతులకు గురిచేసేలా పోలీసులు వ్యవస్థను వినియోగిస్తుందని పేర్కొనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని భావించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నమన్నారు గతంలో బీఆర్ఎస్ నాయకులు ప్రవర్తించిన తీరుకు ప్రజలు ఏ తీర్పు ఇచ్చారో అందరి తెలిసిందేఅన్నారు నిరుపేద నిరుద్యోగ యువకుడి ఇంటిపై ముగ్గురు వ్యక్తులు దాడి చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదు. మా మీద ఫిర్యాదు చేస్తారా అని వారు భయభ్రాంతులకు గురి చేశారన్నారు పోలీసులు తక్షణమే స్పందించి ఉంటే యువకుడు బలవన్మరణానికి పాల్పడేవాడు కాదని అన్నారు. హబ్సీపూర్ సర్పంచ్ రాజేశ్వర్రెడ్డి బాధితుడు పోలీసుస్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు ఉపసంహరించుకోవాలని ఫోన్ చేసి, బేదిరించి, భయభ్రాంతులకు గురిచేశాడన్నారు ముగ్గురు వ్యక్తులతోపాటు, సర్పంచ్ చంపుతామని బెదిరించడంతో తన కుమారుడు బలవన్మరణానికి పాల్పడ్డాడని బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు నలుగురిపై గతేడాది అక్టోబర్ 1 కేసు నమోదు చేశారన్నారు అక్టోబర్ 14న ముగ్గురిని రిమాండ్కు తరలించి, సర్పంచ్ రాజేశ్వర్రెడ్డి పరారీలో ఉన్నాడని పోలీసులు పేర్కొన్నారన్నారు టీఆర్ఎస్ పార్టీకి ఫ్రెండ్లీ పోలీసు కాబట్టే నేరం నిర్ధారణ జరిగినప్పటికి, సర్పంచ్ పరారీలో ఉన్నట్లు చూపారని విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికల్లో సర్పంచ్ రాజేశ్వర్రెడ్డి గ్రామంలో తిరుగుతూ చురుకుగా పనిచేశారు. గ్రామంలో తిరుగుతున్నప్పటికి పోలీసులు అరెస్టు చేయకుండా, పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.ఎమ్మెల్సీ కవిత కూడా ఒక మాతృమూర్తి.. కొడుకును కోల్పోయిన ఒక తల్లి ఆవేదన తెలియదా అని ప్రశ్నించారు.నేరారోపణ ఎదుర్కొంటున్న నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత కూడ నీతులు మాట్లాడటం సరికాదన్నారు.సాధారణ ప్రజలకు కూడా వివరిస్తే బాగుంటదన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కేవలం మీ కుటుంబం కోసమే కాదుకదా.. తెలంగాణ రాష్ట్ర ఫలాలు ప్రజలు పొందాల్నా వద్దా అని ప్రశ్నించారు.2014కు ముందు మీ ఆర్థికస్థోమతలు ఏంటో ఆలోచించండి.. బంగారు తెలంగాణ మీకు మీకుటుంబానికి మాత్రమే బంగారు తెలంగాణ..బంగారు ఒడ్డాణాలు ఎవరికున్నాయి. మీరు కుటుంబం బాగుపడితే తెలంగాణ బాగుపడినట్టేనా..మీరు విలాసవంతమైన జీవితం గడిపితే ప్రజలందరూ గడిపినట్లేనా అని నిలదీశారు.వాస్తవాలు మాట్లాడితే ఎందుకు ఉలిక్కిపడుతున్నారు.గతంలో జరిగిన పొరపాట్లను సరిద్దుకోండి.. ప్రశ్చాతాపంకు మించిన శిక్ష లేదని యేసు ప్రభువు చెప్పినట్లుగా పొరపాట్లను సరిదిద్దుకొని ప్రశ్చాతాపం పొందాలని హితవు పలికారు.సర్పంచ్ను అదుపులోకి తీసుకోకుండా పోలీసులు ఎందుకు నిర్లక్ష్యం వహించారు.. ఎందుకు పరారీలో ఉన్నట్లు పోలీసులు చూపెట్టారో విచారణ చేపట్టాలని ఎస్పీకి లేఖ రాస్తామన్నారు.పోలీసులు ఎందుకు నిర్లక్ష్యం చేశారో ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేయడం కాదు ఎస్పీ విచారణ చేపట్టాలని నేనే డిమాండ్ చేస్తున్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడీ అన్నారు.



## తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

**కామారెడ్డి జనవరి 26 (జనం సాక్షి) :** గణతంత్ర దినోత్సవంను పురస్కరిం చుకొని తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి లోని కర్షక్ బీఈడీ కళాశాలలో ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో వివిధ ప్రముఖ కవులు పాల్గొని కవితా గానం చేశారు.దేశభక్తి,సామాజిక సమస్యలపై, మారుతున్న విలువలపై కవులు పాటలు, కవితా గానాలు చేశారు. సామాజిక బాధ్యత అందరి కంటే ముందుగా కవులపైనే ఉంటుందని,అందులో భాగంగానే ఈ కవి సమ్మేళనంను ఏర్పాటు చేశామని తె.ర.వే. జిల్లా అధ్యక్షులు సిరిసిల్లా గఫూర్ శిక్షక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గజల్ కవి సూరారం శంకర్,అనిశెట్టి గంగా ప్రసాద్, అల్లిమోహన్ రాజ్, రామచంద్రం, తిరుపతి, నాగభూషణం, సుధాకర్, సంగాగౌడ్, తిరుపతిరావు, డా. మేకల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, జనవరి 26 (జనం సాక్షి) :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో శుక్రవారం నాడు గణతంత్ర దినోత్సవం వేడుకలు జరిగాయి. కరీంనగర్ లోని పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి, కమిషనరేట్ పరిపాలన కార్యాలయం (సిపిఓ) వద్ద అడిషనల్ డిసిపి (పరిపాలన) సి.రాజు లు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో కమిషనరేట్ లోని పోలీసు ఉన్నతాధికారులు, మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దేవుని పేరుతో బీజేపీ రాజకీయాలు

### దేశ సమగ్రతను కాపాడవలసిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది
### మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** ఎందరో మహానుభావులు సాధించిన స్వాతంత్ర్యాన్ని, భారత రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ త్యాగమూర్తుల త్యాగాల ను స్మరించుకోవడం జరుగుతుందన్నారు.కానీ నేడు ఈ దేశంలో రాజ్యాంగానికి ఇవ్వవలసిన గౌరవం ఇవ్వకుండా, రాజ్యాంగాన్ని పరిరక్షించకుండా విస్మరిస్తున్న బిజెపి ప్రభుత్వం వారికి అనుకూలంగా సొంత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసే కుట్రలు చేస్తుందన్నారు.నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కోమటిరెడ్డి, నరేందర్ రెడ్డి, రహమత్ హుస్సేన్, మడుపు మోహన్, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్, అబ్దుల్ రెహమాన్, సయ్యద్ అఖిల్, కుర్ర పోచయ్య, వెన్నరాజ మల్లయ్య, మేకల నరసయ్య, ఫజల్ మామిడి సత్యనారాయణ రెడ్డి, జ్యోతి, హాజీ తదితరులు పాల్గొన్నారు.

**టీఎన్జీఓ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు**

టీఎన్జీఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘం లక్ష్మణరావుల ఆధ్వర్యంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ పట్టణంలో ఉన్న టీఎన్జీఓ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో టీఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. తొలుత మహాత్ముల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగుల నరసింహస్వామి, రాగి శ్రీనివాస్, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, శారద, సబిత, సర్దార్ అర్విందర్ సింగ్, వెలిశాల సుమంత్ రావు, నేరెళ్ల కిషన్, ఒంటెల రవీందర్ రెడ్డి, గంగారపు రమేశ్ రాజేశ్వరరావు, ప్రసాద్ రెడ్డి, నగేష్ గౌడు, రాఘవరెడ్డి, పవన్ పోలు కిషన్, మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, లక్ష్మీ నరసింహారావు, విజయ్, నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్షులు కోట రామస్వామి, పెన్షన్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కేశవరెడ్డి, లింగయ్య, మాజీ టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హమీద్ రాజయ్య గౌడ్, తిరుమల రావు, అజగర్, మోసం అంజయ్య, అల్లే శ్రీనివాస్, కాంతయ్య, దాదాపు 100 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.




# ఆల్ఫోర్స్‌లో ఘనంగా గణతంత్రవేడుకలు



**కరీంనగర్ బ్యూరో, జనవరి 26 (జనం సాక్షి) :** భారతదేశ రాజ్యాంగం ఇతర దేశాలకు మార్గదర్శకమని ఎంతో ప్రశంసనీయమైనదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపలి, భగత్నగర్, మంకమ్మతోట, రేకుర్తి, కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్, వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ , వివిధ శాఖల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో దేశ ఔన్నత్యాన్ని భారతరాజ్యంగ మార్గదర్శకాలను పాటిస్తూ నిర్వహించబడినటువంటి అల్ఫోర్స్ గణతంత్ర దినోత్సవ్ 2024 వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు జాతీయ నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ప్రపంచంలో ప్రత్యేకమైనదని ఎన్నో కార్యక్రమాలకు పునాది అని తెలుపుతూ అంబేద్కర్ అంకితభావంతో ధృడనిశ్చయంతో భారతదేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని దాని ఫలితంగా భారత రాజ్యాంగాన్ని అతి తక్కువ సమయంలో రూపొందించి ప్రపంచంలోనే భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారని కొనియాడుతూ దేశంలోని ప్రజలందరికి అభివృద్ధి ఫలాలు అందేటట్టుగా సంక్షేమ కార్యక్రమాలు అమలు పరిచే విధంగా రాజ్యాంగాన్ని తయారు చేసి చరిత్ర పుటల్లో నిలిచిపోయినటువంటి మహనీయులు వారని తెలిపారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందిస్తూ విద్య, వైద్య రంగాలకు ఎక్కువ నిధులను కేటాయిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన పయనింపజేస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతున్నారని కొనియాడారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి చెక్తే ఇండియా, వందేమాతరం, తెలంగాణ ... జాగృత తెలంగాణ, మన భారతం అద్భుతం భారతవని నీకు వందనమ్మా జీవిద్దాం.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌గా పండిత్ వినితను కొనసాగించాలి.

### మీడియా సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు, నాయకులు.




ఆర్మూర్, జనవరి 26 ( జనం సాక్షి):ఆర్మూర్ మున్సిపాలిటీలో నిర్వహించిన అవిశ్వాస తీర్మానం వీగిపోయినందున ప్రభుత్వం మున్సిపల్ చైర్ పర్సన్ గా పండిత్ వినితను కొనసాగించాలని కౌన్సిలర్ లు బాదం రాజ్ కుమార్,మురళీధర్ రెడ్డి, నాయకుడు పండిత్ పవన్ లు అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో శుక్రవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు,ఎక్స్ అఫీషియో సభ్యుడిని కలిపి 37 మంది సభ్యులు ఉన్నారన్నారు.ఈనెల 4న జరిగిన అవిశ్వాస పరీక్షలో 37 మందిలో 24 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతుగా చేతులు లేపారన్నారు. ఎక్స్ అఫీషియో సభ్యునిగా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తటస్థంగా ఉన్నారని వివరించారు.ఈ అవిశ్వాస పరీక్షలో 2/3 వంతు మెజార్టీతో నెగ్గాలంటే 25 మంది సభ్యులు బలపరిస్తే అవిశ్వాసం నెగ్గేదన్నారు. కానీ 24 మంది మాత్రమే అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలిపినందున అవిశ్వాస తీర్మానం విరిగిపోయిందన్నారు.ఈ విషయాన్ని తాము జిల్లా కలెక్టర్ కు వివరించినట్లు చెప్పారు. అవిశ్వాసం విగిపోయినందున మున్సిపల్ చైర్ పర్సన్ గా పండిత్ వినీతను కొనసాగించాలని వారు కోరారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని పండిత్ వినితను మున్సిపల్ చైర్ పర్సన్ గా కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని వారు చెప్పారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు తాటి హన్మండ్లు,నాయకులు చందు మీనా,ఎస్ ఆర్ రమేష్, శివ, పండిత్ ప్రేమ్,రింగుల భూషణ్ పాల్గొన్నారు.

## ఆపరేటర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



లింగంపేట్(జనంసాక్షి):మండల కేంద్రానికి చెందిన సబ్ స్టేషన్ ఆపరేటర్ గొంగళ్ళ శంకర్ కుటుంబానికి శుక్రవారం ట్రాన్స్కో డిఈ గణేష్ ఆర్థిక సాయం అందజేశారు. గత నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో ఆపరేటర్ శంకర్ మృతి చెందడంతో ఆయన కుటుంబానికి మట్టి ఖర్చుల కింద డిపార్ట్మెంట్ తరఫున 20 వేల రూపాయలను అందజేశారు.ఏఈ సాయినాథ్,శ్రీరామ్ లింగంపేట్ సిబ్బంది ఉన్నారు.

# ఆట

## బీసీసీఐ, కివీస్ బోర్డుల బాటలో వెస్టిండీస్..

**వెస్టిండీస్ క్రికెట్ బోర్డు చారిత్రాత్మక నిర్ణయం**

వెస్టిండీస్ క్రికెట్ బోర్డు చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. లింగ వివక్షకు తావు లేకుండా పురుష క్రికెటర్లతో సమానంగా మహిళా క్రికెటర్లకు కూడా ఫీజులు చెల్లించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు క్రికెట్ వెస్టిండీస్(సీడబ్ల్యూఐ), వెస్టిండీస్ ప్లేయర్స్ అసోసియేషన్(డబ్ల్యూఐపీఏ) మధ్య అవగాహనా ఒప్పందం కుదిరిందని పేర్కొంది. ఇందుకు సంబంధించిన ఎంఓయూ అక్టోబరు 1, 2023 నుంచి సెప్టెంబరు 30, 2027 వరకు అమల్లో ఉంటుందని విండీస్ బోర్డు తెలిపింది."అంతర్జాతీయ, ప్రాంతీయ స్థాయి క్రికెట్ మ్యాచ్ ఫీజులలో వ్యత్యాసం లేకుండా చూడటమే ఈ ఎంఓయూ ముఖ్య ఉద్దేశం. అంతర్జాతీయ జట్టు కెప్టెన్ల అలవెన్సులు, అంతర్జాతీయ జట్టు ప్రైజ్‌మనీ, ప్రాంతీయ స్థాయిలో వ్యక్తిగతంగా చెల్లించే ప్రైజ్‌మనీ అందరు వెస్టిండీస్ క్రికెటర్లకు సమాన స్థాయిలో అక్టోబరు 1, 2027 నాటికి అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం" అని వెస్టిండీస్ క్రికెట్ బోర్డు తమ ప్రకటనలో తెలిపింది. కాగా ఇప్పటికే న్యూజిలాండ్, భారత్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఇంగ్లండ్ తదితర దేశాల క్రికెట్ బోర్డులు లింగ వివక్షకు తావులేకుండా మ్యాచ్ ఫీజులు చెల్లించేందుకు సిద్ధపడిన విషయం తెలిసిందే. తాజాగా వెస్టిండీస్ కూడా అదే బాటలో నడవడానికి సమాయత్తమైంది. ఈ విషయంపై స్పందించిన అంతర్జాతీయ క్రికెట్ మండలి హర్షం వ్యక్తం చేసింది. గతేడాది తాము ఐసీసీ టోర్నమెంట్లలో పురుష, మహిళా జట్లకు సమాన స్థాయిలో ప్రైజ్ మనీ అందజేస్తామని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసింది.





# మనదే పైచేయి

**ముగిసిన రెండో రోజు ఆట.. భారత్ 421/7 .. ఇంగ్లాండ్‌పై 175 పరుగుల ఆధిక్యం**

హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానం వేదికగా భారత్ – ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టు రెండోరోజు ఆట ముగిసింది.మొదటి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్‌పై భారత్ 175 పరుగుల ఆధిక్యంతో కొనసాగుతోంది. ఓవర్‌నైట్ 119/1 స్కోరుతో రెండో రోజు ఇన్నింగ్స్‌ను కొనసాగించిన భారత్ ఆట ముగిసే సమయానికి 421/7 స్కోరుతో నిలిచింది. క్రీజ్‌లో రవీంద్ర జడేజా (81), అక్షర్ పటేల్ (35) ఉన్నారు. కేఎల్ రాహుల్ (86), యశస్వి జైస్వాల్ (80)తో పాటు హాఫ్ సెంచరీలు సాధించారు. శ్రీకర్ భరత్ (41), శ్రేయస్ అయ్యర్ (35), రోహిత్ శర్మ (24), శుభ్‌మన్ గిల్ (23) ఫర్వాలేదనిపించారు. రవిచంద్రన్ అశ్విన్ (1) విఫలమయ్యాడు. ఇంగ్లాండ్ బౌలర్లు టామ్ హార్ట్‌లే 2, జో రూట్ 2.. జాక్ లీచ్, రెహాన్ చెరో వికెట్ తీశారు. అంతకుముందు ఇంగ్లాండ్ తన తొలి ఇన్నింగ్స్‌లో 246 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.తొలి రోజు చివరి సెషన్‌లో ఇంగ్లాండ్‌కు 'బజ్‌బాల్' రుచి చూపించిన యశస్వి జైస్వాల్ అదే దూకుడు కొనసాగించేందుకు ప్రయత్నించాడు. అనూహ్యంగా ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఇవాళ తొలి ఓవర్‌నే పార్ట్ టైమ్ స్పిన్నర్ జో రూట్‌తో వేయించాడు. అది సత్ఫలితం ఇచ్చింది. రెండో బంతిని బౌండరీకి తరలించిన జైస్వాల్ అదే ఊపులో నాలుగో బంతికి భారీ షాట్‌కు యత్నించాడు. చివరికి బౌలర్ రూట్‌కే క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. కాసేపటికే శుభ్‌మన్ గిల్ కూడా వికెట్ సమర్పించాడు. అనవసర షాట్‌కు వెళ్లి హార్ట్‌లేకి వికెట్ ఇచ్చాడు. కేఎల్ రాహుల్‌తో శ్రేయస్ అయ్యర్ ఐదో వికెట్‌కు 64 పరుగులు జోడించాడు. అయ్యర్ కూడా ఓ చెత్త షాట్‌కు తన వికెట్‌ను ఇచ్చేశాడు.ఓ వైపు వికెట్లు పడినా.. కేఎల్ రాహుల్ మాత్రం అర్ధశతకం సాధించి నిలకడైన ఆటతీరు ప్రదర్శించాడు. ఆరంభంలో రవీంద్ర జడేజా ఆచితూచి ఆడాడు. కుదురుకున్నాక బ్యాట్‌ను ఝుళిపించడం ప్రారంభించాడు. సెంచరీ చేస్తాడని అనుకున్న సమయంలో కేఎల్ రాహుల్ పెవిలియన్‌కు చేరాడు. అప్పటికి భారత్ స్కోరు 288/5. ఆధిక్యం 40+ మాత్రమే. అప్పుడే జడ్డూతో కలిసి యువ వికెట్ కీపర్ శ్రీకర్ భరత్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఆరో వికెట్‌కు 68 పరుగులు జోడించారు. భరత్ తన కెరీర్‌లో తొలి హాఫ్ సెంచరీని సాధిస్తాడని అంతా భావించారు. మరోసారి బౌలింగ్‌కు వచ్చిన జో రూట్ వికెట్ తీశాడు. అశ్విన్ అలా వచ్చి రనౌట్ రూపంలో పెవిలియన్‌కు వెళ్లాడు. బ్యాటర్‌గా చివర ఉన్న ఏకైక ఆటగాడు అక్షర్ పటేల్. జడ్డూతో కలిసి అతడు మరో వికెట్ పడనీయకుండా రోజును ముగించాడు. వీరిద్దరూ 8వ వికెట్‌కు ఇప్పటికే 63 పరుగులు జోడించారు. మూడో రోజు ఉదయం ఇంకాస్త సమయం క్రీజ్‌లో ఉంటే భారత్ ఆధిక్యం 200 దాటడం పెద్ద కష్టమేమీ కాదు.ఇంగ్లండ్‌తో టెస్టులో టీమిండియా ఆల్‌రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ దురదృష్టకరరీతిలో అవుటయ్యాడు. మరో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాతో సమన్వ య లోపం కారణంగా వికెట్ సమర్పించుకున్నాడు.ఊహించని పరిణామంతో కంగుతిని కోపంగా పెవిలియన్‌కు వెళ్లాడు.

# జకోవిచ్ ఔట్

**ఆస్ట్రేలియన్ ఓపెన్ 2024లో మరో సంచలనం**

నమోదైంది. ఇప్పటికే నంబర్ 2 ర్యాంకర్ అల్కరాస్ క్వార్టర్ ఫైనల్‌లోనే ఓటమిపాలైన సంగతి తెలిసిందే.తాజాగా టెన్నిస్ స్టార్, వరల్డ్ నంబర్‌వన్ నొవాక్ జకోవిచ్ కూడా ఇంటిముఖం పట్టాడు. సెమీస్‌లో ఇటలీకి చెందిన యువ ప్లేయర్ జనిక్ సినర్ చేతిలో జకో ఓటమిపాలు కావడం గమనార్హం. నాలుగో ర్యాంకర్ అయిన సినర్ తన కెరీర్‌లో తొలిసారి గ్రాండ్‌స్లామ్ ఫైనల్‌కు చేరుకున్నాడు. మరో సెమీస్‌లో మెద్వెదెవ్ – జెరెవ్‌లో ఎవరు గెలిస్తే వారితో సినర్ టైటిల్ కోసం పోటీపడతాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్ ఆదివారం జరగనుంది.సెమీస్‌లో జకోవిచ్ వరుసగా తొలి రెండు సెట్లను 1–6, 2–6 తేడాతో సినర్‌కు కోల్పోయాడు. ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయాడు. మూడో సెట్‌లో మాత్రం తీవ్రంగా పోరాడిన జకోవిచ్ 7–6 (8/6)తో రేసులో నిలిచాడు. కానీ, ఈ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. నాలుగో సెట్‌లో సినర్ విజృంభించాడు. జకోను బ్రేక్ చేసిన సినర్ 6–3తో సెట్‌ను సొంతం చేసుకోవడంతోపాటు ఫైనల్‌కు చేరుకున్నాడు. ఈ మ్యాచ్‌లో జకోవిచ్ నాలుగు డబుల్ ఫాల్ట్స్ చేయగా.. సినర్ ఒక్కసారి మాత్రమే చేశాడు.

## తన్మయ్ సంచలన ఇన్నింగ్స్..

**– ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ!**
**– 20 సిక్సర్లతో విధ్వంసం**

రంజీ ట్రోఫీ 2023– 24 సీజన్‌లో హైదరాబాద్ బ్యాటర్ తన్మయ్ అగర్వాల్ సంచలనం సృష్టించాడు. అరుణాచల్ ప్రదేశ్‌తో శుక్రవారం మొదలైన మ్యాచ్‌లో ట్రిపుల్ సెంచరీతో చెలరేగాడు.ఈ క్రమంలో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అత్యంత వేగంగా త్రిశతకం బాదిన బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు.టీ20 మ్యాచ్ తరహాలో దంచికొడుతూ 147 బంతుల్లోనే 300 పరుగుల మార్కు అందుకుని ఈ మేరకు అరుదైన ఘనత సాధించాడు. అతడి ఇన్నింగ్స్‌లో ఏకంగా 20 సిక్సర్లు ఉండటం విశేషం. అరుణాచల్ ప్రదేశ్‌తో అద్భుత ఇన్నింగ్స్ మెరిసిన తన్మయ్ అగర్వాల్ సౌతాఫ్రికా క్రికెటర్ మార్కో మరేస్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టాడు. కాగా సౌతాఫ్రికా దేశవాళీ క్రికెట్‌లో బోర్డర్ జట్టుకు ప్రాతినిథ్యం వహించిన మార్కో.. ఈస్టర్న్ ప్రావిన్స్ మీద 191 బంతుల్లో 300 రన్స్ సాధించాడు. తన్మయ్ 147 బాల్స్‌లోనే ఈ మార్కును అందుకోవడం విశేషం.ఇక అరుణాచల్ ప్రదేశ్‌తో మ్యాచ్‌లోనే అంతకుముందు తన్మయ్ అగర్వాల్ మరో రికార్డును కూడా సాధించాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అత్యంత వేగంగా డబుల్ సెంచరీ బాదిన భారత బ్యాటర్‌గా నిలిచాడు.తద్వారా 39 ఏళ్లుగా టీమిండియా మాజీ బ్యాటర్ రవిశాస్త్రి పేరిట చెక్కుచెదరకుండా ఉన్న రికార్డును బ్రేక్ చేశాడు. 119 బంతుల్లోనే 200 పరుగుల మార్కును అందుకుని తన్మయ్ ఈ ఘనత సాధించాడు. కాగా ప్లేట్ గ్రూపులో ఉన్న హైదరాబాద్– అరుణాచల్ ప్రదేశ్ జట్ల మధ్య శుక్రవారం రంజీ మ్యాచ్ ఆరంభమైంది.

## కీమర్ రోచ్ నిప్పులు

**– విలవిలలాడుతున్న ఆస్ట్రేలియా**

బ్రిస్బేన్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్ట్‌లో వెస్టిండీస్ వెటరన్ పేసర్ కీమర్ రోచ్ నిప్పులు చెరుగుతున్నాడు. రోచ్‌తో పాటు మరో పేసర్ అల్జరీ జోసఫ్ కూడా చెలరేగడంతో ఆతిథ్య ఆస్ట్రేలియా విలవిలలాడిపోతుంది.వీరిద్దరి ధాటికి ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 54 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. రోచ్.. స్టీవ్ స్మిత్ (6), కెమరూన్ గ్రీన్ (8), ట్రవిస్ హెడ్‌లను (0) పెవిలియన్‌కు పంపగా.. అల్జరీ జోసఫ్ లబూషేన్ (3), మిచెల్ మార్ష్‌లను (21) ఔట్ చేశాడు. 13.2 ఓవర్ల తర్వాత ఆసీస్ తొలి ఇన్నింగ్స్ స్కోర్ 67/5గా ఉంది. ఉస్మాన్ ఖ్వాజా (15), అలెక్స్ క్యారీ (8) క్రీజ్‌లో ఉన్నాడు.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్.. 266/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించి, 311 పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ బ్యాటర్, అరంగేట్రం ఆటగాడు కెవిన్ సింక్లెయిర్ (50) అర్ధసెంచరీ చేసి, విండీస్ పైచేయి సాధించేలా చేశాడు. అతనికి ఆఖర్లో కీమర్ (8), షమార్ జోసఫ్ (3 నాటౌట్) కాసేపు సహకరించారు. దీనికి ముందు మిచెల్ స్టార్క్ (4/82) చెలరేగడంతో విండీస్ టాపార్డర్ పేకమేడలా కూలింది.స్టార్క్ ధాటికి విండీస్ 64 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో మిడిలార్డర్ బ్యాటర్లు కవెమ్ హాడ్జ్ (71), వికెట్‌కీపర్ జాషువ దసిల్వ (79) విండీస్‌ను ఆదుకున్నారు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 149 పరుగులు జోడించి విండీస్ పతనాన్ని అడ్డుకున్నారు. విండీస్ టాపార్డర్ యధాతథంగా తమ పేలవ ప్రదర్శనను కొనసాగించింది.




**చరణ్ బర్త్‌డే కానుక మార్చి27న..**

# ఆర్‌సి 16 పోస్టర్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం 'గేమ్ ఛేంజర్' షూటింగ్ తో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. చాలాకాలంగా చిత్రీకరణ జరుపుకుంటూ వస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరాశ చెందుతూ వస్తున్నారు. సినిమా నుంచి ఇప్పటివరకు టైటిల్ అనౌన్స్మెంట్ తప్పితే మరో అప్డేట్ లేదు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు కంటే చరణ్ తర్వాత చేయబోయే 'ఆర్‌సి16' ప్రాజెక్ట్ పైనే దృష్టి సారిస్తున్నారు. ఇలాంటి తరుణంలో ఈ ప్రాజెక్టుకు సంబంధించి అదిరిపోయే అప్డేట్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. ఈ చిత్రానికి సంబంధించి ఫస్ట్ లుక్ రిలీజ్ చేసేందుకు ఓ స్పెషల్ డేట్ ని ఫిక్స్ చేశారట మూవీ టీం. ఆ స్పెషల్ డేట్ మరేదో కాదు.. రామ్ చరణ్ బర్త్ డే రోజు ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేయడానికి మేకర్స్ ఎ÷–లాన్ చేసినట్లు తెలుస్తోంది. మార్చి 27న రామ్ చరణ్ బర్త్ డే కావడంతో ఆ రోజు ఫ్యాన్స్ కి ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేయబోతున్నారట. ఇక ఈ న్యూస్ తో ఫాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు. గత ఏడాది రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా 'ఆర్‌సి16' ప్రాజెక్ట్ ని ఓ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేశారు. ఇక ఈ ఏడాది అదే చరణ్ బర్త్ డే రోజు ఫస్ట్ లుక్ పోస్టర్ ని విడుదల చేస్తుండటం విశేషం. మార్చి రెండో వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించబోతున్నారు. రూరల్ బ్యాక్ డ్రాప్ లో విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాలో రామ్ చరణ్ మునిపెన్నోడు కనిపించని డిఫరెంట్ రోల్ చేస్తున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్ పాత్రపై బుచ్చిబాబు ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు చెబుతున్నారు. రంగస్థలం సినిమాలోని చిట్టిబాబు పాత్రను మించేలా చరణ్ రోల్ ని డిజైన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన సాయి పల్లవి నటిస్తున్నట్లు ఇప్పటికే వార్తలు వినిపించాయి. అయితే దీనిపై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాలో తమిళ విలక్షణ నటుడు విజయ సేతుపతి తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ సైతం ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మైత్రి మూవీ మేకర్స్ సమర్పణలో వృద్ధి సినిమా, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై సంయుక్తంగా రూపొందుతున్న ఏఆర్ రెహమాన్ సంగీతం అందించనున్నారు.



## మార్చి 29న టిల్లు స్క్వేర్

సిద్ధు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ జంటగా వస్తున్న 'టిల్లు స్క్వేర్' సినిమా కొత్త విడుదల తేదీని ఖరారు చేసింది. ఈ సినిమా ఇప్పటికి రెండు మూడు తేదీలను ప్రకటించి వాయిదా వేస్తూ వచ్చింది. ఇప్పుడు ఎట్టకేలకు ఒక కొత్త తేదీని అంటే మార్చి 29న విడుదలవుతోందని చిత్ర నిర్వాహకులు ప్రకటించారు. మళ్ళీ మార్పులు లేకుండా ఇదే తేదీని ఖరారు చేస్తారని అనుకుంటున్నారు. ఇంతకు ముందు సిద్ధు నటించిన 'డీజే టిల్లు' కి ఈ సినిమా సీక్వెల్ గా వస్తోంది. అయితే మొదటి దానిలో నేహా శెట్టి కథానాయిక కాగా, ఈ 'టిల్లు స్క్వేర్' లో అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి కూడా. ఈ మూవీలో అనుపమ పరమేశ్వరన్ 'కిల్లర్' లుక్స్ ఇప్పటికే బాగా పాపులర్ అయ్యాయి. మార్చి 29 అనగానే అప్పటికి వేసవి సెలవులు మొదలవుతాయి కాబట్టి ఈ సినిమాకి అది మంచి విడుదల తేదీగా చిత్ర నిర్వాహకులు భావించవచ్చు అని అంటున్నారు. కానీ ఆ సమయంలో పార్లమెంటుకి, ఆంధ్రాలో అసెంబ్లీ కి ఎన్నికలు జరిగే పరిస్థితి ఉంటే మాత్రం అప్పుడు ఈ సినిమా విడుదల తేదీలో మార్పులు ఏమైనా ఉండొచ్చేమో అని కూడా అంటున్నారు.

# జనంసాక్షి సినిమా

## అక్కినేని తరవాత చిరంజీవికే ఆ గౌరవం




టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవిని దేశంలో రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ వరించింది. ఈ పురస్కారం చిరంజీవి స్వయంకృషికి తగ్గ ప్రతిఫలంగా సినీ ప్రియులు, అభిమానులు కొనియాడుతున్నారు. అయితే ఇన్నేళ్ల తెలుగు సినీ చరిత్రలో పద్మ విభూషణ్ పురస్కారం ఇద్దరికి మాత్రమే దక్కింది. తొలుత 2011లో నట దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావుకు దక్కింది. టాలీవుడ్‌లో తన పేరును శాశ్వతంగా లిఖించుకున్న మహోన్నత వ్యక్తి అక్కినేని నాగేశ్వరరావు. ఆయనకు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు, పద్మ విభూషణ్, పద్మశ్రీ, కలైమామణి, రఘుపతి వెంకయ్య అవార్డు, ఏడు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు, జాతీయ స్థాయిలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం నుంచి కాళిదాసు లాంటి ఎన్నో పేరొందిన అవార్డులు అందుకున్నారు. తాజాగా ఆ ఘనత మెగాస్టార్ చిరంజీవికి మాత్రమే దక్కింది. తెలుగు సినీ రంగంలో అక్కినేని నాగేశ్వరరావు తర్వాత ఆ ఘనత దక్కించుకున్న నటుడిగా చిరంజీవి నిలిచారు. దక్షిణాదికి చెందిన కళారంగంలో తమిళనాట ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం(2021), ఇళయరాజా (2018), కె.జె.ఏసుదాసు(2017), రజనీకాంత (2016) వంటి ఉద్దండులకు పద్మ విభూషణ్ వరించింది. తెలుగు ఇండస్ట్రీలో మాత్రం ఈ పురస్కార ఘనత అక్కినేని నాగేశ్వరరావు, ఆ తర్వాత చిరంజీవికే దక్కింది.

**రాజకీయ వ్యవస్థపై ఎక్కుపెట్టిన బాణం**

## 'నెరవేరిన కల':రఫీ



రఫీ, కుసుమాంజలి, షఫీ, నాగినీడు, సుజాత రెడ్డి, వైభవ్, టి.ఎస్.రాజు ముఖ్య తారాగణంగా రూపొందిన చిత్రం 'నెరవేరిన కల'. జాస్మిన్ ఆర్ట్స్ బ్యానర్ పై సయ్యద్ రఫీ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులన్నీ పూర్తి చేసుకొని సెన్సార్ లో ఉంది. ఈ సందర్భంగా దర్శకుడు సయ్యద్ రఫీ చిత్ర విశేషాలను వివరిస్తూ.. "తెలంగాణ ప్రాంతంలోని మారుమూల పల్లెల్లో మూడు తరాలనుండి ఎన్నో పోరాటాలు, బలిదానాలు చేసినా నెరవేరని కల ఇప్పుడు ఎలా నెరవేరిందో కళ్లకు కట్టినట్టు చూపే ఇతివృత్తమే ఈ చిత్ర కథాంశం. తరతరాల ఫ్యూడలిజం అంతమొందించే క్రమంలో జరిగిన పరిణామాలు ఎలాంటివి.. వాటిని ప్రజలు ఎలా ఎదుర్కొన్నారు అనే సన్నివేశాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని..ఆలోచింపజేస్తాయి. సినిమాలో ప్రతీ ఫ్రేమ్ లో వచ్చే సన్నివేశాలు ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతాయి. ఓ పత్రికలో నేను రాసిన కథనానికి స్పందించిన ఒక తండా వాసులు తమ గ్రామంలో చాలా కాలంగా నలిగి.. మరుగున పడిన ఓ జఠిలమైన సమస్యను నా దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నో సార్లు ఈ సమస్యను పాలకుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని నిరాశ చెందారు. ఆ తండా వాసుల ఆవేదన.. వారి సమస్య నన్ను బాగా కదిలించింది. ఆలోచింపజేసిం ది. అలాంటి సమస్యకు తెరరూపమే ఈ 'నెరవేరిన కల' చిత్రం. షూటింగ్ తెలంగాణ రాక ముందు.. వచ్చాక జరిగింది. ఫలితంగా నటీనటులు.. వారి హావ భావాలు కట్టూ..బొట్టూ.. తెలంగాణ యాస..బాస అన్నీ సహజంగానే కనిపిస్తాయి, ఆనాటి..ఈనాటి జీవనవిధానం తెరమీద కళ్లకు కట్టినట్టు కనపడుతుంది. సామాజిక, రాజకీయ అంశాలను స్పృశిస్తూనే.. మానవసంబంధాలతో సమాజ మార్పు కోసం చేసే ప్రయత్నమిది. సామాజిక రాజకీయంలో వంద శాతం గొప్ప మార్పునకు పునాది వేయాలన్నదే మా లక్ష్యం. ప్రజలను చైతన్య పరుస్తూనే.. ప్రస్తుత రాజకీయాలకు దిశా నిర్దేశం చేస్తూ రాజకీయ వ్యవస్థపై ఎక్కుపెట్టిన బాణం ఈ చిత్రం. ప్రజల్లో పోరాటపటిమ.. ప్రశ్నించే విధానం ఈ రెండింటినీ కలగలిపిన వైనం ఈ సినిమాలో ని సన్నివేశాలు మనకు కనిపిస్తాయి. నిర్మాణానంతర పనులన్నీ పూర్తి చేసుకొన్న ఈ చిత్రం ప్రస్తుతం సెన్సార్ లో ఉంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకొస్తుంది. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నా" అని వివరించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: వెంకట్–అమర్, ఎడిటింగ్ : సెల్వకుమార్.టి., కలరిస్ట్ : సర్తాజ్, పాటలు : అఫ్సర్ రాహిల్, మాటలు, పాటలు, సంగీతం : రఫీ, సౌండ్ మిక్సింగ్–డి.టి.ఎస్ : విష్ణు వర్ధన్. సౌండ్ ఎఫెక్ట్స్: పురుషోత్తం రాజు





# 'గులాబీ' గుండెల్లో ముల్లు!

- ఓ వైపు పదవులు గల్లంతు.. మరో వైపు అరెస్టులు
- టీఆర్ఎస్ నగర అధ్యక్షుడిపై 420 ముద్ర
- ఖద్దరు చొక్కా విడిచి ఖైదీ చొక్కా వేసుకోవాల్సిన దైన్యం
- ఏ1గా ఉన్న ఆయన భార్య కోసం పోలీసుల గాలింపు
- ఖమ్మంలో ఆగమాగమైన గులాబీ గూడు

*నిన్నా మొన్నటి వరకు అధికారం వెలగబెట్టిన గులాబీ పార్టీకి ఆయన నగర అధ్యక్షుడు.. ఖమ్మం నగర స్థాయిలో చిన్నా చితకా కార్యకర్తలు "అన్న" అని పిలిచే నాయకత్వం తనది.. ఇంకొందరైతే "సర్" అని కూడా సంబోధించేవారు.. సీన్ కట్ చేస్తే ఇప్పుడు అతనో 420..! అంతేకాదు.. 14 రోజుల రిమాండ్ ఖైదీ కూడా..!! ఖమ్మంలో భూ ఆక్రమణల అభియోగాలు ఎదుర్కొంటున్న కార్పొరేటర్లకు ఆయనే కేంద్ర బిందువు.. ఇప్పటికే అందరికీ అర్థమైపోయి ఉంటుంది.. ఆయన మరెవరో కాదు.. పగడాల నాగరాజు.. బీఆర్ఎస్ గా పేరు మార్చుకున్న గులాబీ పార్టీలో ఖమ్మం నగర కేంద్రంగా భూ కబ్జాలు, ఆక్రమణలు, దౌర్జన్యాలు, దందాలు, ఆగడాలకు కేర్ ఆఫ్ అడ్రెస్ ఎవరంటే ఎవరి చూపుడు వేలైనా ఆయన వైపే చూపుతుంది.. ఈ ఫలితంగానే గురువారం అర్ధరాత్రి పగడాల నాగరాజు అరెస్టు పరిణామం చోటుచేసుకుంది.. 59 జీవోను అడ్డు పెట్టుకుని కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడిన కేసులో ఏ2గా ఉన్న ఆయనను అదుపులోకి తీసుకోగా ఏ1గా ఉన్న ఆయన భార్య, కార్పొరేటర్ శ్రీ విద్య కోసం పోలీసులు గాలిస్తున్నారు.*

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి (జనం సాక్షి)




ఖమ్మంలో భూ కబ్జాలు, దందాలు, ప్రభుత్వ, ప్రయివేటు భూముల ఆక్రమణల్లో అందెవేసిన చేయి పగడాల నాగరాజుది. తొలి నుంచీ నేర ప్రవృత్తి కలిగిన నాగరాజు టీఆర్ఎస్ పార్టీలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలతో మరింతగా పడగ విప్పి నాట్యం చేశాడు. అయితే ఎన్నికల్లో తుమ్మల విజయం, కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటును ముందుగానే ఊహించిన నాగరాజు గతంలో చేసిన ఆగడాలన్నింటినీ కప్పి పుచ్చుకునేందుకే ఎన్నికలకు ముందు గులాబీ గూటిని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవాలని ఎత్తు వేశారు. అయితే పగడాల పాపాల చిట్టాను ముందుగానే పసిగట్టిన తుమ్మల.. నాగరాజును కాంగ్రెస్ లో చేర్చుకునేందుకు నిరాకరించారు. దీంతో బీఆర్ఎస్ లోనే ఉండిపోయిన పగడాల ఖద్దరు చొక్కాను విప్పి ఖైదీ చొక్కా ధరించాల్సిన దుస్థితి ఏర్పడింది.

**ఊడుతున్న పదవులు.. లెక్కిస్తున్న కటకటాలు..**

దందాలు, దౌర్జన్యాలకు పుట్టినిల్లుగా మారిన టీఆర్ఎస్ పాలనలో ఖమ్మంలో ముఖ్యంగా పగడాల నాగరాజుతో పాటు మరో ముగ్గురు కార్పొరేటర్లు పట్టపగ్గాలు లేకుండా పెట్రేగిపోయారు. కాగా తాజాగా పగడాల అరెస్ట్ తో మిగిలిన కార్పొరేటర్ల గుండెల్లోనూ గుబులు పట్టుకున్నట్లు ఆ పార్టీ వర్గాల్లోనే చర్చ జరుగుతోంది. గతంలో అధికారం అడ్డం పెట్టుకుని ఎవరెవరు ఏయే ఆగడాలకు పాల్పడ్డారో అవన్నీ బట్టబయలు అవనున్నట్లు కనిపిస్తోంది. అరెస్టుల పర్వం కూడా ఇక వరుస కడుతుందని అధికార పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. దీంతో పాటు అధికారం కోల్పోయాక నామినేటెడ్ పదవులను



ఎంజాయ్ చేస్తున్న నేతలు ఒక్కొక్కరుగా పదవీచ్చితులు అవుతున్న పరిస్థితితో ఖమ్మంలో గులాబీ గూడు చెదిరిపోతోంది. ఇప్పటికే రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ తో పాటు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సుడా చైర్మన్ పదవులను ప్రభుత్వం రద్దు చేసింది. అలాగే డీసీఎంఎస్ చైర్మన్ పై సైతం అనర్హత వేటు వేయగా డీసీసీబీ చైర్మన్ కూడా నేడు జరిగే బల నిరూపణలో పదవిని కోల్పోతున్నారు. ఇలా వరుస పరిణామాల నేపథ్యంలో గులాబీ పార్టీ కుక్కలు చింపిన విస్తరి మాదిరిగా చెల్లాచెదరు అవుతోంది. గతంలో అడ్డగోలు కార్యకలాపాలకు పాల్పడిన మరికొంత మంది కబ్జాకోరులపై చర్యలు ఉంటాయన్న చర్చ జరుగుతున్న క్రమంలో "గులాబీ" గుండెల్లో ముల్లు దిగుతోంది.

## లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మరింత బలహీనం..

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..
- జాన్ పహాడ్ దర్గా వార్షిక ఉర్సులో పాల్గొన్న ఉత్తమ్



హైదరాబాద్, జనవరి 26 (జనంసాక్షి) : లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణ లో బిఆర్ఎస్ మరింత బలహీన పడుతుందని, రాష్ట్ర రాజకీయాలలో మరుగున పడుతుందని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా పల్కవీడు మండలం జాన్‌పహాడ్ సైదులు దర్గా వార్షిక ఉత్సవాల్లో పాల్గొన్న అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 13-14 లోక్‌సభ స్థానాలలో విజయం సాధిస్తుందని, ఒకటి, రెండు స్థానాలకు బీఆర్ఎస్ పరిమితమవుతుందని జోస్యం చెప్పారు. తెలంగాణలో లోక్‌సభకు ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీల మధ్యే ఉందని ఆయన ఉద్ఘాటించారు. గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలను ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాబోయే లోక్‌సభ ఎన్నికలకు మార్గదర్శకాలను సూచించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. 13-14 సీట్లు గెలవడం ద్వారా కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో తెలంగాణ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి పదవిని చేపడతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలన ప్రజలను మోసం చేసి, ప్రజా సంపదను దోచుకుందని, తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. 50 రోజుల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అన్ని శాఖలపై సమీక్షలు నిర్వహించామని, ప్రతి సమీక్షా సమావేశంలో వెల్లడైన అంశాలు దిగ్భ్రాంతికి గురిచేశాయని ఆయన అన్నారు. ముఖ్యంగా నీటి పారుదల, పౌర సరఫరాలు, విద్యుత్, మిషన్ భగీరథ తదితర అన్ని శాఖలు భారీగా అప్పుల్లో కూరుకుపోయాయని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే అన్ని అక్రమాలపై విచారణ ప్రారంభించిందని, అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.94,000 కోట్లకు పైగా ఖర్చు చేశారని, లక్ష ఎకరాలు కూడా లేని ఆయకట్టును సృష్టించారని, ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని అన్నారు. అదే విధంగా పాలమూరు రంగారెడ్డికి రూ.25 వేల కోట్లు, సీతారామ ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు ఖర్చు చేసినా సాగునీరు అందలేదన్నారు. భద్రాద్రి యాదాద్రి పవర్ ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ చేపట్టిందన్నారు.

## రాజ్యాంగం అమలైతేనే పేదలకు న్యాయం

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




కాగజ్‌నగర్, జనవరి 26 (జనంసాక్షి) : భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైనదని, అందులో ఉన్న నిబంధనలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా కాగజ్ నగర్ లోని తన నివాసంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని నిర్మించారని, పటిష్ట రాజ్యాంగం వల్లే భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందన్నారు.అనంతరం పట్టణంలోని రామ్ నగర్ (డాడా నగర్),డా.బి.ఆర్.అంబేద్కర్ చౌక్,ఓల్డ్ కాలనీ, డా.బి.ఆర్.అంబేద్కర్ భవన్ లో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ప్రజాదర్బార్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్,రాష్ట్ర కార్యదర్శి సిడెం గణపతి, జిల్లా అధ్యక్షులు లెండుగురే శ్యామ్ రావు, నియోజవర్గం ఇంఛార్జి దుర్గం మోతీరాం, పట్టణ అధ్యక్షులు ముస్తఫీజ్, ఇంచార్జీ షబ్బీర్, కౌన్సిలర్లు లావణ్య శరత్,మినాజ్ తదితరులు పాల్గొన్నారు.

**రాజ్యాంగం అమలైతేనే పేదలకు న్యాయం:డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**

భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైనదని, అందులో ఉన్న నిబంధనలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా కాగజ్ నగర్ లోని తన నివాసంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని నిర్మించారని, పటిష్ట రాజ్యాంగం వల్లే భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందన్నారు.అనంతరం పట్టణంలోని రామ్ నగర్ (డాడా నగర్),డా.బి.ఆర్.అంబేద్కర్ చౌక్,ఓల్డ్ కాలనీ, డా.బి.ఆర్.అంబేద్కర్ భవన్ లో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ప్రజాదర్బార్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్,రాష్ట్ర కార్యదర్శి సిడెం గణపతి, జిల్లా అధ్యక్షులు లెండుగురే శ్యామ్ రావు, నియోజవర్గం ఇంఛార్జి దుర్గం మోతీరాం, పట్టణ అధ్యక్షులు ముస్తఫీజ్, ఇంచార్జీ షబ్బీర్, కౌన్సిలర్లు లావణ్య శరత్,మినాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 'మహాలక్ష్మి' పథకం విజయవంతంగా అమలు

- బస్ భవన్‌లో ఘనంగా గణతంత్ర వేడుకల్లో టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనర్



హైదరాబాద్, జనవరి 26 (జనంసాక్షి) : మహాలక్ష్మి పథకం విజయవంతంగా అమలవుతోందని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనర్ అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) కేంద్ర కార్యాలయం బస్ భవన్‌లో శుక్రవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. సజ్జనార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం టీఎస్ఆర్టీసీని ఆదరిస్తోన్న ప్రజలకు, సంస్థ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న సిబ్బందికి 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, ప్రతి పౌరుడు దేశ పురోభివృద్ధికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శుభదినాన భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహనీయుడిని స్మరించుకోవాలన్నారు. ఈ సందర్భంగా సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ గారు మాట్లాడుతూ.. దేశానికే గర్వకారణమైన జనగణమన జాతీయ గీత ప్రాముఖ్యతను భవిష్యత్ తరాలకు వివరించడంతో పాటు నేటి తరంలో దేశభక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రతి రోజు ఉదయం 11 గంటలకు బస్ భవన్‌లో జాతీయ గీతలాపన చేస్తున్నామని చెప్పారు. దేశానికే ఆదర్శంగా నిలిచే ఈ మహోత్తర కార్యక్రమాన్ని జోన్, ఆర్ఎం కార్యాలయాలతో పాటు డిపోలకు విస్తరించాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు. మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు సౌకర్య పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 48 గంటల్లో సమర్థవంతంగా సంస్థ అమలు చేసిందని గుర్తు చేశారు. సంస్థకు చెందిన 7200 పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహాలక్ష్మి స్కీం విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పడానికి తనకెంతో ఎంతో సంతోషంగా ఉందన్నారు. డిసెంబర్ 9 నుంచి ఇప్పటివరకు 11 కోట్ల మందికి పైగా మహిళా ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చామని, ఈ స్కీమ్ ను ప్రతి రోజు సగటున 27 లక్షల మంది మహిళలు వినియోగించుకుంటున్నారని తెలిపారు. టీఎస్ఆర్టీసీ అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేస్తుండటం వల్లే ఇది సాధ్యమైతుందన్నారు. మహాలక్ష్మి స్కీమును ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా అమలుచేస్తున్నారని సంస్థ అధికారులను, సిబ్బందిని ప్రభుత్వం మెచ్చుకుందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలియజేశారన్నారు. "పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను సమకూర్చుకోవాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఇప్పటికే 1325 డీజిల్, మరో 1050 ఎలక్ట్రిక్ బస్సులు వాడకంలోకి తెస్తోంది. ఈ 2375 బస్సులు విడతల వారీగా అందుబాటులోకి వస్తాయి. వీటికి తోడు మరిన్ని కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు సంస్థ ప్లాన్ చేస్తోంది. కొత్త బస్సుల్లో విధులు నిర్వర్తించేందుకు ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా డ్రైవర్లు, కండక్టర్ల రిక్రూట్ మెంట్ ను చేపడుతాం. కారుణ్య నియామకాల కింద 813 మంది కండక్టర్ల నియామక ప్రక్రియను ప్రారంభించడం జరిగింది. రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు ఆదివారం కరీంనగర్ లో వారికి అపాయిట్మెంట్ లెటర్లను అందజేస్తారు. 80 మంది ఆర్టీసీ కానిస్టేబుళ్ల ట్రైనింగ్ ప్రస్తుతం కొనసాగుతోంది. ఫిబ్రవరి మొదటి వారంలో వారంతా విధుల్లో చేరుతారు." అని సజ్జనర్ తెలిపారు. టీఎస్ఆర్టీసీ సిబ్బంది పెండింగ్ అంశాలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి యాజమాన్యం తీసుకెళ్లిందని చెప్పారు. వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. టీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఏ ఛాలెంజ్ ను తీసుకువచ్చిన అధికారులు, సిబ్బంది విజయవంతం చేస్తున్నారని, ఛాలెంజ్ కు తగ్గట్టుగా పనిచేస్తున్నారని అభినందించారు. ముఖ్యంగా సంక్రాంతికి సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేశారని, ఇన్సిడెంట్ ఫ్రీగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించారని, అదే స్ఫూర్తితో, ఉత్సాహంతో రాబోయే మేడారం జాతరకు పనిచేయాలన్నారు. ఈ గణంతంత్ర వేడుకల్లో విధుల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగ అధికారులకు మెడల్స్ తో టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ సత్కరించారు. సంస్థ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదాన శిబిరాల్లో అత్యధిక యూనిట్లు సేకరించిన హకీంపేట, చెంగిచర్ల, కంటోన్మెంట్ డిపో మేనేజర్లను ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ గణతంత్ర వేడుకల్లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి.రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, సీపీఎం ఉషాదేవి, తార్నాక ఆస్పత్రి ఓఎస్డీ డాక్టర్ సైది రెడ్డి, సీటీఎం జీవన ప్రసాద్, సీసీఓఎస్ విజయభాస్కర్, సీఈఐటీ రాజశేఖర్, సీటీఎం కమర్షియల్ సుదర్శన్, సీసీఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మెల్సీలకు ఉద్యమ జర్నలిస్టుల అభినందన

### ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్‌కు ఘనసన్మానం




హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణా ఉద్యమ జర్నలిస్టుల సంఘం (టీయూజేఎస్) ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్‌ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. సంఘం కన్వీనర్ ఎంఎం రహమాన్ ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయులు, ఉద్యమకారులు మునీర్ భాయ్, పసునూరి రవీందర్, కందుకూరి రమేష్ బాబు, సుమబాల, సాదిక్, యాటకర్ల మల్లేశం, ఫజల్ రెహమాన్, అనిల్ తదితరులు పాల్గొని నూతన ఎమ్మెల్సీలకు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. సకల జనుల ఆకాంక్షలు నెరవేర్చే ప్రక్రియలో తనవంతు సహకారం తప్పక ఉంటుందని చెప్పారు. అనంతరం అబిడ్స్‌లోని సియాసత్ కార్యాలయంలో ఆ పత్రిక న్యూస్ ఎడిటర్, ఎమ్మెల్సీ ఆమిర్ అలీ ఖాన్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత్రికేయులు, ప్రధానంగా ఉద్యమ కాలంనాటి జర్నలిస్టుల తరపున గళం వినిపిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా కందుకూరి రమేష్‌బాబు ఆధ్వర్యంలో సామాన్యశాస్త్రం కానుకగా ఉద్యమ ఖిల్లాగా, అమ్మ చెట్టు వంటి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఛాయా చిత్రాన్ని కోదండరాంకు అందజేశారు. విద్యార్థులు, నిరుద్యోగులు, అమరుల ఆశయాలను గుర్తు చేసేందుకేనని చెప్పడంతో ఆయన ఉద్వేగానికి గురయ్యారు. ఆ బాధ్యతను ఎల్లవేళలా గుర్తుచేసే ఈ చిత్రం విలువైన కానుక అంటూ దాన్ని వారు స్వీకరించారు. అలాగే ఆమిర్ అలీ ఖాన్‌ను సన్మానించి 1908 నాటి మూసీ వరదల్లో నూటా యాభై మందిని రక్షించిన 'అమ్మ (చింత)చెట్టు' చిత్రాన్ని బహూకరించారు.




## తమ్మినేనిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్, జనవరి 26 (జనంసాక్షి) : హైదరాబాద్ లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏఐజీ ఆస్పత్రి చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, ఇతర వైద్యులను వైద్యం గురించి అడిగి మరిన్ని వివరాలు తెలుసుకున్నారు. వాటి పట్ల సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. తమ్మినేని త్వరగా కోలుకోవాలని, ప్రజాక్షేత్రం లోకి తిరిగి రావాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సమయంలో పలు రాజకీయ, ఇతర అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయి. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసినప్పుడు ఇచ్చిన విజ్ఞాపన పత్రంలోని సమస్యల పరిష్కారం ఎంత వరకు వచ్చిందని తమ్మినేని ప్రస్తావించారు. వాటిని పరిష్కారం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. అయితే తమ్మినేని చేపట్టిన మహాజన పాదయాత్రలో పాల్గొన్నట్టు గత స్మృతులను రేవంత్ గుర్తు చేశారు. పాదయాత్ర రాష్ట్రంలో మంచి కదలిక తీసుకువచ్చిందని చెప్పారు. ఏఐజీ ఆస్పత్రిని సందర్శించిన వారిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీపీఆర్వో అయోధ్య రెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, ఖమ్మం జిల్లా నాయకులు నవీన్, తమ్మినేని కుమారుడు సంఘమిత్ర తదితరులు ఉన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105